www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

గురువారం | 14-3-2024 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 64 సంచిక (Issue) : 329

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, శుక్లపక్షం; తిథి: పంచమి రా. 11.27 తదుపరి షష్ఠి; నక్షత్రం: భరణి సా. 4.57 తదుపరి కృత్తిక; వర్జ్యం: తె.4.33-6.05; దుర్ముహూర్తం: ఉ.10.26-11.14, మ.3.12-3.59; అమృతఘడియలు: మ.12.26-1.56; రాహుకాలం: మ.1.30-3.00; సూర్యోదయం: 6.28; సూర్యాస్తమయం: 6.22 | హైదరాబాద్ సిటీ *

Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

జమ్మికుంట తహసీల్దార్ అక్రమాస్తులు 12 కోట్లు!

21 ఇళ్ల స్థలాలు.. ఏడెకరాల పొలం.. కిలోన్నర బంగారం

ఆస్తుల విలువ రూ.3 కోట్లు.. బహిరంగ మార్కెట్లో రూ.12 కోట్ల పైనే..

తహసీల్దార్ రజని, సన్నిహితుల ఇళ్లలో ఏసీబీ దాడులు.. రజని అరెస్టు, రిమాండ్

జమ్మికుంట, వరంగల్ క్రైం, మార్చి 13: జమ్మికుంట తహసీల్దార్ రజని, ఆమె సన్నిహితుల ఇళ్లపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) బుధవారం ఏకకాలంలో సోదాలు జరిపింది. ఈ సోదాల్లో ఆమె అక్రమాస్తుల విలువను రూ.3 కోట్లుగా లెక్కించింది. బహిరంగ మార్కెట్లో వీటి విలువ రూ.12 కోట్లు ఉంటుందని అంచనా వేసింది. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి కథనం ప్రకారం.. హనుమకొండలోని కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న రజని ఏడు నెలల క్రితం వరకు ధర్మసాగర్

మిగతా 14వ పేజీలో...


తహసీల్దార్ రజని

అరుణకు సై జితేందర్‌కు నై




మహబూబ్‌నగర్ టికెట్ మహిళా నేతకే ఖరారు

సిటింగ్ ఎంపీ సోయం బాపురావుకు చుక్కెదురు

ఆదిలాబాద్ టికెట్ గోడెం నగేశ్‌కు

రెండో జాబితాలో తెలంగాణ నుంచి ఆరుగురు బీజేపీ అభ్యర్థుల ఖరారు

వీరిలో నలుగురు ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారే

మెదక్ నుంచి రఘునందన్‌రావు, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్

నల్లగొండ నుంచి సైదిరెడ్డి, మానుకోట నుంచి సీతారాం నాయక్

ఇప్పటిదాకా 15 స్థానాలకు ఖరారు

ఖమ్మం, వరంగల్ స్థానాలు పెండింగ్

మొత్తంగా 72 మంది అభ్యర్థులతో కమలం పార్టీ రెండో జాబితా



న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలకు బీజేపీ 72 మంది అభ్యర్థులతో బుధవారం రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో తెలంగాణ నుంచి ఆరు స్థానాలున్నాయి. ఆదిలాబాద్ (ఎస్సీ) నుంచి గోడెం నగేశ్, పెద్దపల్లి (ఎస్టీ) నుంచి జి.శ్రీనివాస్, మెదక్ నుంచి రఘునందన్‌రావు, మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ, నల్లగొండ నుంచి శానంపూడి సైదిరెడ్డి, మహబూబాబాద్ (ఎస్టీ) నుంచి అజ్మీరా సీతారాం నాయక్‌లను అభ్యర్థులుగా ప్రకటించింది. ఈ ఆరుగురిలో నలుగురు ఇటీవలే బీజేపీలో చేరడం గమనార్హం. కాంగ్రెస్ నుంచి జి. శ్రీనివాస్, బీఆర్ఎస్ నుంచి శానంపూడి సైదిరెడ్డి, సీతారాం నాయక్, గోడెం నగేశ్ బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. ఆదిలాబాద్ సిటింగ్ ఎంపీ సోయం బాపురావుకు, మహబూబ్‌నగర్ టికెట్ ఆశించిన జితేందర్ రెడ్డికి చుక్కెదురైంది. మహబూబ్‌నగర్ టికెట్ కోసం బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి పోటీ పడగా, డీకే అరుణ వైపే అధిష్ఠానం మొగ్గు చూపింది. జితేందర్ రెడ్డి కుమారుడికి

మిగతా 12వ పేజీలో...


ఎర్రబెల్లి దయాకర్‌రావు కారులో ఆరూరి రమేశ్

అధినేత వద్దకు ఆరూరి రమేశ్!

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా

బీజేపీలోకి వద్దని బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, బీఆర్ఎస్ నేతలు

కారులో హైదరాబాద్ తరలించే యత్నం

అడ్డుకున్న అనుచరులు.. వాగ్వాదం

ఇరు వర్గాల మధ్య తోపులాట.. ఉద్రిక్తత

జనగామ వద్ద బీజేపీ నేతల అడ్డగింత

ఉత్కంఠ మధ్య కేసీఆర్ ఇంటికి రమేశ్

ఎంపీగా పోటీకి ఆరూరి విముఖత

12

చేవెళ్ల నుంచి కాసాని

వరంగల్ నుంచి కడియం కావ్య

నిజామాబాద్‌లో బాజిరెడ్డి గోవర్ధన్, జహీరాబాద్‌లో గాలి అనిల్‌కుమార్

4 సీట్లకు బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

పేద మహిళలకు

ఏటా రూ.లక్ష!



ప్రభుత్వోద్యోగాల్లో 50 శాతం వాటా

ఆశా, అంగన్వాడీల వేతనాలు పెంపు

మధ్యాహ్న భోజన సిబ్బందికి కూడా

హక్కులపై మహిళల్లో చైతన్యానికి నోడల్ అధికారి నియామకం

దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సావిత్రిబాయి పూలే హాస్టళ్లు

ఐదు 'మహిళా న్యాయ్' గ్యారెంటీలు

మహారాష్ట్ర భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రకటించిన రాహుల్‌గాంధీ

ధులే, మార్చి 13: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మహిళలకు ఐదు 'మహిళా న్యాయ్ గ్యారెంటీలు' ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తే దేశవ్యాప్తంగా పేద మహిళలందరికీ రూ.లక్ష చొప్పున ఇస్తామన్నారు. ఈ మొత్తాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేస్తామని తెలిపారు. మహిళలకు ప్రభుత్వోద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆయన మహారాష్ట్రలోని ధులేలో బుధవారం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది వేతనాలను రెట్టింపు చేస్తామన్నారు. మహిళా హక్కులపై వారిలో చైతన్యం తీసుకురావడానికి, వారికి న్యాయపరంగా సాయం చేసేందుకు ఓ నోడల్ అధికారిని నియమిస్తామని చెప్పారు. మహిళల కోసం దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సావిత్రిబాయి పూలే హాస్టళ్లను నెలకొల్పుతామన్నారు. 'కన్యాకుమారి నుంచి శ్రీనగర్ వరకు ఇదివరకు నేను చేపట్టిన భారత్ జోడో యాత్రలో 4వేల కిలోమీటర్లు నడిచాను. లక్షల మంది ప్రజలతో సంభాషించాను. అన్యాయం కారణంగానే హింస, విద్వేషాలు రేగుతున్నాయని రైతులు, యువత, మహిళలు

మిగతా 2వ పేజీలో...

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి జనార్దన్‌రెడ్డి?

12

నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

ఇంకుడు గుంతలపై

నిర్లక్ష్యం వద్దు



సరిగా స్పందించకుంటే బెంగళూరు పరిస్థితి వస్తుంది

వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చర్యలు తీసుకోండి

ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలను గుర్తించండి

పట్టణాలు, గ్రామాల్లో సైతం ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ ఉండాలి

తెలంగాణ జల, భూ, వృక్ష చట్టాన్ని అమలు చేయాలి

ప్రభుత్వ శాఖలకు హైకోర్టు మార్గదర్శకాలు

3



గ్రూపు-1 దరఖాస్తులు

భారీగా తగ్గాయ్

2.7 లక్షల మంది దరఖాస్తు

గతంతో పోలిస్తే లక్ష తగ్గుదల

నేటితో ముగియనున్న గడువు

నిరంకుశ పాలనకు

67% మంది సై

దేశంలో నిరంకుశ, సైనిక పాలనకు పెరిగిన మద్దతు

2

సైనిక పాలనకు 72% మంది ఓకే

ప్యూ రిసెర్చ్ నివేదికలో వెల్లడి



రాష్ట్ర పోలీసుల చేతికి

గరుడాస్త్రం!

మొయినాబాద్‌లో డేగలకు ప్రత్యేక శిక్షణ

అడవుల్లో మావోయిస్టుల గుర్తింపులో వినియోగం

అనధికారిక డ్రోన్లపైనా నిఘాకు చాన్స్

ఆ డ్రోన్లను మోసుకొచ్చేలా డేగలకు తర్ఫీదు

త్వరలో ఐఎస్‌డబ్ల్యూలో విధుల్లోకి మూడు డేగలు

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పూర్వం లేఖలను పంపడానికి పావురాలను, గూఢచర్యానికి డేగలను, వేటకు జాగిలాలను, ప్రయాణానికి అశ్వాలను వినియోగించడం గురించి మనం పుస్తకాల్లో చదువుకున్నాం..! విన్నాం..! అయితే.. రాష్ట్రంలో అత్యున్నత నిఘా/భద్రత సంస్థ- ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్(ఐఎస్‌డబ్ల్యూ) కొత్తగా 'గరుడ' దళాన్ని నియమించనుంది. ఇప్పటికే అశ్విక దళం, డాగ్ స్క్వాడ్ ఐఎస్‌డబ్ల్యూలో ఉండగా.. త్వరలో నిఘా డేగలు కూడా సేవలు అందించనున్నాయి. నెదర్లాండ్స్ వంటి

మిగతా 3వ పేజీలో...

సచివాలయ నిర్మాణంలో..

ఐటీ పేరిట లూటీ!

ఆరు నెలల్లోనే అడ్డగోలుగా ధరల పెంపు.. రూ.180 కోట్ల నుంచి 361 కోట్లకు చేరిక

గ్లోబల్ టెండర్లు పిలవకుండానే నామినేషన్‌పై ఐటీ పనుల అప్పగింత

టీఎస్‌టీఎస్ అభ్యంతరం తెలిపినా బేఖాతరు.. ఇష్టారీతిన భారీ ధరలకు పరికరాల కొనుగోళ్లు

గతంలోనే రూ.180 కోట్ల బిల్లు చెల్లింపు.. ఇంకా పెండింగ్‌లో ఉన్న రూ.181 కోట్ల బిల్లు

భవన నిర్మాణ అంచనా వ్యయంపై ఆరోపణలు.. విజిలెన్స్ విచారణకు ఆదేశించిన ప్రభుత్వం



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నూతన సచివాలయ భవనం నిర్మాణంలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శలు చేయగా.. సచివాలయంలోని విభాగాల్లో ఏర్పాటు చేసిన ఐటీ పరికరాల కొనుగోళ్లలోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐటీకి సంబంధించి మొత్తం పనులకు రూ.180 కోట్ల ఖర్చవుతుందని ప్రారంభంలో అధికారులు అంచనా వేయగా.. ఆరు నెలల్లోనే దీనిని రూ.361 కోట్లకు పెంచేశారు. ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా చెల్లింపులు కూడా చేశారు. దీంతో ప్రభుత్వం ఈ

మిగతా 13వ పేజీలో...


బైడెన్
ట్రంప్

అమెరికా అధ్యక్ష బరిలో

మళ్లీ బైడెన్, ట్రంప్!

ఇరువురి అభ్యర్థిత్వాల ఖరారు

అధ్యక్ష ఎన్నికల్లో రెండోసారి రీమ్యాచ్

వాషింగ్టన్, మార్చి 13: అమెరికా అధ్యక్ష పీఠం కోసం జోబైడెన్, డొనాల్డ్ ట్రంప్ మళ్లీ పోటీ పడబోతున్నారు. డెమొక్రాట్ పార్టీ తరఫున బైడెన్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ అభ్యర్థిత్వాలు ఖరారయ్యాయి. ఇరువురూ తమ పార్టీల నుంచి కావాల్సిన నామినేషన్లను కైవసం చేసుకున్నారు. జోబైడెన్‌కు 1,968 మంది ప్రతినిధుల మద్దతు అవసరం కాగా జార్జియాలో గెలుపుతో ఆయన మార్గం సుగమమైంది. ఇక వాషింగ్టన్, మిస్సిసిపీ, నార్తన్ మరియానా దీవుల్లోనూ బైడెన్ విజయం ఖాయమని పార్టీ వర్గాలు ధీమాగా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే బైడెన్ మాట్లాడుతూ.. 'దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం ఓటర్ల చేతిలోనే ఉంది. ధైర్యంగా నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడతారా? లేదా కూల్చేందుకు

మిగతా 2వ పేజీలో...

22,217



ఐదేళ్లలో జారీ చేసిన ఎలక్టోరల్ బాండ్లు

వాటిలో 22,030 బాండ్లను వివిధ రాజకీయ పార్టీలు నగదు రూపంలోకి మార్చుకున్నాయి

మిగతా సొమ్ము పీఎం సహాయ నిధికి జమ

సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఎస్‌బీఐ

2

ఎస్‌సీబీఏ అధ్యక్షుడు రాష్ట్రపతికి రాసిన లేఖను ఖండించిన అసోసియేషన్ సభ్యులు

ఎస్‌బీఐ నుంచి బాండ్ల వివరాలు అందాయి

వాటిని గడువులోగా ప్రచురిస్తాం: సీఈసీ

న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలు తెలుపుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) బుధవారం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. 2019 ఏప్రిల్ 1 నుంచి.. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 2024 ఫిబ్రవరి 15 వరకూ.. 22,217 ఎన్నికల బాండ్లను జారీ చేసినట్టు అందులో వెల్లడించింది. వాటిలో 22,030 బాండ్లను వివిధ రాజకీయ పార్టీలు నగదుగా మార్చుకున్నట్టు తెలిపింది. ఏ ఎలక్టోరల్ బాండ్‌ను ఎవరు కొన్నారు? ఏ రోజు కొన్నారు? దాని విలువ ఎంత? అనే వివరాలన్నింటినీ సుప్రీంకు సమర్పించిన అఫిడవిట్‌లో పొందుపరచినట్టు ఎస్‌బీఐ తెలిపింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన వివరాలను ఎన్నికల సంఘానికి

మిగతా 2వ పేజీలో...

కోర్టుకైతే వెంటనే చెప్పలేం..

కేంద్రం అడిగితే ఆగమేఘాలపై ఇచ్చేస్తాం!

ఎన్నికల బాండ్ల వివరాలపై ఎస్‌బీఐ ధోరణి ఇదే

2

గతంలో కేంద్ర ప్రభుత్వం అడిగిన 48 గంటల్లో సమర్పణ

ఆధారాలతో సహా 'రిపోర్టర్స్ కలెక్టివ్' సంచలన వ్యాసం

ఎస్ఐబీలో స్పెషల్‌రూం..

జిల్లాల్లో వార్‌రూమ్స్!

ప్రణీత్‌రావు ఫోన్ ట్యాపింగ్ తీరిది

నేరాలను అంగీకరించాడంటూ డీసీపీ ప్రెస్‌నోట్ విడుదల

బీఆర్ఎస్ నేతల చుట్టూ బిగుస్తున్న ఉచ్చు!

మరో నలుగురు అధికారుల అరెస్టుకు చాన్స్!!

వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డిల్లో వార్‌రూమ్స్

విపక్ష నేతలు, అధికారులు, వ్యాపారవేత్తల ఫోన్ల ట్యాపింగ్

ఓ వజ్రాల వ్యాపారి కోసం కూడా ట్యాపింగ్‌లు

ప్రణీత్, ప్రభాకర్‌రావుపై సంధ్య కన్వెన్షన్ ఎండీ ఫిర్యాదు

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పనిచేస్తుంది స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో(ఎస్ఐబీ)లోనే అయినా.. ఇతర విభాగాల సిబ్బందితో ప్రణీత్‌రావు దూరం దూరమే..! అక్కడ తనకంటూ రెండు గదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు..! అందుకు గత ప్రభుత్వ పెద్దల దన్ను..! వారికి మెహర్బానీ చేసేందుకు చెప్పిన చోట్ల వార్‌రూమ్‌ల ఏర్పాటు..! వారు చెప్పిన విపక్ష నేతలు, విపక్షాలకు ఎన్నికల నిధులిచ్చే వ్యాపారవేత్తల ఫోన్ల ట్యాపింగ్..! అక్రమ ఫోన్ ట్యాపింగ్‌లు, ఆధారాల ధ్వంసం కేసులో అరెస్టయిన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు వ్యవహారంలో పంజాగుట్ట పోలీసులు జరిపిన ప్రాథమిక విచారణలో వెలుగుచూసిన వాస్తవాలివి..! అంతేకాదు.. తమ విచారణలో

మిగతా 13వ పేజీలో...



ఈసీల నియామకంపై రేపు సుప్రీం

అత్యవసర విచారణ

'నియామక బిల్లు'పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ గతంలోనే పిటిషన్లు

తాజాగా కోర్టుకు ఏడీఆర్

2

ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

బహుభార్యత్వంపై నిషేధం

బిల్లుకు రాష్ట్రపతి ముర్ము ఆమోదం

చట్టంతో మహిళలకు ప్రత్యేక హక్కులు

అణు యుద్ధానికి సిద్ధం!

- కానీ..తొందరపడడం లేదు : పుతిన్
- ఉక్రెయిన్ మద్దతుగా అమెరికా సైన్యాన్ని మోహరిస్తే అణు యుద్ధం తప్పదు
- ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమని వెల్లడి



మాస్కో, మార్చి13: అణు యుద్ధానికి సాంకేతికంగా సిద్ధంగా ఉన్నామని, ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా తన సైన్యాన్ని పంపితే అణుయుద్ధం తప్పదని రష్యా అధ్యక్షుడు వ్లాదివిర్ పుతిన్ హెచ్చరించారు. ఈ నెల 15-17 మధ్య రష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా పుతిన్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. రష్యా ప్రజలు తనకు మరో ఆరేళ్ల పదవీకాలం కట్టబెట్టడం ఖాయమన్నారు. అణు యుద్ధానికి రష్యా సాంకేతికంగా సిద్ధంగానే ఉందని, అయితే.. దానికోసం తాము తొందరపడడంలేదన్నారు. ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ప్రయోగించాల్సిన అవసరం తమకు కనిపించడంలేదని చెప్పారు. 'ఒకవేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా తన బలగాలను మోహరిస్తే ఈ చర్యను నేరుగా యుద్ధంలో జోక్యం చేసుకున్నట్టు భావించి తీవ్రంగా పరిగణిస్తాం. దానికి తప్పక బదలిస్తాం. ప్రతి అంశం అణు యుద్ధం దిశగా పరుగులు తీస్తుందని నేను భావించడం లేదు. ఆ పరిస్థితి వస్తే మాత్రం మేం సిద్ధంగానే ఉన్నాం' అని పుతిన్ అన్నారు. 2022 ఫిబ్రవరిలో రష్యా సైనికులను ఉక్రెయిన్‌లోకి పంపిన పుతిన్ ఆ దేశంతో పూర్తిస్థాయి యుద్ధానికి తెర లేపారు. దీనిలో అమెరికా, ఐరోపా దేశాలు జోక్యం చేసుకుంటే యుద్ధం తీవ్రస్థాయికి చేరుతుందని, తాము అణ్వాయుధాలను కూడా వాడాల్సి వస్తుందని పుతిన్ ఇప్పటికే అనేకసార్లు హెచ్చరించారు. కాగా, ఉక్రెయిన్‌తో చర్చలు జరిపేందుకు రష్యా సుముఖంగానే ఉందని పుతిన్ చెప్పారు. ఒకవేళ అమెరికా అణు పరీక్షలు నిర్వహిస్తే.. రష్యా అదే పనిచేస్తుందని హెచ్చరించారు.

అణ్వాయుధ సూపర్ పవర్

రష్యా ప్రపంచంలోనే అతిపెద్ద అణ్వాయుధ నిల్వ కలిగిన దేశం. ఫెడరేషన్ ఆఫ్ అమెరికన్ సైంటిస్ట్స్ (ఎఫ్ఏఎస్) నివేదిక ప్రకారం రష్యా వద్ద 5,580 అణ్వాయుధాలున్నాయి. వాటిలో 1,200 ఆయుధాలకు కాలం చెల్లినా మరో 4,380 ఆయుధాలను దీర్ఘకాలిక లాంచర్లు, స్వల్ప శ్రేణి వ్యూహాత్మక లాంచర్ల కోసం నిల్వ చేసి ఉంచారని ఎఫ్ఏఎస్ పేర్కొంది. రష్యా తన వద్ద ఉన్న వాటిలో ఇప్పటికే 1,710 వ్యూహాత్మక వార్‌హెడ్‌లను వివిధ ప్రాంతాల్లో మోహరించింది. సోవియట్ యూనియన్ పతనం అనంతరం రష్యా ఇంతవరకూ అణు పరీక్షలు నిర్వహించలేదు. కాగా రష్యా పేర్కొన్న 2020 అణు సిద్ధాంతం.. రష్యా అధ్యక్షుడు అణ్వాయుధాన్ని ఉపయోగించడాన్ని పరిగణించే పరిస్థితులను నిర్దేశిస్తుంది. దీని ప్రకారం శత్రు దేశాలు అణ్వాయుధాలు లేదా ఇతర మారణాయుధాలను ఉపయోగించి చేసే దాడులకు ప్రతిస్పందనగా అణు దాడికి దిగవచ్చు. లేదా దేశ ఉనికికే ముప్పు వాటిల్లినప్పుడు రష్యా అధ్యక్షుడు అణు దాడికి ఆదేశించవచ్చు.

లోకం తీరు



ఈసీల నియామకాలపై రేపు సుప్రీం అత్యవసర విచారణ

న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్(సీఈసీ), ఎన్నికల కమిషనర్ల (ఈసీ) నియామకాల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. గతంలో కమిషనర్ అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేయగా, ఇటీవల మరో కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఒక్కరే ఉన్నారు. దీంతో ఈనెల 15లోగా ఎన్నికల కమిషనర్ల పోస్టులను భర్తీ చేసేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషనర్ల నియామకాల ప్రక్రియపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఈనెల 15న అత్యవసర విచారణకు అంగీకరిస్తూ సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

ఉత్తరాఖండ్‌లో ఉమ్మడి పౌరస్మృతి

- బహుభార్యత్వంపై నిషేధం... బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 13: ఉత్తరాఖండ్ అసెంబ్లీలో గత ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఉమ్మడి పౌరస్మృతి(యూనిఫామ్ సివిల్ కోడ్) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ఆమోద ముద్ర వేశారు. దీంతో యూసీసీకి చట్టబద్ధత పొందిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది. ఈ చట్టం ప్రకారం గిరిజనులు తప్ప మిగతా పౌరులందరికీ మతాలకతీతంగా వివాహం, విడాకులు, వారసత్వ హక్కులు వంటి అంశాల్లో సమాన హక్కులు వర్తిస్తాయి. కాగా, సహజీవనం చేస్తున్న వారు రిజిస్టర్ చేసుకోవాలని అప్పుడే వారికి పుట్టబోయే పిల్లలకి రక్షణ ఉంటుందని, రిజిస్టర్ చేసుకోని వారు చట్టపరంగా శిక్షార్హులని యూసీసీలో పొందుపరిచారు.

నిధుల ఫ్రీజ్ కేసులో కాంగ్రెస్‌కు లభించని ఊరట

న్యూఢిల్లీ, మార్చి 13: ఆదాయపన్ను శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలోని రూ.105 కోట్ల నిధులను ఫ్రీజ్ చేసిన వ్యవహారంపై మరోసారి ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(ఐటీఏటీ)నే ఆశ్రయించాలని ఢిల్లీ హైకోర్టు తేల్చి చెప్పింది. ఇప్పటికే ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఐటీఏటీ ఇచ్చిన ఆదేశాలను కూడా సమర్థించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ యశ్వంత్‌వర్మ, జస్టిస్ పురుషైంద్రకుమార్ కౌరవ్‌లు బుధవారం తీర్పు వెలువరించారు.

పేటీఎం ఫాస్టాగ్‌ను మార్చుకోండి: ఎన్‌హెచ్ఏఐ

న్యూఢిల్లీ, మార్చి 13: పేటీఎం ఫాస్టాగ్‌ను తక్షణమే మార్చుకోవాలని భారత జాతీయ రహదారుల సంస్థ(ఎన్‌హెచ్ఏఐ) సూచించింది. ఆర్‌బీఐ ఆదేశాల మేరకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ ద్వారా మార్చి 15 తరువాత నగదు లావాదేవీలను నిర్వహించలేమని.. దీంతో వినియోగదారుడు పేటీఎం ఫాస్టాగ్‌ను రీచార్జ్ చేయలేడని పేర్కొంది. పేటీఎం ఫాస్టాగ్‌లోని చివరి రూపాయి వరకూ వాడుకునే అవకాశం ఉందని చెప్పింది.

దేశంలో నిరంకుశ, సైనిక పాలనకు మద్దతు

- ప్యూ రిసెర్చ్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13: మన దేశంలో పాలన ఎలా ఉండాలన్న దానికి సంబంధించి తాజాగా అమెరికాకు చెందిన మేధో సంస్థ నిర్వహించిన ఒక సర్వే వివరాలు చర్చనీయాంశంగా మారాయి. మూడింట రెండు వంతులకు పైగా భారతీయులు దేశంలో నిరంకుశ లేదా సైనిక పాలనకు మద్దతు ఇస్తున్నట్టు ప్యూ రిసెర్చ్ సెంటర్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. సర్వే జరిపిన 24 దేశాల్లో ఇది భారత్‌లోనే అత్యధికంకావడం గమనార్హం. ఈ దేశాల్లో గత ఏడాది ఫిబ్రవరి 20 నుంచి మే 22 వరకు 30,861 మంది నుంచి అభిప్రాయాలు తీసుకుని నివేదిక రూపొందించారు. ఈ సర్వే నివేదిక ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రచురితమైంది. దీని ప్రకారం సర్వేలో పాల్గొన్న భారతీయుల్లో 67 శాతం మంది నిరంకుశ పాలనకు, 72% మంది సైనిక పాలనకు మద్దతు తెలిపారు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి మద్దతు తగ్గింది. భారత్‌లో ఎలాంటి న్యాయపరమైన, చట్టపరమైన జోక్యం లేకుండా ఒక 'బలమైన నాయకుడి' పాలనకు మద్దతు 2017లో 55 శాతం ఉండగా.. 2023లో ఇది 67 శాతానికి పెరిగింది. నిరంకుశ పాలనకు ఇండోనేషియాలో 51 శాతం, మెక్సికోలో సగం మంది, కెన్యాలో 52 శాతం మంది మద్దతు తెలిపారు. భారత్ తర్వాత ఇండోనేషియాలో సైనిక పాలనకు ఎక్కువ మద్దతు పలికారు. ఇక భారత్‌లో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి 2017లో 44% మంది భారతీయులు మద్దతు తెలుపగా.. 2023లో ఇది కేవలం 36 శాతం ఉంది. ప్యూ సర్వే నిర్వహించిన అన్ని దేశాల్లోనూ ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి మద్దతు తగ్గింది.

సుప్రీంలో వంటమనిషి కుమార్తెకు ఘన సన్మానం

న్యూఢిల్లీ, మార్చి 13: చదువు మనిషికి ఎంత విలువను తెచ్చి పెడుతుందో నిరూపించేందుకు ఈ అమ్మాయే ఉదాహరణ. భారత సుప్రీంకోర్టులో వంటమనిషిగా పనిచేస్తున్న అజయ్‌కుమార్ సమల్ ఎన్నో ప్రయాసలకోర్చి తన కుమార్తె ప్రగ్యాను 'లా' చదివించారు. తన తండ్రి కష్టం చూసిన ప్రగ్యా పట్టుదలతో లా పూర్తిచేసి, ఇప్పుడు 'మాస్టర్స్ ఇన్ లా' చదివేందుకు అమెరికాలోని రెండు ప్రఖ్యాత యూనివర్సిటీల నుంచి స్కాలర్‌షిప్ పొందారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు ప్రగ్యాను ఆమె తల్లిదండ్రులను బుధవారం ఘనంగా సత్కరించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ప్రగ్యాను అభినందించి న్యాయమూర్తుల సంతకాలతో కూడిన మూడు భారత రాజ్యాంగ ప్రతులను ఆమెకు బహుమతిగా అందించారు.

రామేశ్వరం కేఫ్ పేలుళ్ల కేసులో ఎన్ఐఏ అదుపులో అనుమానితుడు

బళ్లారి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాజధాని బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో ఇటీవల జరిగిన పేలుళ్ల కేసులో షబ్బీర్ అనే అనుమానితుడిని ఎన్ఐఏ అధికారులు బళ్లారిలో బుధవారం అదుపులోకి తీసుకున్నారు. షబ్బీర్ బళ్లారి జిల్లాలోని ఒక ప్రైవేటు కంపెనీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. రామేశ్వరం కేఫ్‌లో పేలుళ్ల ఘటనకు పాల్పడిన వ్యక్తికి ఇతను సాయం చేశాడని ఎన్ఐఏ అనుమానిస్తోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు బళ్లారి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు షబ్బీర్ సహకరించాడని ఎన్ఐఏ అధికారులు అనుమానిస్తున్నారు.

అమెరికా అధ్యక్ష బరిలో మళ్లీ బైడెన్, ట్రంప్!

(మొదటి పేజీ తరువాయి)

అనుమతినిస్తారా? మన భద్రత, స్వేచ్ఛను కాపాడే హక్కు పునరుద్ధరిస్తారా? లేదా వాటిని దూరం చేసేవారికి అవకాశమిస్తారా..?' అని వ్యాఖ్యానించారు. ఇటు ట్రంప్ కూడా వాషింగ్టన్‌లో గెలుపుతో తనకు కావాల్సిన 1,215 మంది ప్రతినిధుల మద్దతును సంపాదించుకున్నారు. చివరి వరకు ట్రంప్‌కు పోటీగా ఉన్న నిక్కీ హేలీ కూడా వైదొలిగిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష పీఠం ఎన్నికలు జరగనున్నాయి. బైడెన్, ట్రంప్.. ఎన్నికల్లో రెండో సారి తలపడనుండటం ఆసక్తిగా మారింది. అయితే అధ్యక్ష ఎన్నికల చరిత్రలో రీమ్యాచ్ జరగడం (వరుసగా రెండు సార్లు ఒకే అభ్యర్థుల పోటీ) ఇదే రెండోసారి. అంతకుముందు 2020లోనూ బైడెన్, ట్రంప్‌లే పోటీపడ్డారు. 1952 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల నుంచి డ్వైట్ ఐసెన్‌హోవర్, డెమొక్రాట్ల నుంచి అడ్లై స్టీవెన్సన్-2 పోటీ పడగా.. 1956 ఎన్నికల్లోనూ వారే బరిలో నిలిచారు.

కోర్టుకైతే వెంటనే చెప్పలేంగానీ..

కేంద్రం అడిగితే ఆగమేఘాలపై ఇచ్చేస్తాం.. ఎన్నికల బాండ్ల వివరాలపై ఎస్‌బీఐ ధోరణి

- గతంలో సర్కారు అడిగిన 48గంటల్లో సమర్పణ
- ఆధారాలతో 'రిపోర్టర్స్ కలెక్టివ్' వ్యాసం



న్యూఢిల్లీ, మార్చి 13: ఎన్నికల బాండ్ల వివరాలు మార్చి 6లోగా ఈసీకి సమర్పించాలని ఫిబ్రవరి 15న సుప్రీంకోర్టు ఆదేశిస్తే..'అదంతా చాలా శ్రమతో కూడుకున్న పని. దాతలు, గ్రహీతల వివరాలు సరిపోల్చి చూడడానికి కొన్ని నెలల సమయం పడుతుంది. అంచేత గడువును జూన్ 30 దాకా పొడిగించండి' అని కోరిన ఎస్‌బీఐ.. గతంలో అవే వివరాలను కేంద్రం కోరితే ఆగమేఘాలపై ఇచ్చింది తెలుసా? నిబంధనల ప్రకారం జారీ చేసిన ఎన్నికల బాండ్‌ను 15 రోజుల్లోగా పార్టీలు నగదుగా మార్చుకోకపోతే ఆ మొత్తం పీఎం జాతీయ సహాయనిధికి జమకావాల్సి ఉండగా.. ఒక సందర్భంలో ఎక్స్‌పైరీ తేదీ తర్వాత కూడా ఒక పార్టీ ఆ బాండ్లను నగదుగా మార్చుకోవడానికి సహకరించిందని తెలుసా? ఎస్‌బీఐ కోర్టుకు చెబుతున్నవన్నీ వట్టి సాకులేనని.. తల్చుకుంటే అతి తక్కువ సమయంలోనే అడిగిన వివరాలను సమర్పించగలదని తెలుసా? దీనికి సంబంధించి లోకేశ్ బాత్రా అనే సామాజిక కార్యకర్త సేకరించిన అనేక ఆధారాలతో 'ద రిపోర్టర్స్ కలెక్టివ్' వెబ్‌సైట్ తన బ్లాగులో ఒక సంచలన వ్యాసాన్ని ప్రచురించింది. ఎస్‌బీఐ నిజస్వరూపాన్ని బయటపెట్టింది. 2019, 2020సంవత్సరాల్లో జారీ అయిన ఎన్నికల బాండ్ల గడువు ముగిసిన 48 గంటల్లోపు వాటి వివరాలను దేశంలోని అన్ని బ్రాంచ్‌ల నుంచి సేకరించి కేంద్ర ఆర్థిక శాఖకు సమర్పించిందని అందులో పేర్కొంది. ఇలా బాండ్ల షెల్ఫ్ లైఫ్ ముగిసిన ప్రతిసారీ కేంద్రానికి వాటి పూర్తి సమాచారాన్ని (దాత, గ్రహీత, బాండ్ల విలువ తదితర వివరాలు) అందజేసిందని వెల్లడించింది. 2020 వరకూ ఎస్‌బీఐ అలా ఇచ్చిన సంగతి నిజమేనని తమ విచారణలో తేలినట్టు తెలిపింది. రిపోర్టర్స్ కలెక్టివ్ వ్యాసం ప్రకారం.. జారీ అయ్యే ప్రతి బాండుకు ఆడిట్ ట్రయల్‌ను ఎస్‌బీఐ నిర్వహించేది. అంటే.. ఆ బాండ్లను కొన్నదెవరు? నగదుగా మార్చుకున్న పార్టీ ఏది? తదితర వివరాలు. ప్రతి బాండుపై ఉండే సీరియల్ నంబర్‌తో ఎస్‌బీఐ వాటి పరిస్థితిని ట్రాక్ చేసేది. 2018లో కేంద్రం ఈ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడే.. ఇలా సీరియల్ నంబర్ ఉండాలని ఎస్‌బీఐ పట్టుబట్టింది. దీంతో ట్రాకింగ్ సులువవుతుంది. వాస్తవం ఇలా ఉండగా.. ఎస్‌బీఐ సుప్రీంకోర్టులో ఇందుకు భిన్నమైన వాదన వినిపించింది. బాండ్లను కొన్నవారి వివరాలు ఒకచోట, గ్రహీతల వివరాలు వేరొకచోట ఉంటాయని.. దేశంలోని అన్ని ఎస్‌బీఐ బ్రాంచ్‌ల్లో అమ్ముడైన బాండ్లు, గ్రహీతల వివరాలు సీల్డ్ కవర్లలో ముంబైలోని ప్రధాన కార్యాలయానికి వస్తాయని.. విరాళాలు ఇచ్చినవారి వివరాలను గోప్యంగా ఉంచేందుకు ఆ వివరాలనూ విడివిడిగా ఉంచుతామని.. కాబట్టి ఆ రెంటింటినీ జోడించి ఇవ్వడానికి సమయం పడుతుందన్నది ఎస్‌బీఐ వాదన. కానీ..'నో యువర్ కస్టమర్ (కేవైసీ)' ద్వారా, పైకి కనిపించని సీరియల్ నంబర్ల ద్వారా ఎన్నికల బాండ్లను కొన్నవారి వివరాలను ఎస్‌బీఐ సేకరించగలదని, వాటిని వారు ఏ పార్టీకిచ్చారో తెలుసుకోగలదని కేంద్ర ఆర్థిక శాఖే తన అంతర్గత పత్రాల్లో ఒకదాంట్లో పేర్కొనడంగమనార్హం. ఈ బాండ్ల విధానం ఎంత పారదర్శకమో సుప్రీంకోర్టుకు తెలియజేసేందుకు తన వాదనల్లో ఇదే విషయాన్ని తెలిపింది. కాగా ఎన్నికల బాండ్లకు సంబంధించి ఎస్‌బీఐ కేంద్రంతో ఎంత కలిసికట్టుగా పనిచేయగలదో 'రిపోర్టర్స్ కలెక్టివ్' తన వ్యాసంలో వివరించింది. 2018లో ఒక పార్టీ ఎస్‌బీఐ న్యూఢిల్లీ శాఖను సంప్రదించి, తమ వద్ద గడువుతేదీ ముగిసిన బాండ్లు కొన్ని ఉన్నాయని, వాటిని నగదుగా మార్చుకోవడానికి అవకాశ మివ్వాలని కోరింది. ఆ బ్రాంచ్ అధికారులు ముంబైలోని 'ట్రాన్సాక్షన్ బ్యాంకింగ్ యూనిట్'ను సంప్రదించగా ఆ విభాగం ఆ బాండ్లు ఎవరు కొన్నారు? ఏ పార్టీకిచ్చారు తదితర వివరాలన్నింటినీ క్షణాల్లో సేకరించి..ఆ సమాచారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల ముందు పెట్టారు. అప్పుడు ఎస్‌బీఐ కార్పొరేట్ ఆఫీసు రంగంలోకి దిగి.. ఏంచేయాలో చెప్పాలని సలహా అడిగింది. తక్షణమే స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ.. ఆ బాండ్లను నగదుగా మార్చుకునేందుకు సదరు రాజకీయ పార్టీని అనుమతించాలని సూచించింది. దీంతో ఎస్‌బీఐ కార్పొరేట్ ఆఫీసు మెరుపువేగంతో స్పందించి.. గడువు ముగిసిపోయిన బాండ్లను మార్చుకునే అవకాశాన్ని సదరుపార్టీకి కల్పించాలని ఢిల్లీ బ్రాంచ్‌కు ఆదేశాలిచ్చింది. ఈ ప్రక్రియ 24 గంటల్లో జరిగిందంటే ఎస్‌బీఐ, కేంద్రం ఎంత సమన్వయంతో పనిచేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. నాడు ఆ బాండ్లను సొమ్ము చేసుకోవడానికి వచ్చిన పార్టీ ఏదో ఎస్‌బీఐ రికార్డుల్లో, కేంద్ర ఆర్థికశాఖ రికార్డుల్లోనూ లేదు. ఒక్కొక్కటీ రూ.కోటి విలువైన 10బాండ్లను ఎవరు ఎప్పుడు కొన్నారో, వాటిని సొమ్ము చేసుకున్న పార్టీ ఏదో ఎస్‌బీఐకి, కేంద్ర ఆర్థిక శాఖకు తెలుసు.

వెంటనే ఇవ్వగలదు..

ఎన్నికల బాండ్ల వివరాలివ్వడానికి ఎస్‌బీఐకి నెలల తరబడి సమయం అక్కర్లేదని, వెంటనే ఇవ్వగలదని.. 2017, 2018లో ఈ పథకం అమల్లో కీలకంగా వ్యవహరించిన విశ్రాంత అధికారి సుభాష్ చంద్రగార్గ్ తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ బర్ఖాదత్‌కు చెందిన 'మోజోస్టోరీ' యూట్యూబ్ చానల్‌కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. దాంట్లో ఆయన సుప్రీంకోర్టు అడిగిన సమాచారాన్ని ఇవ్వడానికి ఏ పరిస్థితుల్లో అయినా ఎస్‌బీఐకి అంత సమయం పట్టదని తేల్చిచెప్పారు.

ఐదేళ్లలో 22,217 బాండ్లు

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించాలంటూ ఫిబ్రవరి 15న తాము ఇచ్చిన తీర్పు అమలుపై తీసుకున్న చర్యల గురించి వివరిస్తూ ఎస్‌బీఐ చైర్మన్, ఎండీ అఫిడవిట్ దాఖలు చేయాలంటూ సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. ఈమేరకు ఎస్‌బీఐ చైర్మన్ దినేశ్‌కుమార్ ఖారా ఈ అఫిడవిట్‌ను కోర్టుకు సమర్పించారు. తాము జారీ చేసిన ఎలక్టోరల్ బాండ్లను ఏ పార్టీ, ఏ తేదీన నగదుగా మార్చుకుందనే వివరాలను ఈసీకి సమర్పించినట్టు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. దానిప్రకారం.. 2019 ఏప్రిల్1 నుంచి ఏప్రిల్11 నడుమ 3,346 ఎన్నికల బాండ్లు జారీ చేయగా వాటిలో 1,609 బాండ్లను పార్టీలు నగదుగా మార్చుకోగా.. 2019 ఏప్రిల్12 నుంచి 2024 ఫిబ్రవరి15 నడుమ 18,871 బాండ్లు జారీ కాగావాటిలో 20,421 బాండ్లను పార్టీలు నగదు చేసుకున్నాయి. ఎలక్టోరల్ బాండ్లను పొందిన రాజకీయ పార్టీలు వాటిని 15రోజుల్లోగా నగదుగా మార్చుకోకుంటే ఆమొత్తం ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి బదిలీ చేయాల్సి ఉంటుంది. ఈమేరకు.. పార్టీలు నగదుగా మార్చుకోని 187బాండ్లను రిడీమ్ చేసి పీఎం జాతీయ సహాయనిధికి జమచేసినట్టు ఎస్‌బీఐ తన అఫిడవిట్‌లో పేర్కొంది. కాగా.. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగవిరుద్ధమని దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ కోరాలంటూ సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (ఎస్‌సీబీఏ) అధ్యక్షుడు ఆదిష్ సి అగర్వాలా.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాయడాన్ని బార్ అసోసియేషన్ ఖండించింది. అధ్యక్షుడు అలా లేఖ రాయడానికి తామెలాంటి అధికారమూ ఇవ్వలేదని.. అందులో ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను తాము సమర్థించట్లేదని అందులో తేల్చిచెప్పింది. ఆదిష్ సి అగర్వాలా లేఖ.. సుప్రీంకోర్టు అధికారాలను తగ్గించేలా ఉందని, దాన్ని తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నామని పేర్కొంది. కాగా ఎస్‌బీఐ నుంచి ఎన్నికల బాండ్ల వివరాలు అందాయని, వాటిని సుప్రీం ఆదేశాల మేరకు నిర్ణీతసమయంలోగా తమ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని సీఈసీ రాజీవ్‌కుమార్ జమ్మూలో తెలిపారు.



ప్రపంచంలోనే తొలి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

- అమెరికా కంపెనీ కాగ్నిషన్ సృష్టి

వాషింగ్టన్, మార్చి 13: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఏఐతో పని చేసే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను రూపొందించినట్లుగా అమెరికాకు చెందిన కాగ్నిషన్ కంపెనీ ప్రకటించింది. దానికి డెవిన్ అని పేరు పెట్టింది. వేలాది నిర్ణయాలతో ముడిపడిన సంక్లిష్టమైన పనులను కూడా డెవిన్ చేయగలదని కాగ్నిషన్ తెలిపింది. 'ఈ కృత్రిమ మేధో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొత్త విషయాల్ని నేర్చుకోగలదు. తప్పులను సవరించగలదు. ఒక సాఫ్ట్‌వేర్ నిపుణుడు చేసే అన్ని పనులను నిర్వర్తించే విధంగా డెవిన్‌లో షెల్, కోడ్ ఎడిటర్, బ్రౌజర్ వంటి డెవలపర్ టూల్స్‌ను నిక్షిప్తం చేశాం. వీటన్నింటిలోకి మరీ ముఖ్యమైనది.. తన యూజర్ (వినియోగదారు)తో కలిసి పని చేయగల సామర్థ్యాన్ని దీనికి కల్పించాం. తాను చేస్తున్న పనిలో ప్రగతిని డెవిన్ ఎప్పటికప్పుడు తెలియజేస్తుంది. వచ్చే సూచనలను, సలహాలను స్వీకరించి పనితీరును మెరుగుపర్చుకుంటుంది' అని కాగ్నిషన్ వివరించింది. ఇన్ని సామర్థ్యాలున్న డెవిన్ వెబ్‌సైట్లు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లకు అవసరమైన కోడ్‌లను సునాయాసంగా రాయగలదు. బగ్‌లను (సాఫ్ట్‌వేర్ సమస్యలను) గుర్తించి పరిష్కరించగలదు. ఈ మేరకు కాగ్నిషన్ సీఈఓ స్కాట్ వూ.. డెవిన్‌ను ఒక కంప్యూటర్‌లో ప్రదర్శించి దాని పనితీరును వివరించారు.

23 కుక్క జాతులపై కేంద్రం నిషేధం

- పలు మిక్స్‌డ్, క్రాస్ బ్రీడ్ చేసిన జాతులు ప్రాణాంతకమని గుర్తింపు

న్యూఢిల్లీ, మార్చి 13: పెంపుడు జంతువులను ముఖ్యంగా కుక్కలను ప్రాణప్రదంగా పెంచుకునే వారికి కేంద్రం పిడుగులాంటి వార్త చెప్పింది. పిట్‌బుల్ టెర్రీర్, అమెరికన్ బుల్‌డాగ్, రాట్‌వీలర్, మాస్టిఫ్స్, షెపర్డ్ తదితర 23 జాతుల(బ్రీడ్స్)కు చెందిన కుక్కలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. వాటి దాడి వల్ల మనుషులు చనిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలకు మార్చి 12న కేంద్ర పశుసంవర్ధకశాఖ ఆదేశాలు జారీచేసింది. జాబితాలోని 23 జాతుల కుక్కల అమ్మకాలను, వృద్ధి(బ్రీడింగ్)ని నిలిపివేయాలని, ఇప్పటికే పెంచుకున్న వాటిని స్టెరిలైజ్(సంతానం కలగకుండా) చేయాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇళ్లల్లో పెంచుకుంటున్న కొన్ని ఫెరోషియస్ బ్రీడ్లకు చెందిన కుక్కలు కరవడం వల్ల మనుషులు మృత్యువాత పడుతున్నట్లుగా సిటిజన్ ఫోరమ్‌ల నుంచి జంతు సంక్షేమ సంస్థ(ఏడబ్ల్యూవో)ల నుంచి ఫిర్యాదులు రావడంతో పశుసంవర్ధకశాఖ కమిషనర్ నేతృత్వంలో ఏర్పాటైన నిపుణుల కమిటీ వాటిపై విచారణ జరిపింది. విచారణలో మిక్స్‌డ్, క్రాస్ బ్రీడింగ్ చేసినవి సహా 23 బ్రీడ్స్ అత్యంత ప్రమాదకరమైనవిగా కమిటీ గుర్తించింది. కాబట్టి వాటి దిగుమతిని, విక్రయాన్ని, బ్రీడింగ్‌ను నిషేధించాలని సూచించింది. దాంతో సదరు కుక్కలకు సంబంధించి లైసెన్సులు జారీ చేయకూడదని కేంద్రం ఆదేశించింది.

డ్రాగన్ దూకుడుకు చెక్!

సరిహద్దులో రూ.16 వేల కోట్లతో వ్యూహాత్మక హైవే

- 1,748 కి.మీ నిర్మించనున్న భారత్
- సరిహద్దులో 663 గ్రామాల ఏర్పాటుకు భారత్ ప్రణాళిక



న్యూఢిల్లీ, బీజింగ్, మార్చి 13: అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా సరిహద్దు వెంబడి 1,748 కి.మీ. మేర వ్యూహాత్మక హైవే నిర్మాణానికి కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వశాఖ సుమారు రూ.16 వేల కోట్లు మంజూరు చేసింది. అలాగే, భారత్-టిబెట్-చైనా-మయన్మార్ సరిహద్దుకు సుమారు 20 కి.మీ. దూరంలోని పలు ప్రాంతాలను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ హైవే(ఎన్‌హెచ్913) నిర్మించనున్నారు. వీటి నిర్మాణంతో సరిహద్దు ప్రాంతాల అనుసంధానం మెరుగవనుందని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. 'అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల దిశగా జరుగుతున్న వలసలను అరికట్టడం, అలాగే పొరుగుదేశాల నుంచి వలసవచ్చేవారిని తిప్పి పంపడం తప్పనిసరి' అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని పలు నదీ పరీవాహక ప్రాంతాల అనుసంధానంతోపాటు, పలు జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ రోడ్లు దోహదపడనున్నాయని చెప్పారు. ఆమోదం పొందిన రోడ్డు నిర్మాణాలకు ప్రభుత్వ హైవే సంస్థలు త్వరలో బిడ్‌ల ప్రక్రియ నిర్వహించి ఈ ఏడాది జూలై, ఆగస్టు నాటికి పనులు ప్రారంభిస్తాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా, సరిహద్దు ప్రాంతాల్లో సైనిక బలగాలను భారీగా మోహరించే పనులను చైనా కొనసాగిస్తుండటం వల్ల భారత్-చైనా మధ్య ఉద్రిక్తతలు మరింత పెరగనున్నాయని అమెరికా ఇంటెలిజెన్స్ నివేదిక హెచ్చరించింది. చైనా కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా కోవర్టు కార్యక్రమాలను డ్రాగన్ విస్తరిస్తోందని అమెరికా వార్షిక ముప్పు అంచనా నివేదిక-2024 తెలిపింది. డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్(డీఎన్ఐ) ఈ నివేదికను విడుదల చేసింది. ఇది భారత్, చైనా మధ్య సాయుధ పోరుకు దారితీసే అవకాశం ఉందని తెలిపింది. వాస్తవాధీన రేఖ వెంబడి క్సియాఓకాంగ్ గ్రామంలో సైనిక మోహరింపులను చైనా పెంచేస్తోందని ఆ నివేదిక తెలిపింది. అయితే, అరుణాచల్ ప్రదేశ్‌లో ఇటీవల ప్రారంభించిన సేలా సొరంగమార్గానికి కేవలం 3 కి.మీ్ల. దూరంలో భారత్‌కూ అలాంటి రక్షణ గ్రామం ఉందని ఉపగ్రహ చిత్రాల ఆధారంగా అమెరికా గుర్తించింది. ఈ ప్రాంతంలో భారత్ కూడా మిలటరీ కార్యక్రమాలను బలోపేతం చేస్తోంది. దీంతోపాటు సైనిక దళాలను తక్షణమే అవసరమైన ప్రాంతానికి తరలించేలా సరిహద్దులో మౌలిక సదుపాయాల కల్పన పనులను భారత్ వేగవంతం చేసింది. అందులో భాగంగానే సరిహద్దు రహదారి సంస్థ(బీఆర్‌వో) 13 వేల కి.మీ. ఎత్తులో రూ.825 కోట్లతో సేలా సొరంగ మార్గాన్ని నిర్మించింది. కాగా, 2019 నుంచి సరిహద్దు వెంబడి సైనిక గ్రామాలను చైనా విస్తరిస్తోంది. తాజా నివేదిక ప్రకారం సరిహద్దు వెంబడి క్సియాఓకాంగ్ లాంటి 628 సైనిక గ్రామాలను చైనా ఏర్పాటుచేసింది. వీటిలో మొత్తం 2,41,835 మంది నివసిస్తున్నారు. దీనికి కౌంటర్‌గా సరిహద్దులో 663 గ్రామాలను ఏర్పాటు చేయాలని భారత్ ప్రణాళికలు రూపొందిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా 17 గ్రామాలను ఎంపిక చేశారు. కాగా, ఈనెల 9న ప్రధాని మోదీ అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. చైనా తీరును భారత్ తీవ్రంగా ఖండించింది.

సరిహద్దు అంశమే సర్వం కాదు: చైనా

భారత్-చైనా సరిహద్దు అంశం ఇరుదేశాల మొత్తం ద్వైపాక్షిక సంబంధాలను ప్రతిబింబించబోదని చైనా బుధవారం వ్యాఖ్యానించింది. ఇరుదేశాల మధ్య అభిప్రాయ బేధాలను తొలగించుకునేందుకు, పరస్పర విశ్వాసాన్ని పెంపొందించుకొనే చర్యలకు పిలుపునిచ్చింది. అయితే, సరిహద్దు ప్రాంతాల్లో శాంతి నెలకొనే వరకూ చైనాతో తమ సంబంధాలు సాధారణ స్థితికి చేరబోవని భారత్ స్పష్టం చేసింది.

పేద మహిళలకు ఏటా లక్ష!

(మొదటి పేజీ తరువాయి)

నాతో చెప్పారు. అందుకే రెండో యాత్ర పేరులో న్యాయ్ అనే పదాన్ని జోడించాం. మోదీ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రూ.16 లక్షల కోట్ల మేర మాఫీచేసింది. కానీ రైతులు, యువత రుణాలను మాఫీ చేయలేదు. ఇంతకంటే పెద్ద అన్యాయం మరొకటి ఉండదు. విధాన నిర్ణయాల్లో, వనరుల పంపిణీలో అన్ని కులాలు, వర్గాలకు వారి వారి జనాభా ప్రాతిపదికన భాగస్వామ్యం కల్పించాలని కాంగ్రెస్ ప్రతిపాదిస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీల్లో మూడో వంతు రిజర్వేషన్‌కు సంబంధించి కేంద్రం మహిళలను మోసగించింది. సదరు బిల్లును ఆమోదించినా పదేళ్ల తర్వాత అమలు చేస్తామంటోంది. మా ప్రభుత్వం వస్తే తక్షణమే మహిళా కోటాను అమలు చేస్తుంది' అని హామీ ఇచ్చారు. ఆర్వీ పట్టణంలో వాహనంపై నుంచి ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ల ద్వారా జరగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. 'ఈవీఎం హటావో' అని వారు అంటుంటే ఎన్నికల సంఘం వినడం లేదన్నారు. ఎన్నికల ముంగిట ఇటీవల ఓ ఎన్నికల కమిషనర్ రాజీనామా చేశారని.. కచ్చితంగా ఏదో తప్పు జరిగిందని వ్యాఖ్యానించారు. బీజేపీకి వచ్చే ఎన్నికల్లో 400 సీట్లు వస్తేనే రాజ్యాంగాన్ని మార్చగలమని కర్ణాటక బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. రాజ్యాంగాన్ని మార్చే శక్తి ప్రపంచంలో ఎవరికీ లేదన్నారు. ఇక్కడ మాట్లాడడం పూర్తయ్యాక కొందరు పిల్లలను రాహుల్ జీపు బాయ్‌నెట్ వద్దకు పిలిచారు.

ఖర్చులకు డబ్బుల్లేవు: ఖర్గే

కలబుర్గి(కర్ణాటక), మార్చి 13: కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిధుల కొరతను ఎదుర్కొంటోందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ప్రజలు విరాళాలుగా ఇచ్చిన డబ్బులు ఉంచిన కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం స్తంభింపజేసిందని చెప్పారు. దీంతో ప్రస్తుతం ఖర్చు చేయడానికి తమ వద్ద డబ్బులు లేవన్నారు. ఐటీ విభాగం కూడా తమ పార్టీపై భారీగా జరిమానాలు విధించిందని వాపోయారు. బుధవారం ఆయన కర్ణాటకలోని కలబుర్గిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా తమకు వచ్చిన రూ.వేల కోట్ల వివరాలు వెల్లడించడానికి బీజేపీ సిద్ధంగా లేదని ఆరోపించారు. వారి తప్పుడు పనులు బయట పడతాయి కాబట్టే జూలై వరకూ సమయం అడిగారని ఖర్గే ధ్వజమెత్తారు.

బడుగులే మా పథకాల లబ్ధిదారులు

- 'పీఎం-సూరజ్' పోర్టల్ ప్రారంభంలో మోదీ
- అసోంలో 1, గుజరాత్‌లో 2 సెమీకండక్టర్ పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన

న్యూఢిల్లీ, మార్చి 13: తమ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అత్యధిక లబ్ధిదారులు ఎస్సీలు, ఎస్టీలు, ఓబీసీలేనని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వర్గాలను నిర్లక్ష్యం చేసిందని, దేశాభివృద్ధిలో వారి పాత్రను గుర్తించలేదని విమర్శించారు. బుధవారం ఆయన 'పీఎం-సూరజ్' జాతీయ పోర్టల్‌ను ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఎస్సీలు, బీసీలకు రుణ సహాయం అందించడం 'పీఎం-సూరజ్' పోర్టల్ లక్ష్యం. ఇప్పటి వరకు లక్ష మందికి రూ.720 కోట్ల రుణాలు అందజేశామని మోదీ చెప్పారు. కాగా, అసోంలోని మోరీగా జిల్లాలో, గుజరాత్‌లోని ధోలేరా, సానంద్‌లో రెండు సెమీకండక్టర్ ప్లాంట్లకు మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. 'మేడ్ ఇన్ ఇండియా' సెమీకండక్టర్ చిప్ ఎంతో దూరంలో లేదని, ఇది భారత్ స్వయంసమృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ పరిశ్రమలతో దేశ యువత లబ్ధి పొందుతుందన్నారు. కాగా, ధోలేరా ప్లాంట్ శంకుస్థాపనలో కేంద్ర టెలికాం, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ ఏడాది చివరిల్లా సానంద్ ప్లాంట్ నుంచి, 2026 చివరికల్లా ధోలేరా ప్లాంట్ నుంచి చిప్‌లు తయారై బయటకొస్తాయని తెలిపారు. 2029 కల్లా సెమికండక్టర్ల తయారీలో టాప్-5 దేశాల్లో భారత్ ఉంటుందన్నారు.



యాదగిరీశుడి దివ్యక్షేత్రం బుధవారం రాత్రి స్వర్ణకాంతులతో మిరుమిట్లు గొలిపింది. సప్తరాజగోపుర సముదాయం ఇల వైకుంఠపురంలా కను విందు చేసింది. యాదగిరీశుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధానాలయ సప్తరాజగోపురాలను విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. బుధవారం రాత్రి కురిసిన చిరు జల్లులు.. విద్యుద్దీపాల వెలుగుల నడుమ ప్రధానాలయ సప్తరాజ గోపురాలు చూడముచ్చటగా కన్పించాయి.

- యాదగిరిగుట్ట

భారీగా తగ్గిన గ్రూపు-1 దరఖాస్తులు!

» 2.7 లక్షల మంది దరఖాస్తు.. గతంతో పోలిస్తే లక్ష తగ్గుదల

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గ్రూపు-1 పోస్టులకు పోటీ పడే అభ్యర్థుల సంఖ్య భారీగా తగ్గింది. గతంతో పోలిస్తే ప్రస్తుతం లక్ష మంది అభ్యర్థులు తగ్గారు. గ్రూపు-1 పోస్టుల భర్తీ కోసం గతంలో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి, తిరిగి కొత్త నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. గతంలో నోటిఫికేషన్‌కు సుమారు 3.8 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. దాంతో పోలిస్తే ప్రస్తుతం లక్షకు పైగా దరఖాస్తులు తగ్గాయి. గ్రూపు-1 ప్రిలిమినరీ పరీక్షను జూన్ 9న, మెయిన్స్‌ను అక్టోబరు 21 నుంచి నిర్వహించనున్నారు.

18 నుంచి ఏఈఈ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీలో భాగంగా అభ్యర్థులకు ఈ నెల 18 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నారు. ఈ ప్రక్రియను 22 వరకు జేఎన్‌టీయూ అడ్మిషన్ బ్లాకులో నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ అధికారులు తెలిపారు. కాగా, ఇంటర్ పరీక్షలు గురువారం ముగియనున్నాయి. గురువారం కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-2 పరీక్షలు జరగనున్నాయి. తర్వాత బ్రిడ్జి కోర్సుల పరీక్షలుంటాయి. అవి ఈ నెల 18తో పూర్తవుతాయి.

రాహుల్ ప్రధాని కావడం ఖాయం

» కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం
» ఈ సారి బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాదు
» మీడియాతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ, మార్చి 13: పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిదే అధికారమని, రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోస్యం చెప్పారు. నల్లగొండలో బుధవారం వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. పానగల్లులో నీటిశుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అని, మైనార్టీలు కాంగ్రెస్ వైపే ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కామన్ సివిల్ కోడ్‌ను తీసుకొచ్చి, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. గత పదేళ్లలో కేసీఆర్ కుటుంబం డబ్బులకు ఆశపడి తెలంగాణను నాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఏపీ సీఎం జగన్‌కు కేసీఆర్ అమ్ముడుపోవడం వల్లే ప్రస్తుతం తెలంగాణలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు. వర్షాలు లేక ఈ ఏడాది బోర్లన్నీ ఎండిపోయాయని, వచ్చే మూడు నెలల పాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. బీఆర్ఎస్ చచ్చిన పాము లాంటిందని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క ఎంపీ సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. భూమి, ఆకాశం ఉన్నన్ని రోజులు తన పార్టీ ఉంటుందని చెప్పుకొంటున్న కేసీఆర్‌కు బుద్ధి లేదని, కాళేశ్వరం కుంగినప్పుడే ఆ పార్టీ పని అయిపోయిందన్నారు. బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని, ఆ పార్టీలో నలుగురే మిగులుతారని ఎద్దేవా చేశారు. తప్పు చేసిన వాళ్లను దేవుడు కూడా వదిలిపెట్టడని, ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజునే కేసీఆర్‌కు శిక్ష విధించాడని అన్నారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో సుఖేందర్‌రెడ్డి, అమిత్‌రెడ్డి, సైదిరెడ్డి తలా ఓ దిక్కు పోయారని ఇప్పుడు ఆ పార్టీలో ఎల్లయ్య లేడు.. పుల్లయ్య లేడు.. ఒట్టి భద్రయ్యను పట్టుకుని ఏం మాట్లాడుతానని అన్నారు.

ఇంకుడు గుంతలపై నిర్లక్ష్యం వహిస్తే..

బెంగళూరు దుస్థితి తప్పదు

వేసవిలో తాగునీటి కష్టాలు రాకుండా చూడండి... ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలను గుర్తించండి

» అర్బన్ లోకల్ బాడీలు, గ్రామాల్లో సైతం
» ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ వ్యవస్థ ఉండాలి
» ప్రభుత్వ శాఖలకు హైకోర్టు మార్గదర్శకాలు
» అవసరమైతే నీటి వినియోగంపై ఆంక్షలు విధించాలని సూచన

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వాన నీటి సంరక్షక వ్యవస్థల (ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్) పట్ల నిర్లక్ష్యం వహిస్తే బెంగళూరులో నెలకొన్నటువంటి తాగునీటి ఎద్దడి పరిస్థితులు హైదరాబాద్‌లోనూ నెలకొనే ప్రమాదం ఉందని హైకోర్టు హెచ్చరించింది. నిబంధనల ప్రకారం రాష్ట్రంలో ఇంకుడు గుంతలు లేని నిర్మాణాలను గుర్తించాలని, తెలంగాణ జల, భూ, వృక్ష చట్టం అమలు చేయాలని, అర్బన్ లోకల్ బాడీలు, గ్రామాల్లో సైతం వాననీటి సంరక్షణ నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2005 నాటి ఒక కేసుపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉందని.. తాగునీటి వినియోగాన్ని నియంత్రించేలా, నీటి సంరక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని పేర్కొంటూ జర్నలిస్టు పీఆర్ సుభాష్ చంద్రన్ 2005లో హైకోర్టుకు లేఖ రాశారు. సదరు లేఖను సుమోటోగా స్వీకరించిన అప్పటి హైకోర్టు.. తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం నిపుణుల కమిటీని నియమించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి పలు కీలక సూచనలతో కూడిన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. కాగా ఈ పిటిషన్ బుధవారం మరోసారి



చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జూకంటి అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది వీ సిద్ధివర్ధన వాదనలు వినిపిస్తూ.. ఈ పిటిషన్‌కు కాలం చెల్లిపోయిందని.. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విషయంలో నిబంధనలు పాటిస్తున్నామని తెలిపారు. ఈ కేసులో అమికస్ క్యూరీ (కోర్టు సహాయకులు)గా ఉన్న సీనియర్ న్యాయవాది దేశాయి ప్రకాశ్‌రెడ్డి.. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిపుణుల కమిటీ సూచనలు, చట్టాల అమలు గురించి ధర్మాసనానికి వివరించారు. పిటిషన్‌కు కాలం చెల్లిపోయిందన్న ప్రభుత్వ వాదనను ఆమోదించలేమని పేర్కొన్న ధర్మాసనం.. నిర్లక్ష్యం వహిస్తే హైదరాబాద్‌లోనూ బెంగళూరు తరహాలో తాగునీటి కటకట ఏర్పడుతుందని హెచ్చరించింది. వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటూ.. వివిధ ప్రభుత్వ శాఖలకు హైకోర్టు పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

ఇవీ మార్గదర్శకాలు..

హైకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్యకార్యదర్శి ఏకకాల చర్యగా నిబంధనల ప్రకారం ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ వ్యవస్థ లేని నిర్మాణాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలి. అర్బన్ లోకల్ బాడీస్‌లో ఆర్‌డబ్ల్యూహెచ్ఎస్ వ్యవస్థ నిబంధనలు అమలయ్యేలా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్యకార్యదర్శి కార్యాచరణ చేపట్టాలి. గతేడాది మార్చి 31న జారీ చేసిన జీవో నెంబర్ 49 అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దానికి అదనంగా చిన్న నిర్మాణాల్లో సైతం వాటర్ రీసైక్లింగ్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసే వ్యవహారాన్ని ప్రభుత్వం అధ్యయనం చేసి చర్యలు చేపట్టాలి. తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ యాక్ట్-2002 చట్టంలోని నిబంధనల అమలుకు సెక్షన్ 11 ప్రకారం నోటిఫికేషన్ జారీ చేయాలి. తాగునీటి వనరుల పరిరక్షణ, పంపిణీ, పునర్వినియోగం వంటి అంశాలను 3 నుంచి 5వ తరగతి పాఠ్యాంశాల్లో చేర్చే అంశాన్ని పరిశీలించడంతోపాటు ఆరో తరగతి విద్యార్థులకు ఇవే అంశాలపై పెద్దస్థాయి సిలబస్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్న విధంగా వాచ్‌డాగ్ కమిటీని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారన్నదానిపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు వివరాలు అందజేయాలి. రాష్ట్రంలో నీటి మోతాదులను సమీక్షించి.. తాగునీటి వినియోగం, గార్డెనింగ్ వంటి పనులకు నీటి వినియోగంపై అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించాలి. తదుపరి విచారణను ఈనెల 26వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

అమెరికాలో కాజీపేట యువకుడి మృతి

» వాటర్‌గేమ్ ఆడుతుండగా ఘటన


వెంకటరమణ

కాజీపేట, మార్చి 13: ఉన్నత చదువుల కోసం తన వారందరినీ వదిలి దూరదేశమైన అమెరికా వెళ్లిన ఓ యువకుడు అక్కడ జరిగిన ఓ ప్రమాదంలో మృతి చెందాడు. హనుమకొండ జిల్లా కాజీపేటకు చెందిన వెంకటరమణ(27) మాస్టర్స్ చేసేందుకు రెండేళ్ల క్రితం అమెరికా వెళ్లాడు. ఈ నెల 9న తన స్నేహితులతో కలిసి ఆటవిడుపుగా అమెరికాలోని విస్టీరియా ద్వీపానికి వెళ్లాడు. అక్కడ జెట్స్కీయింగ్ చేస్తుండగా మరో జెట్స్కీ వెనుక నుంచి వేగంగా వచ్చి ఢీకొట్టింది. దాంతో వెంకటరమణ స్పృహ కోల్పోయి నీటిలో పడి మృతి చెందాడు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

» కమ్మ రాజకీయ వేదిక డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం కమ్మ సామాజిక వర్గం కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ కమ్మ రాజకీయ వేదిక డిమాండ్ చేసింది. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమ్మ రాజకీయ వేదిక అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడారు. కమ్మ సామాజికవర్గంలోనూ ఆర్థికంగా వెనుకబడిన వారు ఉన్నారని, వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరి కృషి చేయాలని కోరారు.

ఒక కిడ్నీలో 418 రాళ్లు

» శస్త్రచికిత్స ద్వారా తొలగించిన ఏఐఎన్‌యూ వైద్యులు


కిడ్నీలో నుంచి తీసిన రాళ్లు

పంజాగుట్ట, మార్చి 13(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆస్పత్రి యూరాలజిస్టులు ఓ అరుదైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. 60 ఏళ్ల వయస్సు ఉన్న ఓ రోగిలో 27 శాతం మాత్రమే పని చేస్తున్న కిడ్నీలో నుంచి 418 రాళ్లను తొలగించారు. కొద్ది రోజులుగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న మంచిర్యాలకు చెందిన ఓ రోగి(60) ఏఐఎన్‌యూ వైద్యులను ఆశ్రయించగా కిడ్నీలో రాళ్లు ఉన్నట్టు గుర్తించారు. పెర్క్యుటేనియస్ నెఫ్రోలితోటమీ (పీసీఎన్ఎల్) విధానంలో శస్త్ర చికిత్స చేయాలని డాక్టర్ కె.పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ గోపాల్ ఆర్.టక్, డాక్టర్ దినేష్ బృందం నిర్ణయించింది. ఈ విధానంలో రెండు గంటలకు పైగా శ్రమించి రాళ్లను వైద్యులు బయటకు తీశారు.

ఎస్సారెస్పీలో నీటి కొరతకు కేసీఆర్‌దే బాధ్యత

» ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఎస్సారెస్పీలో నీటి కొరతకు కేసీఆర్‌దే బాధ్యత అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. వర్షాకాలంలో మేడిగడ్డ నీటిని ఎస్సారెస్పీకి అప్పటి ప్రభుత్వం ఎందుకు తరలించలేదని ప్రశ్నించారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మిషన్ భగీరథలో 20 కి.మీ. తర్వాత వాటర్ ప్యూరిఫయర్లు లేవని, టెక్నికల్ ఆఫీసర్లను ఉరి తీయాలని అన్నారు. పవర్ ప్లాంట్లపైన న్యాయ విచారణకు ఆదేశించడంతో కేసీఆర్‌కు భయం మొదలైందన్నారు.

'పదేళ్లు ఉమ్మడి రాజధాని హైదరాబాద్' పిల్ కొట్టివేత

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి):తెలుగు రాష్ట్రాలకు హైదరాబాద్‌ను మరో పదేళ్లు ఉమ్మడి రాజధానిగా కొనసాగించేందుకు చట్టం తెచ్చేలా కేంద్ర హోంశాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను హైకోర్టు బుధవారం కొట్టివేసింది. చట్టం చేయాలని పార్లమెంట్‌ను తాము ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది. తమకూ కొన్ని పరిమితులు ఉన్నాయని పేర్కొంది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంటూ పిల్‌ను కొట్టివేసింది.

రాష్ట్ర పోలీసుల చేతికి గరుడాస్త్రం!

(మొదటి పేజీ తరువాయి)

పలు దేశాల సైన్యం డేగలను నిఘాకు వినియోగిస్తున్నాయి. మరికొన్ని దేశాలు అందుకు పావురాల సేవలను ఉపయోగించుకుంటున్నాయి. అయితే.. రాష్ట్ర పోలీసులు మొట్టమొదటి సారిగా డేగల సేనను సిద్ధం చేస్తున్నాయి. వీటికి గరుడ దళం అని నామకరణం చేశాయి. తొలుత నిఘాలో పావురాలకు శిక్షణ ఇద్దామని భావించారు. అయితే.. పావురాలు ప్రతికూల వాతావరణంలో పనిచేయలేవు. డేగలు తుపాను సమయంలోనూ మేఘాల కంటే ఎత్తులో వెళ్లి అవిశ్రాంతంగా పనిచేస్తాయి. దీంతో.. నల్లమల అడవుల్లోంచి రెండేళ్ల వయసున్న మూడు డేగ పిల్లలను తీసుకువచ్చారు. మూడేళ్లుగా వాటికి మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ(ఐఐటీఏ)లో నిపుణుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. ఈ అకాడమీలో జాగిలాలు, అశ్విక దళాలకు శిక్షణనిస్తుంటారు. తొలిసారిగా డేగలకు శిక్షణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. త్వరలో వీటి శిక్షణ ముగుస్తుందని, ఆ వెంటనే విధుల్లో చేరుతాయని వివరించారు. డీజీపీ రవిగుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఇటీవల డేగల శిక్షణ పనితీరును పరిశీలించారు. ఆశించినదానికంటే మెరుగైన ఫలితాలున్నట్లు గుర్తించారు.

ఈ పనులు ఇక సులభం..!

- అడవుల్లో నక్కి ఉండే ఉగ్రవాదులు, మావోయిస్టులను డేగలు సులభంగా గుర్తించగలవు.
- మావోయిస్టుల కట్టడికి డేగలను ఉపయోగించుకునే అవకాశాలున్నాయి. పైగా.. కూంబింగ్ దళాలకు డేగల నిఘా అదనపు బలాన్ని చేకూరుస్తుంది.
- తమ సమాచారాన్ని పోలీసులకు అందించే ఇన్ఫార్మర్లను మావోయిస్టుల గుర్తించి, హతమారుస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. డేగల నిఘాను ముమ్మరం చేయడం వల్ల ఆ ఇబ్బందులను దూరం చేయవచ్చని పోలీసు శాఖ భావిస్తోంది.
- సంఘ విద్రోహక శక్తులు ఉపయోగించే డ్రోన్లను సులభంగా గుర్తించేలా డేగలకు శిక్షణనిస్తున్నారు. డేగలు రెండు కిలోల దాకా బరువును కొన్ని కిలోమీటర్ల దూరం వరకు సులభంగా మోసుకురాగలవు. డ్రోన్లను కూడా ఇవి ఒడిసిపట్టి.. పోలీసులకు అందజేస్తాయి.
- ప్రధాని, ఇతర ప్రముఖుల పర్యటనల సందర్భంగా డ్రోన్లపై నిషేధం ఉంటుంది. అలాంటి సందర్భాల్లో డేగలు నిఘా పెట్టి మరీ.. ఏవైనా డ్రోన్లు గాల్లోకి ఎగిరితే.. వాటిని పట్టుకొచ్చి, అధికారులకు అప్పగిస్తాయి.
- డేగలకు అమర్చే కెమెరాల ద్వారా నిషేధిత, అనుమానిత ప్రాంతాల్లో వ్యక్తుల కదలికలను రికార్డ్ చేసే అవకాశాలుంటాయి.

లైడార్ సర్వే ఫలితాల పరిశీలనలో అధికారుల వైఫల్యం

» సర్వే ఆధారంగానే కాళేశ్వరం డీపీఆర్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన లైడార్ సర్వేపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ దృష్టిపెట్టింది. ఆ సర్వే ఆధారంగానే కాళేశ్వరం డీపీఆర్ సిద్ధం చేశారు. అయితే లైడార్ సర్వే జరిగిన తర్వాత ఆ సర్వే ఫలితాలు వాస్తవికంగా ఉన్నాయా..? లేవా...? అనే అంశంపై క్షేత్రస్థాయిలో సర్వే చేశారా...? చేయకుండా ఏ విధంగా డీపీఆర్‌కు ఆమోదం తెలిపారు.. అని ఇటీవలే నిపుణుల కమిటీ అధికారులను ప్రశ్నించింది. అయితే లైడార్ సర్వే ఫలితాలను క్రాస్ చెక్ చేయడంలో అధికారుల వైఫల్యమున్నట్లు ఎన్‌డీఎస్ఏ నిపుణుల బృందం గుర్తించింది. ప్రాణహిత-చేవెళ్ల ఎత్తిపోతల పథకాన్ని రీడిజైనింగ్ చేసి కాళేశ్వరం చేపట్టగా.. దీనికి ప్రధానంగా కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) నీటి లభ్యతపై ఇచ్చిన నివేదికతో పాటు వ్యాప్కోస్ చేసిన లైడార్ సర్వేనే ప్రామాణికం చేసుకున్నారు. కాగా, లైడార్ సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించే విషయంలో లోపాలున్నట్లు ఎన్‌డీఎస్ఏ తాజాగా గుర్తించింది. ఏ సర్వే చేసినా.. దాన్ని పునఃపరిశీలన చేయాల్సిన అవసరం ఉండగా.. ఆ పని చేయలేదని నిర్ధారించారు. దాంతో త్వరలో ఎన్‌డీఎస్ఏ ఇచ్చే నివేదికలో ఈ అంశం కూడా ప్రధానంగా ఉంటుందని తేల్చారు.

60 కిలోల పత్రాలు బట్వాడ..

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలతో ముడిపడిన దాదాపు 60 కిలోల బరువైన పత్రాలను ప్రభుత్వం ఎన్‌డీఎస్ఏకు పంపించింది. హైదరాబాద్ నుంచి కొరియర్ ద్వారా ఢిల్లీలోని నీటిపారుదల శాఖ కార్యాలయానికి వీటిని పంపించి, అక్కడి నుంచి ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీకి పత్రాలను చేరవేశారు.

అగ్రిమెంట్ చేసుకోని

పనులన్నీ రద్దు

» నీటిపారుదల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం
» గత ప్రభుత్వ హయాంలో పనులకు టెండర్లు
» రూ.8877 కోట్ల విలువ చేసే 69 టెండర్లను..
» రద్దు చేయాలని ఇప్పటికే నిర్ణయించిన సర్కారు

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి టెండర్లు ఖరారైనా.. ఒప్పందాలు జరగని పనులను నిలిపివేయాలని సర్కారు నిర్ణయించింది. అటువంటి పనులన్నింటినీ నిలిపివేయాల్సిందిగా నీటిపారుదల శాఖను తాజాగా ఆదేశించింది. దాంతో టెండర్లు పిలిచినప్పటికీ అగ్రిమెంట్‌లు చేసుకోని ప్రాజెక్టుల చిట్టా మొత్తాన్ని సేకరించి, ఆ పనులను పక్కనపెట్టే పనిలో ఇరిగేషన్ శాఖ నిమగ్నమయింది. కాగా, 'తక్కువ ఖర్చు.. ఎక్కువ ఆయకట్టు' అనే లక్ష్యంతో ప్రాజెక్టుల పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిధులను ఆచితూచి ఖర్చు చేస్తోంది. పరిమితంగా ఉన్న నిధులతో ప్రాజెక్టులు చేపట్టడానికి వీలుగా ఇదివరకే ప్రాధాన్య ప్రాజెక్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 7లక్షల ఎకరాల ఆయకట్టును సాగులోకి తేవాలని నిర్ణయించారు. దాంతో ఖజానాకు చేరే ప్రతి పైసానూ పొదుపుగా వెచ్చిస్తోంది. ఈ మేరకే.. రాష్ట్రవ్యాప్తంగా రూ.8877 కోట్ల విలువ చేసే 69 టెండర్లను రద్దు చేయడానికి వీలుగా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. వీటిలో అత్యధికంగా రూ.6655 కోట్ల విలువైన పనులు ఒక్క పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోనివే. కాగా, రూ.1658 కోట్లతో చేపట్టిన చెన్నూరు ఎత్తిపోతల పథకం పనులు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. గతేడాది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధులు చెన్నూరు ఎత్తిపోతలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కడెం ప్రాజెక్టుకు ఎగువన కుప్టి ప్రాజెక్టును చేపడితే గ్రావిటీతో నీటిని తరలించే అవకాశం ఉంటుందని, అలా కాకుండా ఎత్తిపోతల చేపడితే ప్రయోజనం ఉండదనే సూచనలు చేశారు. కానీ, నాటి ప్రభుత్వం వాటిని బేఖాతరు చేసింది. దాంతో రద్దు చేసే జాబితాలో ఆ ప్రాజెక్టును కూడా చేర్చారు. ప్రాజెక్టుల నిర్మాణాలకు ఆచితూచి నిధులు ఖర్చు చేయడంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కాగా, ఒప్పందాలు చేసుకోని ప్రాజెక్టులను చేపట్టకూడదన్న ప్రభుత్వ నిర్ణయంతో.. కీలక దశలో ఉన్న ఫైళ్లన్నీ వెనక్కి మళ్లుతున్నాయి.

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ

బైడెన్ బోలుమాటలు

అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అడపాదడపా హెచ్చరికలు చేయడం, ఇజ్రాయెల్ అధినేత నెతన్యాహూ వాటిని బేఖాతరు చేయడం ఎంతోకాలంగా చూస్తున్నదే. దక్షిణగాజాలోని రఫాలో క్షేత్రస్థాయి దాడులకు ఇజ్రాయెల్ సిద్ధపడుతున్న తరుణంలో, అమెరికా అధ్యక్షుడు బైడెన్ కఠినంగా చేసిన ఓ వ్యాఖ్యకు, మెత్తనిమాటలతోనే నెతన్యాహూ ఘాటుగా సమాధానం చెప్పారు. గాజాలో మానవసంక్షోభాన్ని నివారించడానికి నెతన్యాహూ చేయాల్సినంత చేయడం లేదని, గాజాయుద్ధంలో ఆయన వైఖరి ఇజ్రాయెల్‌కు మేలుకంటే కీడు ఎక్కువ చేసేట్టున్నదని బైడెన్ విమర్శించిన విషయం తెలిసిందే. ఒక భయానకమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు అన్నివిధాలా సాయపడుతున్న అమెరికాకు కొన్ని విషయాల్లో ఇజ్రాయెల్ పట్ల ఆగ్రహాలు, అలకలూ ఉండటం సహజం. గాజాలో మానవసంక్షోభం మీద ఒక సెనెటర్ ఆందోళన వ్యక్తంచేస్తే, ఆయనను శాంతపరచడానికి బైడెన్ ఈ నాలుగుమాటలూ అన్నారు తప్ప, అక్కడి పరిస్థితులతో మనసుచలించిపోయికాదు. నెతన్యాహూ వ్యవహారశైలితో ఆగ్రహం చెందినట్టుగా కనిపించినప్పటికీ, ఇజ్రాయెల్‌కు సాయం చేసే విషయంలో తన వైఖరిలో ఏ మార్పూ ఉండబోదని బైడెన్ మరోపక్క తేల్చేశారు కూడా.

దాదాపు 15 లక్షలమంది పాలస్తీనియన్లు ఆశ్రయం పొందుతున్న రఫా నగరంలో క్షేత్రస్థాయి దాడులకు తాను పట్టుబట్టబోతున్నట్టు నెతన్యాహూ చేసిన వ్యాఖ్య బైడెన్‌కు దీటైన సమాధానమే. ఇటువంటి ఆచరణతో రఫాను ఇజ్రాయెల్ దురాక్రమించుకొనే ప్రమాదం ఉన్నదని అంతా భయపడుతున్న తరుణంలో నెతన్యాహూ తన మనసులో మాట చెప్పేశారు. రఫాలోకి చొరబడినపక్షంలో అమెరికా సైనికసాయం నిలిచిపోతుందన్న హెచ్చరికలకు ఆయన ఏ మాత్రం విలువ ఇవ్వలేదని అర్థం. రఫాలోకి కూడా చొరబడి అన్ని లక్షలమంది ప్రాణాలు ప్రమాదంలో పడవేయకండి అని మరో పదిరోజుల్లో యూరోపియన్ కౌన్సిల్‌లో తీర్మానించి, నెతన్యాహూను ఈ దిశగా అడ్డుకొనేందుకు ఈయూ దేశాల అధినేతలంతా సిద్ధపడుతున్న తరుణంలో, రఫాలో కాలూని, శత్రుసంహారాన్ని పూర్తిచేసి, పనిచక్కబెట్టుకుంటానని నెతన్యాహూ ముందే తేల్చేశారు.

రంజాన్ మాసంలోనూ అదేస్థాయిలో జనసంహారం జరుగుతూ, విధ్వంసం కొనసాగుతున్నది కనుక, అమెరికా అధ్యక్షుడు అంతర్గత రాజకీయ ఒత్తిళ్ళకు అనుగుణంగా ఏదో మాట్లాడుతూంటారు. 160 రోజులుగా సాగుతున్న మారణకాండలో 31వేలమంది మరణించినట్టు పాలస్తీనా అధికారులు చెబుతూంటే, వారిలో 13వేలమంది ఉగ్రవాదులున్నారన్నదే తనకు సంబంధించిన విషయమని నెతన్యాహూ అంటున్నారు. ఉగ్రవాదుల ఏరివేత పేరిట ఐదునెలలుగా అది సాగించిన విధ్వంసంతో గాజా పూర్తిగా నేలమట్టమైంది. రహస్యమార్గాలున్నాయన్న పేరిట ఎత్తయిన భవనాలను, ఆయుధాగారాలన్న ఆరోపణతో ఆస్పత్రులనూ కూడా కూల్చివేసిన ఘనుడు నెతన్యాహూ. ఇటీవల అంతర్జాతీయ న్యాయస్థానానికి దక్షిణాఫ్రికా సమర్పించిన వేర్వేరు రకాల ఆధారాలు ఇజ్రాయెల్ అమానుషత్వానికీ, దాష్టీకానికీ నిదర్శనం. ఆహారాన్ని తెస్తున్న ముపె[illegible]క్కుల వెంట పరుగులు తీసిన పాలస్తీనియన్లమీద ఇజ్రాయెల్ సైనికులు కాల్పులు జరిపిన ఇటీవలి ఘటన గాజా ప్రజల తీవ్రదుస్థితికి, యూదు రాజ్య దుర్మార్గానికి అద్దంపడుతుంది. ఆకలితో ఉన్నవారిమీద అమానుషత్వాన్ని చూపిన ఆ ఘటన జాతిహననం కేసులో ఐసీజే చేసిన తీవ్రమైన వ్యాఖ్యలు ఇజ్రాయెల్‌ను ఏ మాత్రం ప్రభావితం చేయలేదనడానికి నిదర్శనం. అంతటి దారుణం జరిగినప్పటికీ అమెరికా తన మిత్రదేశాన్ని వెనకేసుకొస్తున్నట్టుగానే మాట్లాడింది. ప్రశ్నిస్తున్నట్టుగా, నిలదీస్తున్నట్టుగా కనిపిస్తూ, మరోపక్క వెనకేసుకొస్తూ ఇజ్రాయెల్ విషయంలో అమెరికా నిత్యం ఓ అద్భుతమైన నాటకాన్ని కొనసాగిస్తూ ఉంటుంది. గాజామీద దాడులు ఆపాలి, కనీసం రంజాన్ మాసంలోనైనా కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించాలి అని మొన్నీమధ్య బైడెన్ తన దేశప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో నెతన్యాహూకు ఓ విజ్ఞప్తి చేశారు. ఎప్పటిలాగానే ఆయన ఈ మాటలను లక్ష్యపెట్టలేదు, తన మాట విననందుకు అమెరికా అధ్యక్షుడికి ఏ మాత్రం అవమానం కలగడం లేదు, ఆయుధాల సరఫరా ఆపేస్తాను జాగ్రత్త అని కోపంతో ఊగిపోవడం లేదు. యుద్ధం ఆపాలనీ, మానవసాయం అందించాలని భద్రతామండలిలో కొన్ని దేశాలు తీర్మానాలతో ముందుకు వస్తే, వాటిని వీటో చేసి, ఈ యుద్ధాన్ని ఇజ్రాయెల్ చక్కగా, తనకు నచ్చినరీతిలో చేసుకోవడానికి అమెరికా దోహదపడుతోంది. ఆర్థిక, ఆయుధ, నైతిక సాయంతో నెతన్యాహూ ప్రవచిత సంపూర్ణ విజయానికి అండగా నిలుస్తోంది. రఫాపై దాడికి పూనుకుంటే లక్ష్మణరేఖ దాటినట్టేనని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించడం, రఫా దిశగా అడుగులు పడుతున్నాయని నెతన్యాహూ తేల్చేయడాన్ని బట్టి ముగింపులేని ఈ నాటకాన్ని

లెక్క తేల్చుకోవాల్సింది ప్రజలే

ఎన్నికల తేదీలు వెల్లడయ్యేవేళ అంకెల దాడి మొదలయింది. ప్రజల నాడి పట్టుకుని, ఫలితాలను ఊహించగలిగిన గజకర్ణ గోకర్ణులు విజృంభిస్తున్నారు. ఈ ఒపీనియన్ పోల్సూ, సర్వేలూ కుతూహలాలను చల్లార్చడానికి మాత్రమే కాదు, వాతావరణాన్ని వేడెక్కించడానికి, మనసులను మళ్లించడానికి కూడా! గాలి అటు వీస్తున్నదా, ఇటు వీస్తున్నదా అన్న చర్చలలో పడి, అసలు తన ఓటుతోనే గాలులు ఎటైనా వీస్తాయని సాధారణ ఓటర్లు మరచిపోతారు. గాలివాటంలో పడిపోయి, గెలుస్తారని హంగామా జరుగుతున్న పక్షానికే ఓటు వేస్తారు.

అంబానీల టీవీ సిఎన్ఎన్ 18, దేశవ్యాప్త అభిప్రాయసేకరణ చేసింది. బీజేపీ బలం తెలిసిన రాష్ట్రాల్లోనేమో, ఒకటీ అరా తప్ప అన్ని స్థానాలూ ఆ పార్టీ లెక్కలోనే వేస్తున్నారు, ఇండియా కూటమి బలం ఉన్న రాష్ట్రాల్లోనేమో ఎన్డీయేకు ఉదారంగా సీట్లు ఇస్తున్నారు. అటూ ఇటూ చేసి, 370 మరో 30 కలిపి 400 దగ్గర లెక్క తేలుస్తారు. ఈ ఛానెలే ఇట్లా ఉంటే, ఇక రిపబ్లిక్ ఎట్లా ఉంటుందో ఊహించండి. టైమ్స్ నౌ కూడా రెండు తక్కువ 400 దాకా లెక్క లాగించింది. బీజేపీకి ఈ నాలుగొందల పిచ్చి ఎందుకో ఆ పార్టీ ఎంపీ మాజీ మంత్రి అనంత్ కుమార్ హెగ్డే మొన్న చెప్పేశారు. రాజ్యాంగాన్ని మారుస్తారట. పీఠికలోనుంచి సోషలిజాన్ని, లౌకికవాదాన్ని తీసేస్తారట. దేశంలోనుంచి తీసేయగలిగారు కానీ, ఆ పుస్తకంలోనుంచి తీసేయడానికి మాత్రం కావలసిన బలం లేదని బీజేపీ పెద్దలకు బెంగగా ఉన్నది. లోకసభలో ఎట్లాగో భారీ బలం సంపాదించుకున్నా, రాజ్యసభ ఒకటి తలనొప్పిగా ఉంది. కొన్ని రాష్ట్రాలు ఇంకా ప్రతిపక్ష రాష్ట్రాల చేతిలో ఉండడం వల్లనే రాజ్యసభ చేతికి రావడం లేదు. ఇప్పుడు నాలుగొందలు తెచ్చుకుని, రాజ్యసభలో బలమూ తెచ్చుకుని, రాష్ట్రాలలో ఇతరేతర పద్ధతులలో బలగం పెంచుకుని, దేశాన్ని ఇక దున్నేద్దామన్న ఆలోచన వారికి ఉండవచ్చు. రానున్న రోజులు ఎంత భయంకరంగా, జటిలంగా ఉండబోతున్నాయో అన్న భయం కలుగుతున్నది, అదే సమయంలో అతి బలహీన ప్రతిపక్షం, నిస్సహాయ అల్పసంఖ్యాక శ్రేణులు కూడా నిరంకుశత్వాన్ని ఎంతో కొంత ఇబ్బంది పెట్టగలవని తెలిసినప్పుడు, ప్రజాస్వామ్యం మీద ముచ్చటేస్తుంది.

* * * *

ఓట్లు, సీట్ల లెక్కలే కాదు. ఈ దేశానికి వేరే లెక్కలు కూడా ఉన్నాయి. కృత్రిమంగా ఎక్కించిన ద్వేషమూ, బంట్లుగా మారిపోయిన సకల వ్యవస్థలూ మాత్రమే కాదు, ఈ దేశానికి ఆర్థిక సామాజిక జీవనాలు కూడా ఉన్నాయి. వారసత్వం మీద గర్వం లేనివాడు భవిష్యత్తును అందుకోలేడని నరేంద్రమోదీ ఈ మధ్య అన్నారు. కానీ, తలదించుకోవలసి వచ్చే పరిస్థితుల మధ్య మనుగడే అసాధ్యం అవుతుంది.

అంతర్జాతీయ మతస్వేచ్ఛల అమెరికా కమిషన్ (యుఎసిఐఆర్ఎఫ్) మతమైనారిటీల మీద సరిహద్దులకు ఆవల కూడా గురిపెడుతున్న భారత్ వైఖరిపై తమకు ప్రత్యేకంగా ఆందోళన ఉన్నదని ఈ మధ్యే చెప్పింది. స్వీడన్‌కు చెందిన ప్రజాస్వామ్య నాణ్యతా పరిశీలనా సంస్థ, వి-డెమ్ ప్రకారం భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నది. మొత్తం 202 దేశాలలో, టాంజానియా, మెక్సికో, బొలీవియా వంటి దేశాలకు దిగువన, నైజెర్, ఐవరీ కోస్ట్ దేశాల మధ్య నూటానాలుగో ర్యాంకులో ఉన్నది. ఆ సంస్థ దృష్టిలో భారత్ స్థాయి 2018లోనే పడిపోయింది. ఎన్నికల పద్ధతిలో నడిచే నియంతృత్వం అని భారత్‌ను వాళ్లు వర్గీకరించారు.



పొరపాటు సమాచారం, దురుద్దేశ్యంతో కూడిన సమాచారం భారతదేశానికి దాపురించిన అతి పెద్ద ప్రమాదాలని 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' '2025 గ్లోబల్ రిస్క్ రిపోర్టు' హెచ్చరించింది. ఎన్నికల వేళ ఈ ముప్పు మరింత అధికమని చెప్పింది. 2019 ఎన్నికల సందర్భంగాను, ఆ తరువాత వచ్చిన కొవిడ్ మహమ్మారి సమయంలోను వివిధ పక్షాలు సామాజిక మాధ్యమాలను ఎట్లా ఆయుధాలుగా సంధించిందీ, భయాందోళనలను పెంచి హింసకు కారణమయిందీ ఆ నివేదిక గుర్తు చేసింది. అసత్య, అవాస్తవ సమాచార వ్యాప్తి ఎన్నికల ప్రక్రియలను తీవ్రంగా అస్థిరపరచి కొత్తగా ఎన్నికయ్యే ప్రభుత్వాల న్యాయబద్ధతను ప్రభావితం చేసి హింసకు కారణమవుతుందని కూడా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నివేదిక హెచ్చరించింది.

కనీస ఆహారం కూడా అందుబాటులో లేని శిశువుల మీద ఈ మధ్య ఒక అధ్యయనం జరిగింది. 92 దేశాల్లో పరిశీలన జరిగిన సమయానికి ఆరు నుంచి 23 నెలల మధ్య వయస్సున్న కోటీ నలభై లక్షల మంది బిడ్డలు, అప్పటికి 24 గంటల ముందు నుంచి పశువుల పాలు కానీ, పొడిపాలుకానీ, ఘన, అర్థ ఘన ఆహారం కానీ తీసుకోలేదని తేలింది. ఈ నిరాహార శిశువులలో దాదాపు సగం మంది, 67 లక్షల మంది, భారతదేశానికి చెందినవారే. ఐదవ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, నిరాహార శిశువుల సంఖ్య 2016 నుంచి 2021 మధ్య 17.2 నుంచి 17.8 శాతానికి పెరిగింది.



▪ కె. శ్రీనివాస్

సందర్భం

ఇది ఇట్లా ఉండా, మరో వైపున గ్రామీణ రంగంలో కూడా ప్రాసెస్డ్ ఆహారం వ్యాపారం పెరిగిందట. ధాన్య ఆహారం, కూరగాయలు వంటి వాటి మీద ఖర్చు తగ్గించి, పానీయాల మీద, ప్యాకింగ్ తినుబండారాల మీద ఖర్చు చేస్తున్నారట. పట్టణ ప్రాంతాలలో కూడా ఇదే ధోరణి. అయితే, గతంలో గ్రామాలలో మొత్తం ఖర్చులో తిండి ఖర్చు 50 శాతం పైనే ఉండేది. ఇప్పుడది 46 శాతానికి వచ్చింది. మిగిలినవి రవాణాకు ఇతర అవసరాలకు ఖర్చు చేస్తున్నారట. 2022---, 23లో గ్రామీణుల నెలసరి వినియోగ ఖర్చు 3773 రూపాయలు, అయితే, పట్టణ నివాసి ఖర్చు 6459 అట. పదేళ్ల కిందటితో పోలిస్తే, ఈ ఖర్చు సామర్థ్యం రెట్టింపు అయినట్టుంది. అదానీ, అంబానీల సామర్థ్యం ఎంత పెరిగి ఉంటుందో తెలియదు. ఆహారంలో కాదు కానీ, పెళ్లి ఖర్చులలో పెరిగిన సామర్థ్యాలను లెక్కవేయాలి.

అభివృద్ధి యుగంలోని నూతన చిరుద్యోగులలో క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ సహాయకులు ఎక్కువ. ఈ రెండు రకాల వృత్తులలో స్త్రీల సంఖ్య దాదాపు శూన్యం. ఎస్‌సి ఎస్‌టి క్యాబ్ డ్రైవర్లలో 63 శాతం మంది రోజుకు పదహారు గంటలు పనిచేస్తారు. ఇతర కులాల్లో పదహారు శాతం మంది మాత్రమే అన్ని గంటలు పనిచేస్తారు. నూటికి నలభైముగ్గురు క్యాబ్ డ్రైవర్ల ఆదాయం నెలకు పదిహేనువేలే. 34 శాతం మంది డెలివరీ బాయ్స్ ఆదాయం నెలకు పదివేలే. సుమారు 45 శాతం మంది వారాంతపు సెలవే తీసుకోరు. 99 శాతం మంది డ్రైవర్లకు కాళ్ల నొప్పులో, నడుం నొప్పులో ఉన్నాయి. పని ఒత్తిడి, మానసిక కుంగుబాటు దాదాపు అందరినీ బాధిస్తున్నాయి.

* * * *

ఇప్సోస్ ఇండియా బస్ అనే సంస్థ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆమోదనీయతను గణించే సర్వే ఒకటి చేసింది. 2200 మంది శ్రేణుల వారీగా ఎంపికచేసిన అభిప్రాయదాతల నుంచి శాస్త్రీయంగా ఈ సర్వే చేస్తారట. వీరి గత నెల అంచనా ప్రకారం, ఇప్పుడు నూటికి 75 శాతం ఆమోదనీయత నరేంద్రమోదీకి ఉన్నది. పోయిన ఏడాది సెప్టెంబర్‌లో 65 శాతంగా ఉన్నది, ఈ ఫిబ్రవరికి పదిశాతం పెరిగిందట. మధ్యలో ఏమి జరిగిందో అందరికీ తెలిసిందే. అయితే, ఈ సర్వే ప్రకారం ఉత్తరాదిలో 92 శాతం దాకా ఉన్న ఆమోదం, దక్షిణాదిలో 35 శాతమే ఉన్నదట. రంగాల వారీగా చూస్తే విద్య, ఆరోగ్యాలకు అధిక రేటింగ్ దొరికితే, పేదరికం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, అవినీతి వంటి రంగాలలో సగం కంటె తక్కువే మార్కులు పడ్డాయట.

ఎప్పుడూ ప్రభుత్వాల గురించి మాత్రమే లెక్కలు తీస్తే ఎట్లా? ఈ పాలనలు మనుషుల్ని ఎట్లా తయారు చేస్తున్నాయో తెలుసుకోవడం కూడా అవసరం. సుప్రసిద్ధ ప్యూ రిసర్చ్ సెంటర్ వాళ్లు, తాజాగా చేసిన ఒక అధ్యయనంలో, భారత ప్రజలు మూడింట రెండు వంతుల మంది సైనిక పాలన గానీ, నిరంకుశ పాలన గానీ కోరుకుంటున్నారట. కోర్టులూ చట్టాలూ చట్టసభలూ గొడవ లేకుండా దృఢమైన నాయకుడు దేశాన్ని పాలించాలనే కోరిక 2017కు, 2023కు మధ్య 12 శాతం పెరిగిందట. నరేంద్రమోదీ పాలకుడుగా ఉండగా కూడా ఆ కోరిక పెరుగుతోందంటే, అంతకు మించిన నాయకుడు కావాలనా? లేక, ఈ నాయకుడే మరింత ఉక్కు పాలన అందించాలనా? ఇండోనేషియాలో కూడా ఇదే గోలట. సైనికపాలన కావాలని వాళ్లు ఉవ్విళ్లూరుతున్నారట. వాళ్ల తరువాత మనమే. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని 2017లో భారత్‌లో నూటికి 44 మంది ఇష్టపడితే, ఇప్పుడు వారి సంఖ్య 36 శాతానికి పడిపోయిందట.

కోర్టులూ చట్టాలూ చట్టసభలూ గొడవ లేకుండా దృఢమైన నాయకుడు దేశాన్ని పాలించాలనే కోరిక 2017కు, 2023కు మధ్య 12 శాతం పెరిగిందని ప్యూ రిసర్చ్ సెంటర్ వాళ్లు, తాజాగా చేసిన ఒక అధ్యయనం వెల్లడించింది. నరేంద్రమోదీ పాలకుడుగా ఉండగా కూడా ఆ కోరిక పెరుగుతోందంటే, అంతకు మించిన నాయకుడు కావాలనా? లేక, ఈ నాయకుడే మరింత ఉక్కు పాలన అందించాలనా?

* * * *

గణాంకాలు అసంఖ్యాకం. ఏ లెక్కలు ఏ సత్యాన్ని చెబుతాయో గుర్తించడం అవసరం. ఏ లెక్కలు నిజమో ఏవి అబద్ధమో తెలుసుకోవడమూ అవసరమే. ప్రపంచ ప్రజల మీదకు ముంచుకు వచ్చే ప్రమాదాలేమిటి అని 'వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్' '2025 గ్లోబల్ రిస్క్ రిపోర్టు'ను రూపొందించింది. 34 రకాల ఆర్థిక, పర్యావరణ, భౌగోళిక రాజకీయ, సామాజిక, సాంకేతిక ప్రమాదావకాశాలను ఆధారం చేసుకుని, వచ్చే రెండేళ్ల కాలంలో ఆయా దేశాలు ఎట్లా ఉండబోతాయో ఆ నివేదిక మదింపు వేసింది. పొరపాటు సమాచారం, దురుద్దేశ్యంతో కూడిన సమాచారం భారతదేశానికి దాపురించిన అతి పెద్ద ప్రమాదాలని ఆ నివేదిక హెచ్చరించింది. ఎన్నికల వేళ ఈ ముప్పు మరింత అధికమని చెప్పింది. 2019 ఎన్నికల సందర్భంగాను, ఆ తరువాత వచ్చిన కొవిడ్ మహమ్మారి సమయంలోను వివిధ పక్షాలు సామాజిక మాధ్యమాలను ఎట్లా ఆయుధాలుగా సంధించిందీ, భయాందోళనలను పెంచి హింసకు కారణమయిందీ ఆ నివేదిక గుర్తు చేసింది. అసత్య, అవాస్తవ సమాచార వ్యాప్తి ఎన్నికల ప్రక్రియలను తీవ్రంగా అస్థిరపరచి కొత్తగా ఎన్నికయ్యే ప్రభుత్వాల న్యాయబద్ధతను ప్రభావితం చేసి హింసకు కారణమవుతుందని కూడా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నివేదిక హెచ్చరించింది.

బహుజన అధికార కేతనం కాన్షీరామ్

భారతదేశంలో కులం పేరుతో అణగదొక్కబడిన ఎనభయ్యైదు శాతం మెజారిటీలను బహుజనులుగా సంఘటితం చేసి, రాజ్యాధికారం తీసుకురావడానికి మాన్యశ్రీ కాన్షీరామ్ పూనుకున్నారు. అతి తక్కువ జనాభా సంఖ్యతో పదిహేను శాతంగా ఉన్న హిందూ ఆధిపత్య కులాలను 'రూలింగ్ మైనారిటీలు'గా కాన్షీరామ్ గుర్తించారు. వీరి రాజకీయ దోపిడీని నివారించడానికి 'ఓట్లు మావి – సీట్లు మీవా? చెల్లదు ఇకపై చెల్లదు!' అని కాన్షీరామ్ చేసిన నినాదం దేశమంతా మార్మోగింది. అణగారిన కులాల వారికి కులం పునాదిగా జనాభా దామాషా ప్రకారం అధికారంలో భాగస్వామ్యం కల్పించడానికి జీవిత కాలం శ్రమించిన బహుజన విప్లవ నాయకుడు కాన్షీరామ్. షెడ్యూల్ కులాల వారు స్వతంత్ర రాజకీయాలు చేసి, ఓబీసీలు మత మైనారిటీలతో ఐక్య సంఘటన నిర్మించి ఎలా అధికారంలోకి రావచ్చునో కాన్షీరామ్ నిరూపించారు.

ఏ కమ్యూనిటీకి అధికారంలో భాగస్వామ్యం ఉండదో, ఆ కమ్యూనిటీ అంతరించి పోతున్నట్టేనని కాన్షీరామ్ అన్నారు. తాత్కాలిక సామాజిక న్యాయం వద్దనీ, దాని స్థానంలో మొత్తం సామాజిక, ఆర్థిక, రాజకీయ పరివర్తన కావాలని అన్నారు. అధికారమే విజయానికి ముఖ్య తాళం చెవి అన్నారు. బహుజనులు అధికారంలోకి రావాలంటే రాజకీయ ప్రజా ఉద్యమం అవసరం అని గుర్తించారు. ఆ ఉద్యమం ఓట్లను సంఘటితం చేసేదిగా, ఓట్లని సీట్లుగా మార్చేదిగా, సీట్లు రాష్ట్రాల్లో అధికారాన్ని స్థాపించేవిగా, అంతిమంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చే గురుతర రాజకీయ లక్ష్యం బహుజనులదని కాన్షీరామ్ ప్రకటించారు.

కులం ఉన్నంత వరకు దానిని అణగారిన కులాల వారి ప్రయోజనాల కోసం వాడాలి. అందుకు ఆటంకం ఏర్పడితే కుల నిర్మూలన కోసం పోరాడుదామని కాన్షీరామ్ పిలుపునిచ్చారు. బ్రాహ్మణవాదం విజయవంతం అవుతున్నంత కాలం ఇతర వాదాలు ఏవీ విజయవంతం కాలేవని, దేశంలో ప్రాథమికమైన, నిర్మాణాత్మకమైన సామాజిక మార్పు బహుజనులకు ఎంతో అవసరం అని కాన్షీరామ్ అభిప్రాయం. 'వ్యవస్థ తలుపుల దగ్గర నిలబడి న్యాయం అడగడానికి మనం ఎంతో కాలం నుంచి తడుతూనే ఉన్నాం. కానీ, న్యాయం పొందలేకపోయాం. ఇప్పుడు తలుపులు బద్దలు కొట్టడానికి సమయం వచ్చింది' అని కాన్షీరామ్ బహుజనులకు పిలుపునిచ్చారు.

దేశంలో బహుజనులకు రాజ్యాధికారం సాధించాలంటే జనరంజకమైన పద్ధతుల్లో ప్రజల్ని సమీకరించాల్సిన అవసరం ఉందని కాన్షీరామ్ గుర్తించారు. అందుకోసం తాను చేస్తున్న ఉద్యోగాన్ని వదిలేసి, బ్యాక్‌వర్డ్ అండ్ మైనార్టీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (బాంసెఫ్)ని కాన్షీరామ్ 1978లో స్థాపించారు. అలాగే, దళిత్ సోషిత్ సమాజ్ సంఘర్ష సమితి (డిఎస్–4)ని 1981లో కాన్షీరామ్ స్థాపించారు. తన అనుయాయులతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)ని 1984లో కాన్షీరామ్ స్థాపించారు. కొంతమంది అనుచరులతో, కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలో నలభై రోజుల పాటు మూడు వేల కిలోమీటర్ల సైకిల్ యాత్రను కాన్షీరామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ కొన్ని నినాదాలు సృష్టించారు అవి: 'కులాన్ని నిర్మూలిద్దాం – బహుజన సమాజాన్ని స్థాపిద్దాం', 'స్వతంత్ర భారతదేశంలో బహుజనులు ఎందుకు బానిసత్వంలో ఉన్నారు?', 'మండల కమిషన్‌ని అమలు చెయ్యి – లేకుంటే గద్దె దిగిపో!', 'ఏ భూమి ప్రభుత్వానిదో – ఆ భూమి బహుజనులది!', 'ఎవరిది ఎంత జనాభాయో – వారిది అంత భాగస్వామ్యం', 'పార్లమెంటుకు నడు – నీ కాళ్ళ మీదే నిలబడు', 'ఓట్లు మావి సీట్లు మీవా? చెల్లదు! ఇకపై చెల్లదు!', 'తిలక్, తరాజ్, తల్వార్‌లను తరిమికొట్టండి!', 'అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులారా! పే బ్యాక్ టు ది సొసైటీ', 'బహుజనుల అంతిమ లక్ష్యం – ఈ దేశాన్ని పరిపాలించడం!', 'బహుజనుల విజయానికి ముఖ్యమైన తాళం చెవి – రాజ్యాధికారం' మొదలగు నినాదాలను, రాజకీయ జాతీయాలను, కొత్త రాజకీయ భాషను కాన్షీరామ్ బహుజన రాజకీయాలకు నేర్పించారు.



రాజకీయాల్లో కాన్షీరామ్ సృష్టించిన నినాదాలు, లేవనెత్తిన ప్రశ్నలు, వాడిన భాష, తాత్విక దృష్టి, బహుజనుల రాజకీయ వ్యాకరణం అయింది. బహుజనుల రాజకీయ కార్యకమం అయింది. ఇది ఎప్పటికప్పుడు రాజకీయ సైరన్ అయ్యి, బహుజనుల గుండెల్లో మోగుతూనే ఉంటుంది.

వర్తమాన భారతదేశ రాజకీయ పర్యావరణంలో బహుజనుల పొలిటికల్ విజన్, పొలిటికల్ ప్రోగ్రామ్‌పై కాన్షీరామ్ చెరగని ముద్ర వేశారు. భారతదేశ కుల సమాజంలో ఇప్పటి రాజకీయాలకు తగినట్లుగా అధికారంలో కమ్యూనిటీ భాగస్వామ్యం పునాదిగా ఉండే రాజకీయ కార్యక్రమాన్ని, ఒక సరికొత్త రాజకీయ వ్యాకరణాన్ని, వ్యూహాన్ని దేశ రాజకీయాల్లో కాన్షీరామ్ ప్రవేశపెట్టారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో 1995లో మొదటిసారి, 1997 జూన్ మూడవ తేదీన రెండోసారి, 2007 మార్చి ఇరవైన మూడోసారి, బీఎస్పీ నాయకురాలు, చర్మకార సామాజిక వర్గానికి చెందిన మహిళ, బహెన్ జీ కుమారి మాయావతి మూడుసార్లు ముఖ్యమంత్రి అయి చరిత్ర సృష్టించారు. ఈ నేపథ్య సృష్టికర్త కాన్షీరామ్. 1999లో బీఎస్పీకి 14 మంది ఎంపీలు పార్లమెంట్‌లో ఉండేవారు. అలాగే, కాన్షీరామ్ 1991 నుంచి 96 వరకూ ఇటావా పార్లమెంట్ నియోజకవర్గం నుంచి, 1996 నుంచి 98 వరకూ హోషియార్‌పూర్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. బహుజనుల స్వయం గౌరవం, సమానత్వం, విముక్తి, కుల నిర్మూలన కోసం, అత్యాచారాలు అంటరానితనాలకు ప్రతిఘటన మొదలగు లక్ష్యాల సాధన కోసం భారతీయ కిసాన్ మజ్దూర్ ఆందోళన్, సఫాయీ మజ్దూర్ ఆందోళన్, చేతివృత్తిదారుల ఆందోళన్, శరణార్థుల ఆందోళన్, భాగస్వామ్య హక్కుల (భాగీదారి) ఆందోళన్‌లను కాన్షీరామ్ దేశవ్యాప్తంగా నిర్వహించారు. 'ఎనిమిది శాతం ఓట్లను పొందిన చోట, ఏ పార్టీ అయినా సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోలేక, మనపై ఆధారపడే పరిస్థితులను సృష్టించాలి. ఇరవై శాతం ఓట్లను సాధించుకున్నకాడ, మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలి' అనే స్పష్టమైన ఎరుకతో కాన్షీరామ్ రాజకీయ పావులను కదిపేవారు. మనువాద మనీ, మాఫియా, మీడియాలను ఎదుర్కొనే విధంగా కాన్షీరామ్ బహుజనులను తయారు చేశారు.

అంబేడ్కర్ అనంతరం, అంబేడ్కర్ రాజకీయ కార్యక్రమాన్ని సృజనాత్మకంగా ముందుకు తీసుకుపోయిన గొప్ప నాయకుడు కాన్షీరామ్. అంబేడ్కర్ బాట చూపించగా, కాన్షీరామ్ నడిచి చూపించారు. బహుజన రాజకీయ కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో ప్రారంభించి రాజకీయ పార్టీగా సంఘటితం చేసి, పటిష్టపరిచిన ఘనత కాన్షీరామ్ గారిది. అప్రెస్డ్ ఇండియన్ పత్రిక, బహుజన నాయక్, బహుజన సంఘటన పత్రికలను కాన్షీరామ్ స్థాపించి, సంపాదకునిగా వాటిని నడిపించారు. అలాగే, 'చెంచా యుగం' అనే గ్రంథాన్ని కాన్షీరామ్ రాశారు. డాక్టర్ అంబేడ్కర్ – గాంధీల మధ్య 1932 సెప్టెంబర్ 24న పూనా ఒడంబడిక జరిగింది. ఈ ఒప్పందం ద్వారా దళితులు, రాజకీయ అధికార స్వయం ప్రతిపత్తిని కోల్పోయారు. గాంధీ ఆధిపత్య కులాల రాజకీయాలకు ప్రతినిధిగా, ఈ సాంఘిక అన్యాయానికి వొడిగట్టారు. ఈ ఒప్పందం ద్వారా, దళితులు రాజకీయ బానిసత్వ చట్రంలో ఎలా నెట్టివేయబడినారో ఈ గ్రంథంలో కాన్షీరామ్ వివరంగా విశ్లేషించారు. 1934 మార్చి 15వ తేదీన పంజాబ్ రాష్ట్రం రోపార్ జిల్లా ఖవాస్‌పూర్ గ్రామంలో కాన్షీరామ్ జన్మించారు. 2006 అక్టోబర్ 9న తన డెబె[illegible] రెండో ఏట తీవ్ర అనారోగ్యంతో, కాన్షీరామ్ తనువు చాలించారు. రాజకీయాల్లో కాన్షీరామ్ సృష్టించిన నినాదాలు, లేవనెత్తిన ప్రశ్నలు, వాడిన భాష, తాత్విక దృష్టి, బహుజనుల రాజకీయ వ్యాకరణం అయింది. బహుజనుల రాజకీయ కార్యకమం అయింది. ఇది ఎప్పటికప్పుడు రాజకీయ సైరన్ అయ్యి, బహుజనుల గుండెల్లో మోగుతూనే ఉంటుంది.

▪ కృపాకర్ మాదిగ

(మార్చి 15 కాన్షీరామ్ 90వ జయంతి)

మన రైతుకు ఇంకా దక్కని 'మోదీ గ్యారంటీ'

గత నెల రోజులుగా పొద్దున లేస్తే టీవీలు, రేడియోల నిండా 'మోదీ గ్యారంటీ' అనే మాట హోరెత్తుతోంది. వేల కోట్ల రూపాయల ప్రజల సొమ్మును ఖర్చుపెట్టి అధికారికంగా ప్రచారం చేసుకుంటున్న మోదీ ప్రభుత్వం, తాను ప్రజలకు ఇచ్చి అమలు చేయని హామీల విషయంలో మాత్రం మౌనంగా ఉంటున్నది. గత పదేళ్లుగా అమలు కాని మోదీ ఇచ్చిన హామీల్లో భారత రైతులకు కనీస మద్దతు ధరల విషయంలో ఇచ్చిన హామీ కూడా ఒకటి. ఈ హామీ అమలు చేయకపోవడం వల్ల ఒక్క తెలంగాణ రాష్ట్ర రైతులే గత తొమ్మిదేళ్లలో 2 లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారు. దీనిని బట్టి కేంద్రంలో గత పదేళ్ళ మోడీ పాలనలో ఆంధ్రప్రదేశ్‌తో సహా, మొత్తం భారత రైతులు ఎన్ని లక్షల కోట్లు నష్టపోయారో అర్థం చేసుకోవచ్చు.

ఇదేదో మోదీ ప్రభుత్వంపై బురదజల్లడానికి గాలికి మాట్లాడుతున్న మాట కాదు. CACP ప్రతి ఏటా విడుదల చేసే పంట సాగు ఖర్చుల, ధరల నివేదికలు, తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2021 రాష్ట్ర గణాంక నివేదిక, వ్యవసాయ ప్రణాళికలు, పంటల విస్తీర్ణానికి సంబంధించి వారాంతపు నివేదికలు, తెలంగాణ ఓపెన్ డాటా వెబ్‌సైట్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ నివేదికల ఆధారంగా రైతు స్వరాజ్య వేదిక చేసిన విశ్లేషణ.

గత 29 ఏళ్లలో దేశవ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇదే కాలంలో తెలంగాణ రాష్ట్రం పరిధిలో 30వేల మంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీసం 25వేల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. రెండు రాష్ట్రాలలోనూ 90శాతం గ్రామీణ కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, పొట్ట చేత పట్టుకుని వలస వస్తున్న గ్రామీణ ప్రజలతో పట్టణాలు, నగరాలు కిక్కిరిసిపోవడం, నగరపు చౌరస్తాలలో అడ్డాల మీద లక్షల మంది ఉపాధి కోసం ఎదురు చూస్తూ నిల్చోవడం, కనీస సౌకర్యాలు, హక్కులు లేని పట్టణ బస్తీలలో ఇబ్బందులు పడడం – ఇవన్నీ చూస్తున్న, వార్తలుగా వింటున్న ఇతర రంగాల ప్రజలకు అసలేం జరుగుతుందో అర్థం కావడం లేదు. గ్రామీణ పంటల ఉత్పత్తికి, రైతు, కూలీల జీవితాలకు దూరం జరిగిపోయిన వ్యవసాయేతరులు అర్థం చేసుకోవలసిన కొన్ని విషయాలున్నాయి.

జీవనోపాధి కోసం ఏదైనా పనిని ఎంచుకున్న ఏ రంగం వారైనా పనికి తగ్గ ఫలితం అందాలని కోరుకుంటారు. పరిశ్రమల యజమానులు అన్ని ఖర్చులను లెక్కించి ఉత్పత్తి చేసిన సరుకుల ధరలు నిర్ణయించి మార్కెట్‌కు సరఫరా చేస్తారు. వ్యాపారులు కూడా తాము పెట్టిన పెట్టుబడిపై లాభం రావాలని కోరుకుంటారు. కానీ రైతులు పండించే పంటలకు, ఇతర గ్రామీణ ప్రజలు అందించే కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు, మాంసం, చేపలు లాంటి ఉత్పత్తులకు, ఆదివాసీలు సేకరించే అటవీ ఉత్పత్తులకు మాత్రం లాభం రాకపోగా, నష్టపోతున్న స్థితి ఉంది. గ్రామీణ ప్రజలు అసంఘటితంగా ఉండడం, ఉమ్మడిగా బేరమాడే శక్తి లేకపోవడం ఇందుకు కొంత కారణమయినా, రాజ్యాంగ పరంగా బాధ్యత ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న తప్పుడు విధానాలు వ్యవసాయ కుటుంబాల ఈ దుస్థితికి ప్రధాన కారణం.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులు, ఆదివాసీలు, ఇతర గ్రామీణ ప్రజలు ఉద్యమాలు చేసినప్పుడల్లా రైతుల కళ్ళు తుడవడానికి ప్రభుత్వాలు కొన్ని కమిషన్‌లు నియమించాయి. కొన్ని హామీలు ఇచ్చాయి. కానీ ఆ హామీలను అమలు చేయకుండా వదిలేశాయి. అలా వదిలేసిన వాటిలో వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అత్యంత ముఖ్యమైనవి. వ్యవసాయ కుటుంబాల సంక్షోభాన్ని లోతుగా అధ్యయనం చేసిన ఈ కమిషన్ 2006లో ఇచ్చిన నివేదికలో అనేక అంశాలు ఉన్నా, రైతులు పండించే పంటల సమగ్ర ఉత్పత్తి ఖర్చులకు 50శాతం లాభం కలిపి కనీస మద్దతు ధరలను ప్రకటించాలనే సూత్రం ఆధారంగా చేసిన సిఫారసు మాత్రమే మొత్తం రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చింది.

స్వామినాథన్ కమిషన్ సిఫారసును వెంటనే అమలు చేయాలని 2012లో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ అప్పటి యూపీఏ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చాడు. బీజేపీ పార్టీ అధికారంలోకి వస్తే ఈ సిఫారసును అమలు చేస్తామని కూడా 2014 ఎన్నికల సందర్భంగా ఆ పార్టీ హామీ ఇచ్చింది. కానీ మోదీ ప్రభుత్వం ఈ సిఫారసును అమలు చేయకపోవడం వల్ల గత పదేళ్లుగా రైతులు లక్షల కోట్ల రూపాయలు నష్టపోతూనే ఉన్నారు.

పంటలకు కనీస మద్దతు ధర కోరుతూ సాగుతున్న ఈ పోరాటం కొందరు అపోహ పడుతున్నట్లుగా కేవలం పంజాబ్, హర్యానా రాష్ట్ర పెద్ద రైతులు చేస్తున్న పోరాటం కాదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా కోట్లామంది భారత సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతులు ఉమ్మడిగా సాగిస్తున్న పోరాటం. రైతులు అడుగుతున్నది గొంతెమ్మ కోరిక కానే కాదు. 2014లో మోదీ ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేయడమే లక్ష్యంగా ఈ ఉద్యమం సాగుతున్నది.



తెలంగాణ రైతులకు జరుగుతున్న నష్టాన్ని లోతుగా పరిశీలిస్తే రైతులు ఎదుర్కుంటున్న సమస్య తీవ్రత అర్థమవుతుంది. 2023–24 సంవత్సరానికి CACP అంచనా వేసిన క్వింటాలు ధాన్యం సమగ్ర ఉత్పత్తి ఖర్చు రూ.1911 కాగా, స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం క్వింటాలు కనీస మద్దతు ధర రూ.2867గా ప్రకటించాలి. కానీ గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి తప్పుడు పద్ధతుల్లో లెక్కించి, క్వింటాలు ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర కేవలం రూ.2203 మాత్రమే. ఫలితంగా రాష్ట్ర రైతులు ప్రతి క్వింటాలుపై రూ.664, ఎకరానికి రూ.15,818 నష్టపోయారు. పత్తి క్వింటాలుకు సమగ్ర ఉత్పత్తి ఖర్చు రూ.5786 కాగా సిఫారసు ప్రకారం ప్రకటించాల్సిన ధర రూ.8679. కానీ కేవలం క్వింటాలుకు రూ.7020 మాత్రమే ప్రకటించడం వల్ల రైతులు క్వింటాలుకు రూ.1659, ఎకరానికి రూ.14,135 నష్టపోయారు. ఇదే విధంగా మినుములో క్వింటాలుకు రూ.2409, పెసరలో రూ.2269, వేరు శనగలో రూ.1648, సోయాబీన్‌లో రూ.1429, పొద్దు తిరుగుడులో రూ.2180, మొక్కజొన్నలో రూ.606, జొన్నలో రూ.1025, కందిలో రూ.1990 నష్టపోయారు.

2022–23లో స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం కనీస మద్దతు ధరలు ప్రకటించకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్ వరి రైతులు కూడా ప్రతి క్వింటాలుకూ రూ.648 నష్టపోయారు. ఆ రాష్ట్రంలో పండిన కోటీ 26 లక్షల టన్నులకు గాను ఒక్క సంవత్సరమే రైతులకు రూ.8,178 కోట్ల నష్టం వాటిల్లింది. గత పదేళ్లుగా ఇలాగే జరుగుతూ రావడం వల్ల, వివిధ పంటలు పండించే రైతులు కూడా వేల కోట్ల నష్టం చవిచూస్తున్నారు.


ఉత్పత్తి ఖర్చుల లెక్కింపులో CACP అనుసరిస్తున్న పద్ధతి చాలా అన్యాయంగా ఉంది. రైతులు పెడుతున్న అనేక ఖర్చులను లెక్కలోకి తీసుకోవడం లేదు. లేదా అతి తక్కువ తీసుకుంటున్నారు. ఈ విషయంపై 2013లో ఇచ్చిన రమేష్ చంద్ కమిటీ రిపోర్టును కూడా CACP, కేంద్ర ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. పైగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ అవుతున్నా, కేవలం ఖర్చుల జాతీయ సగటు ఆధారంగా కనీస మద్దతు ధరలను ప్రకటిస్తున్న కారణంగా, మన తెలుగు రాష్ట్రాల రైతులకు మరింత ఎక్కువ నష్టం వాటిల్లుతున్నది. మోదీ ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం వల్ల 2014 నుంచి 2024 వరకూ ప్రతి సంవత్సరం ఈ రెండు రాష్ట్రాల రైతులు వేల కోట్లు నష్ట పోతున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రైతు కుటుంబాల సగటు ఆదాయం నెలకు రూ.10,000 మించకపోవడానికి ఇదే ముఖ్య కారణం.

మార్కెట్‌కి తెచ్చిన పంటకి ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా ఎక్కువ శాతం రైతులకు అందడం లేదని రైతు స్వరాజ్య వేదిక అధ్యయనంలో తేలింది. 2021–22లో తెలంగాణ మార్కెట్ యార్డులకు వచ్చిన జొన్నలో 88.64 శాతానికి, 2022–23లో 83.32 శాతానికి కనీస మద్దతు ధర అందలేదు. 2020–21లో మార్కెట్‌కు వచ్చిన మొక్క జొన్నలో 88.64 శాతానికి, 2021–22లో 50.98 శాతానికి కనీస మద్దతు ధర అందలేదు. కందులకు 2020–21లో 51.09 శాతానికి, 2021–22లో 58.29 శాతానికి, పెసరకు 2020–21లో 99.03 శాతానికి, 2021–22లో 99.57 శాతానికి, 2022–23లో 97.74 శాతానికి కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలు అందాయి. మినుములో 2021–22లో 54.45 శాతానికి, 2022–23లో 52.61 శాతానికి, 2020–21లో పత్తికి 94.45 శాతానికి, వరి ధాన్యంలో 2020–21లో 91.20శాతానికి, 2021–22లో 74.78శాతానికి, 2022–23లో 59.64 శాతానికి కనీస మద్దతు ధరలు అందలేదు.

కారణం స్పష్టమే. కేంద్ర ప్రకటిస్తున్న కనీస మద్దతు ధరలకు ఇప్పటి వరకూ చట్టబద్ధత లేదు. అందువల్ల ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి కనీస మద్దతు ధరలతో పంటలను కొనడం లేదు. పై రెండు కారణాల రీత్యా, రైతులు స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధరలు ప్రకటించాలని, ప్రకటించిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని గట్టిగా కోరుతున్నారు. మార్చి 14న ఛలో డిల్లీకి మరోసారి పిలుపు ఇచ్చారు. ఈ రోజు రామ్ లీలా మైదానంలో మహా పంచాయత్ నిర్వహించాలని తలపెట్టారు. దేశవ్యాప్తంగా ఇదే రోజు రాష్ట్ర రాజధానులలో, జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని పిలుపు ఇచ్చారు.

పంటలకు కనీస మద్దతు ధర కోరుతూ సాగుతున్న ఈ పోరాటం కొందరు అపోహ పడుతున్నట్లుగా కేవలం పంజాబ్, హర్యానా రాష్ట్ర పెద్ద రైతులు చేస్తున్న పోరాటం కాదు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సహా కోట్లామంది భారత సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతులు ఉమ్మడిగా సాగిస్తున్న పోరాటం. రైతులు అడుగుతున్నది గొంతెమ్మ కోరిక కానే కాదు. 2014లో మోదీ ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తు చేయడమే లక్ష్యంగా ఈ ఉద్యమం సాగుతున్నది. అందుకే వ్యవసాయ కుటుంబాల సంక్షేమం కోసం జరుగుతున్న ఈ రైతు ఉద్యమానికి ప్రజలంతా సంఘీభావం ప్రకటించాలి.

• కన్నెగంటి రవి
• రాజగోపాల్
రైతు స్వరాజ్య వేదిక





సర్వే నంబర్ 151లో కబ్జాకు గురైన స్థలం

ఖాళీగా ఉంటే కబ్జా..!

- ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు
- పట్టించుకోని అధికారులు
- షేక్‌పేట్, సైదాబాద్ మండలాల్లో ఆక్రమణలు అధికం

నగరంలోని ప్రభుత్వస్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. కబ్జాదారులు పాగా వేసేస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కోట్లాది రూపాయల స్థలాలను కొల్లగొడుతున్నారు. కళ్లెదుటే నిత్యం ఆక్రమణల పర్వం పెద్దఎత్తున కొనసాగుతున్నప్పటికీ, స్థానిక రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండడం విడ్డూరం.

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల పరిధిలో 292.04 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఇందులో అత్యధికంగా షేక్‌పేట్ మండలంలో 7,37,309.29 చదరపు గజాల స్థలం ఉంది. గోల్కొండలో 1,30,088 గజాలు, మారేడ్‌పల్లిలో 87,986, ఖైరతాబాద్‌లో 45,949.02, బహదూర్‌పురాలో 31,368, బండ్లగూడలో 29,885.77, అంబర్‌పేట్‌లో 22,250.41, ముషీరాబాద్‌లో 11,720.46, ఆసిఫ్‌నగర్‌లో 11,114.55, చార్మినార్‌లో 5,970.92, తిరుమలగిరిలో 34,708, సైదాబాద్‌లో 7,103.52, నాంపల్లిలో 16,141, హిమాయత్‌నగర్‌లో 8,246.69, అమీర్‌పేటలో 562.76, సికింద్రాబాద్‌లో 158.8 గజాల స్థలం ఉంది.

దర్జాగా ఆక్రమణలు

నగర పరిధిలోని ఖాళీస్థలాలపై కన్నేసిన అక్రమార్కులు ప్రభుత్వంలోని పెద్దలు, రెవెన్యూ అధికారుల అండదండలతో ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. కొంతమంది బస్తీలు, కాలనీల పేరిట నివాసాలు ఏర్పరుచుకుని ఆక్రమించుకుంటుండగా, మరికొందరు 80, 100, 120, 150, 200 గజాల చొప్పున ప్లాట్లు చేసి అమ్మేస్తున్నారు. ఈ ఆక్రమణల పర్వం నగరం నడిబొడ్డున ఉండే షేక్‌పేట్ మండలంలో అత్యధికంగా సాగుతోంది. మండలంపరిధిలోని జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్ ప్రాంతాల్లోని కొన్ని ప్రభుత్వ స్థలాలను తమ ఆధీనంలోకి తీసుకుని దందా చేస్తున్నా.. రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పలుచోట్ల కబ్జాలు ఇలా..

- షేక్‌పేట్ మండలంలోని పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌లో ఆక్రమణల జోరు సాగుతోంది. గతంలో పేదలకు ఇచ్చిన పట్టాస్థలాలు పోను ఖాళీగా ఉన్న భూమిని కబ్జాదారులు ఆక్రమించుకుంటున్నారు. ఫిల్మ్‌నగర్, దీన్‌దయాల్‌నగర్ కాలనీలు, బస్తీల్లోని విలువైన స్థలాలను కూడా కొందరు చదును చేసుకుని ప్రహరీలు ఏర్పాటు చేసుకున్నారు.
- షేక్‌పేట మండలం జూబ్లీహిల్స్‌లోని సర్వే నంబర్ 403లోని అశ్వినీ లే అవుట్ పాలపిట్ట చౌరస్తా వద్ద ఉన్న రెండెకరాల స్థలంపై అక్రమార్కుల కన్నుపడింది. హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ (ఎవరూ స్థలంలోకి వెళ్లరాదనే) ఉన్నా అది 403 సర్వే నంబర్‌లో లేదు.. 93లో ఉందంటూ గతంలో ఆ భూమిని ఆక్రమించుకునేందుకు కొందరు ప్రయత్నించారు. గుడిసెలు వేశారు. గతేడాది డిసెంబర్‌లో రెవె న్యూ అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన గుడిసెలను కూల్చివేసి బోర్డు పాతారు. అయితే బోర్డును తొలగించి మరోసారి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించారు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు మళ్లీ అడ్డుకున్నారు.
- సైదాబాద్ నుంచి సరూర్‌నగర్ వెళ్లే మార్గంలోని ప్రభుత్వస్థలంలోని దాదాపు 700 గజాలను ఆక్రమించి కొంతమంది భవనాలు నిర్మించుకున్నారు. ప్రభుత్వస్థలమని బోర్డులు ఉన్నప్పటికీ వాటిని తొలగించి నిర్మాణాలు చేపట్టారు. తాజాగా మరో వ్యక్తి 250 గజాల స్థలాన్ని ఆక్రమించుకుని భవనాన్ని నిర్మిస్తున్నాడు.
- నానక్‌రాంగూడలోని సర్వే నంబర్ 151లో 2.34 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని పక్కనే పుప్పాల్‌గూడ, ఖాజాగూడ గ్రామాల సరిహద్దులు ఉన్నాయి. దీంతో పుప్పాల్‌గూడ రెవెన్యూ పరిధిలోని సుమారు 3 ఎకరాల భూమిని 8 ఏళ్ల క్రితం ఓ మాజీ ముఖ్యమంత్రి సోదరుడిగా చెప్పుకుంటున్న వ్యక్తి కొనుగోలు చేశాడు. ఆ భూమికి పక్కనే నానక్‌రాంగూడకు చెందిన 2.34 ఎకరాల ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి ప్రహరీ నిర్మించాడు. ఈ వ్యవహారంపై గతంలో రూ.100 కోట్ల ప్రభుత్వభూమి కబ్జా.. అంటూ 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించడంతో శేరిలింగంపల్లి మండల రెవెన్యూ అధికారులు ప్రహరీని కూల్చివేశారు. ఈ ప్రాంతంపై అవగాహన కలిగిన అధికారులు ఇటీవల వేరే ప్రాంతాలకు బదిలీ కావడంతో సదరు కబ్జాదారుడు మళ్లీ అక్రమణకు తెరలేపారు. అదే స్థలాన్ని మరోసారి కబ్జా చేసి ప్రహరీ నిర్మించి మళ్లీ భారీ గేటును ఏర్పాటు చేశారు.

ఫిర్యాదులపై నిర్లక్ష్యం

ఆయా మండలాల్లోని ప్రభుత్వభూములు ఆక్రమణకు గురవుతున్న విషయంపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా.. పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కోట్లాది రూపాయల స్థలాలు కళ్లెదుటే మాయవుతున్నప్పటికీ ప్రేక్షకపాత్ర వహిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, 50 నుంచి 120 గజాలలోపు స్థలాన్ని ఆక్రమించుకుంటే, జీఓ 58 కింద రెగ్యులరైజ్ చేసుకోవచ్చని కొందరు, పెద్ద స్థలాలను కబ్జా చేస్తే జీఓ 59 కింద క్రమబద్ధీకరించుకోవచ్చని మరికొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారు.



రతిక

చీర సోయగం..

జూబ్లీహిల్స్‌లో బుధవారం జరిగిన ఓ ఫ్యాషన్‌వాక్‌లో మోడళ్లు సందడి చేశారు. కంజీవరం, బెనారసీ, చందేరీ, చీరలను కట్టుకుని హొయలొలికించారు. చీరకట్టులో మైమరిపించిన బిగ్‌బాస్ ఫేమ్ రతికను చిత్రంలో చూడొచ్చు.

- హైదరాబాద్ సిటీ (ఆంధ్రజ్యోతి)

వందేళ్ల సేవలకు చిహ్నం

ఓయూలో పైలాన్ ఆవిష్కరణ



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సురభివాణి తదితరులు

తార్నాక, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు సుమారు కోటీ 50 లక్షల వ్యయంతో నిర్మించిన వందేళ్ల పైలాన్‌ను ఎమ్మెల్సీ సురభివాణి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద సంవత్సరాలుగా ఉస్మానియా వర్సిటీ అందించిన సేవలు, పరిశోధనలు, ఆవిష్కరణలు, పోరాట వారసత్వానికి చిహ్నంగా ఈ పైలాన్ నిలుస్తుందని చెప్పారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీ కేవలం విద్యార్థులకే కాకుండా అధ్యాపకులకు, సాధారణ ప్రజలకు ఉత్తేజాన్ని, ప్రేరణను ఇస్తోందని కొనియాడారు. కార్యక్రమంలో ఓయూ వీసీ డా. రవీందర్, ప్రొ.రాజేందర్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ రెడ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

Shaan-e Ramazan
షాన్-ఎ రమజాన్
ఇఫ్తార్: 6:31
(గురువారం సాయంత్రం)
సహర్: 5:02
(శుక్రవారం ఉదయం)

చేవెళ్లలో పోరు రసవత్తరం

- కాసాని పేరు ఖరారు చేసిన బీఆర్ఎస్
- బీజేపీ అభ్యర్థి కొండా ప్రచార హోరు
- కాంగ్రెస్ అభ్యర్థిగా సునీతారెడ్డి!



(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): చేవెళ్ల పార్లమెంట్ ఎన్నిక ఈ సారి మరింత రసవత్తరంగా మారుతోంది. ప్రధాన పార్టీలు బలమైన అభ్యర్థులను రంగంలో దించడంతో త్రిముఖ పోటీ నెలకొంది.

8



కార్పొరేటర్‌ను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపీనాథ్

కార్పొరేటర్‌పై మహిళల దాడి

- ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో ఘటన
- నలుగురిపై కేసు

బంజారాహిల్స్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఫ్లెక్సీ వివాదం నేపథ్యంలో పలువురు మహిళలు.. ఓ మహిళా కార్పొరేటర్‌పై దాడికి పాల్పడారు. కారులో కూర్చున్న ఆమెపై పిడిగుద్దులు కురిపించారు. వాహనం అద్దాలు ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. దాడికి పాల్పడిన నలుగురు మహిళలపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూసుఫ్‌గూడ చౌరస్తాతో పాటు, పలుప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సంబంధిత కార్యక్రమం పూర్తయ్యాక ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్యరావు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఈ నెల 12న రాత్రి జీహెచ్ఎంసీ సిబ్బంది కొన్ని ఫ్లెక్సీలు తొలగించేందుకు యూసుఫ్‌గూడ చౌరస్తాకు చేరుకున్నారు. ఫ్లెక్సీలను తీస్తుండగా అక్కడే ఉన్న మహిళలు సిబ్బందిని అడ్డుకున్నారు. వారితో వాగ్వావాదానికి దిగారు. దీంతో వారు కార్పొరేటర్‌కు సమాచారం ఇచ్చారు. కార్పొరేటర్ దేదీప్యరావు, ఆమె భర్త విజయ్‌కుమార్, కార్యకర్త షయీం కారులో అక్కడకు చేరుకోగానే కారులో ఉన్న కార్పొరేటర్ దేదీప్యరావుపై అక్కడి మహిళలు పిడిగుద్దులు కురిపించారు. పోలీసులకు ఫోన్ చేసేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నారు. వారి నుంచి తప్పించుకునేందుకు కారు అద్దాలు మూసేయగా, వాటిని కూడా పగలకొట్టేందుకు ప్రయత్నించారు. గాయపడ్డ దేదీప్యరావు, ఆమె భర్త విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు

మిగతా 8వ పేజీలో..

మోదీ కిట్ల పంపిణీలో తోపులాట

- అంచనాకు మించిన జనం
- తోపులాటలో చిన్నారులు ఉక్కిరిబిక్కిరి



మోదీ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



కిట్లకోసం ఎగబడుతున్న చిన్నారుల తల్లిదండ్రులు

ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యం కోసం అందిస్తున్న మోదీ కిట్ల పంపిణీలో తోపులాట చోటుచేసుకుంది. కిట్లకోసం ఒక్కసారిగా జనం ఎగబడడంతో చిన్నారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ముషీరాబాద్‌లోని కషీష్‌హాల్‌లో బీజేపీ, సీఎస్ఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కన్వీనర్ రమేష్‌రాం అధ్యక్షతన మోదీ కిట్ల పంపిణీని బుధవారం ప్రారంభించారు. ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కిట్ల కోసం వచ్చిన మహిళలను క్రమపద్ధతిలో కూర్చోబెట్టారు. లక్ష్మణ్ మాట్లాడుతూ కిట్లను అందుకునేందుకు ఇద్దరిని వేదికపైకి పిలిచారు. వచ్చిన వారికి కిట్లు ఇస్తుండగా మిగతావారు కూడా ఒక్కసారిగా వేదికపైకి దూసుకురావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో లక్ష్మణ్ బయటకు వెళ్లిపోయారు. అనంతరం కిట్ల పంపిణీని రమేష్‌రాం, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, కార్పొరేటర్లు సుప్రియా నవీన్ గౌడ్, రవిచారి, పావని వినయ్ కుమార్, రచనశ్రీ కిట్ల పంపిణీని కొనసాగిస్తున్నారు. 350 నుంచి 400 కిట్లు ఉండగా అంతకుమించి మహిళలు వచ్చారు. దీంతో వాటికోసం కొందరు ఎగబడి నిర్వాహకుల చేతుల నుంచి లాక్కొని వెళ్లిపోయారు. ఒక్కసారిగా వందల సంఖ్యలో దూసుకురావడంతో తోపులాట జరిగింది. తల్లుల చేతుల్లో ఉన్న చిన్నారులు కేకలు పెట్టారు. నిర్వాహకులు మహిళలను బలవంతంగా బయటకు పంపించి హాల్ మెయిన్‌గేటుకు తాళం వేశారు. తప్పిపోయిన ఇద్దరు చిన్నారులు తల్లి కోసం రోధిస్తుండడంతో పోలీసులు గుర్తించి వారికి అప్పగించారు. కిట్లు అందనివారు 'మమ్మల్ని ఎందుకు పిలిచారు. కిట్లు ఇవ్వకుండా పంపిస్తున్నారు.. ఇది మంచి పద్ధతి కాదు. చిన్నపిల్లలతో ఉదయం 8గంటల నుంచి వేచి చూస్తున్నాం' అని బీజేపీ నేతలను తిట్టుకుంటూ వెళ్లిపోయారు.

దుర్గం చెరువు పరిస్థితిని మరోసారి పరిశీలించండి..

- సర్కారు చర్యలపై నివేదిక ఇవ్వండి : హైకోర్టు

8

సూర్యాపేటలోనూ సైదులు అక్రమాలు

- రూ.5 కోట్లు కాజేసిన బ్యాంక్ మేనేజర్
- రామంతాపూర్‌లో రూ.2.8 కోట్లకు పైనే..
- ఖాతాదారుల పేరుతో రుణాలు పొందిన ఘనుడు

సూర్యాపేట, మార్చి13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని రామంతాపూర్ ఎస్‌బీఐ మేనేజర్ సైదులు చేసిన అక్రమాలు సూర్యాపేట జిల్లాలోనూ వెలుగుచూశాయి. ఖాతాదారుల పేరుతో రూ.2.8 కోట్ల రుణాలు కాజేసిన సైదులు సూర్యాపేటలో పని చేసిన సమయంలోనూ అక్రమాలకు పాల్పడ్డాడు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐలో సైదులు గతేడాది బ్యాంకు మేనేజర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో వ్యక్తిగత రుణాల కోసం వచ్చే ఖాతాదారుల నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకునేవాడు. ఫారం-16లో ఫోర్జరీ సంతకాలు చేసి వారి పేరిట ఖాతా తెరిచి సంబంధిత కార్యకలాపాలకు తన మొబైల్‌నంబర్‌ను ఇచ్చేవాడు. ఖాతాదారు ఇచ్చిన డాక్యుమెంట్లతో రుణం తీసుకుని నగదును సైదులు, అతడి భార్య సుష్మ, కుమారుడు షేక్ పీరయ్యలకు చెందిన ఖాతాల్లోకి బదిలీ చేసేవాడు. ఇలా సూర్యాపేటలో ఖాతాదారుల పేరిట సుమారు రూ.5కోట్ల వరకు రుణంగా తీసుకుని కాజేశాడు. సూర్యాపేట నుంచి ఉప్పల్ రామంతాపూర్ శాఖకు బదిలీపై వచ్చిన సైదులు ఇక్కడ మరో మేనేజర్ గంగ మల్లయ్యతో కలిసి సుమారు రూ.2.8 కోట్లకు పైగా అక్రమాలకు పాల్పడ్డాడు.

ఈఎంఐ కట్టాలనే నోటీసుతో..

తీసుకున్న రూ.15లక్షల రుణానికి ఈఎంఐలు కట్టడం లేదని సూర్యాపేటలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న శ్యామ్‌కు బ్యాంకు నుంచి నోటీసులు అందాయి. ఆయన బ్యాంకును సంప్రదించడంతో సైదులు అక్రమాలు వెలుగు చూశాయి. సైదులుపై శ్యామ్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేయడంతో విచారణ జరుపుతున్నట్లు సూర్యాపేట సీఐ రాజశేఖర్ తెలిపారు. ఇంకా బాధితులు ఉంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు.

16 అంశాలకు స్టాండింగ్ కమిటీలో ఆమోదం



హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ 16 అంశాలకు ఆమోదం తెలిపింది. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ 17 అంశాల్లో 16 అంశాలకు ఆమోదం తెలిపామన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు ముజఫర్ హుస్సేన్, ఫాహద్ బిన్ అబ్దుల్, పొడవు అర్చనతో పాటు పలువురు సభ్యులు, కమిషనర్ రోనాల్డ్‌రోస్, ఈవీడీఎం ప్రకాష్‌రెడ్డి, అడిషనల్ కమిషనర్లు సమావేశంలో పాల్గొన్నారు.

ఆమోదించిన ముఖ్యాంశాలు

- జీహెచ్ఎంసీలో అవుట్‌సోర్సింగ్, రెగ్యులర్ సిబ్బంది హాజరు పరిశీలన కోసం మొబైల్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) సిస్టం అమలు చేసేందుకు టెండర్‌ను ఆహ్వానించనున్నారు.
- ఆర్‌సిపురం రాయసముద్రం వద్ద రూ.2.52 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ మళ్లింపు పనులకు ఆమోదం తెలిపారు.
- రూ. 20 కోట్ల అంచనా వ్యయంతో బేగంపేట ఆర్‌ఓబీ బేగంపేట్ రైల్వేస్టేషన్ వద్ద మరమ్మతు పనులు చేపట్టనున్నారు.
- సికింద్రాబాద్ రామకృష్ణాపురం రైల్వేస్టేషన్ వద్ద రూ.6 కోట్ల అంచనాతో ఆర్‌ఓబీ పునరుద్ధరణ పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేశారు.
- ఎల్బీనగర్, చుట్టుపక్కల (ప్యాకేజీ-2) నాలుగు జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లై ఓవర్/గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికి సవరించిన అంచనా వ్యయం రూ.550 కోట్లకు ఆమోదం తెలిపారు.
- రూ.4.90 కోట్ల వ్యయంతో యూసుఫ్‌గూడబస్తీలో జంక్షన్

మిగతా 8వ పేజీలో..

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30 | తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15
సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15
శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 10.20PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM
Cinepolis సుధా - శాలిబండ 1.40PM
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05
ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20
ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM
సినిమాస్ - బాలానగర్ 10.50PM
సినిమాస్ - చందానగర్ 10.50PM
సినీటౌన్ - మియాపూర్ 1.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీకృష్ణ క.మం - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
ఆనంద్ - భూపాలపల్లి
కాకతీయ 70 - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మరిపెడ
బాలాజీ ఎ/సి - ములుగు
వెంకటేశ్వర 70 - చేర్యాల
మోహన్ 70 - కె.సముద్రం
సూర్య క.మం. - నెక్కొండ
మోహనరంగ - పసర
లక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
దుర్గ 70 ఎ/సి - బోనకల్

ఖమ్మం
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
సీతారామ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
వెంకటరామ 70 - తల్లాడ
వాసవి 70ఎంఎం - మధిర
శివం 70 ఎ/సి - సారపాక
బాలాజీ - కల్లూరు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వరావుపేట

కరీంనగర్
శివ - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్ల
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సంగీత 70 - పెద్దపల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ
సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
చంద్ర 70 - ధర్మపురి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
ఎస్.ఆర్ సినిమాస్ - మంథని

నిజామాబాద్
దేవి 70 - నిజామాబాద్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
పరమేశ్వర - బిచుకుంద
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట
వెంకటేశ్వర - పిట్లం
వెంకటేశ్వర - దర్పల్లి
బృంధావన్ - ఆర్మూర్
రామప్రతాప్ - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంటేశ్వర 70 - గద్వాల్
దేవి 70ఎంఎం - జడ్చర్ల
మనోహర్ - నారాయణపేట్
సాయిరాం 70 - అచ్చంపేట్
రామకృష్ణ 70 - షాద్‌నగర్
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
వనయాంబ - ముక్తిపాడు
భువనేశ్వరి 70 - ఐజా
రాఘవేంద్ర - మక్తల్
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస 70 - కడ్తల్
రమణ - నాగర్‌కర్నూల్

నల్గొండ
నటరాజ్ - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
ఈశ్వర్ మూవీ - సూర్యపేట
తిరుమల - సూర్యపేట
విట్రోప్ ఎ/సి - మిర్యాలగూడ
విష్ణురాం ఎ/సి - కోదాడ
సుజన ఎ/సి - చిట్యాల
రామకృష్ణ - నకిరేకల్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
లక్ష్మి 70ఎంఎం - మాల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
వసుంధర - భువనగిరి
పద్మావతి - దామరచర్ల
వెంకటరమణ - నేరేడుచర్ల
విజయలక్ష్మి - నాంపల్లి
వెంకటేశ్వర 70 - కోదాడ
అంజిరెడ్డి 70 - ఆలియా
వెంకటేశ్వర 70 - వలిగొండ

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
మహానంది - లక్సెట్టిపేట
కమల ఎ/సి - భైంసా
శ్రీనివాస - చెన్నూర్
వెంకటేశ్వర - మంచిర్యాల
పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
సాయిదత్త - మెదక్
శ్రీనివాస - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
మోహన్ - జహీరాబాద్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీతిరుమల ఎ/సి - తాండూరు
శారద ఎ/సి - పరిగి
మణికంఠ - చేవెళ్ల

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
శరణబసవేశ్వర - సింధనూర్
లక్ష్మి 70ఎంఎం - దేశాయిక్యాంప్
చంద్రహాస్ 70 - గంగావతి
స్మార్ట్‌మూవీస్ - సిర్పూర్‌జంక్షన్

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR గలేరియా - పంజాగుట్ట | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | PVR అట్రియమ్ - గచ్చిబౌలి | PVR ఎస్2 నోవు - మల్లాపూర్ | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాళ్కూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.35pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.30pm
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm
సుధా - శాలిబండ 8.05pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.25pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 11.00am
ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 7.20pm
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
సినిమాస్ - బాలానగర్ 4.30pm
సినిమాస్ - చందానగర్ 4.20pm
సినీటౌన్ - మియాపూర్ 10.50pm
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
టివోలి - సికింద్రాబాద్ 11.00am
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 1.30pm
మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్ | ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | సాయిరాం - ఖమ్మం | శ్రీనివాస - కరీంనగర్ | ప్రతిమ - కరీంనగర్ | మల్టిప్లెక్స్ - గద్వాల్ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా - నిజామాబాద్ | వేణు - నిజామాబాద్ | జేఆర్ మాల్ - ఆర్మూర్ | తిరుమల - సూర్యపేట | గోల్డ్ - మంచిర్యాల | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | విష్ణురాం - కోదాడ | జిహెచ్‌చ్ఆర్ - కోదాడ | మిరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం – ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మిరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | సినీ ప్లానెట్ - కొంపల్లి | ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ | ఏషియన్ రాధిక - కాప్రా | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | జె.పి.సినిమాస్ - చందానగర్

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15


మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40
తాళ్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి
ఈశ్వర్ - అత్తాపూర్
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
BR హైటెక్ 70 - మాదాపూర్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
సూపర్ 70ఎంఎం - బాలాపూర్
ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30 | తారకరామ - కాచిగూడ 11.15,2.15

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
SV సినీప్లెక్స్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
ఎస్2 నోవు - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాళ్కూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 8.05PM
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 6.15PM
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 7.35PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM
INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.40PM
INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM
Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM
Cinepolis సుధా - శాలిబండ 12.00PM
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 11.00AM
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీప్లెక్స్ - నారపల్లి 1.25PM
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
సినిమాస్ - బాలానగర్ 1.50PM
సినిమాస్ - చందానగర్ 1.30PM
సినీటౌన్ - మియాపూర్ 2.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
స్కైమాల్ - సనత్‌నగర్ 2.15PM
టివోలి - సికింద్రాబాద్ 1.00PM
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 4.00PM
మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్ | ఎస్2 - వరంగల్ | శ్రీదేవి - హన్మకొండ | సాయిరాం - ఖమ్మం | శ్రీనివాస - కరీంనగర్ | ప్రతిమ - కరీంనగర్ | మల్టిప్లెక్స్ - గద్వాల్ | తిరుమల - మహబూబ్‌నగర్ | గీతా - నిజామాబాద్ | వేణు - నిజామాబాద్ | జేఆర్ మాల్ - ఆర్మూర్ | తిరుమల - సూర్యపేట | గోల్డ్ - మంచిర్యాల | విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | విష్ణురాం - కోదాడ | జిహెచ్‌చ్ఆర్ - కోదాడ | మిరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM | ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాళ్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM | 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీప్లెక్స్ - ఉప్పల్ 1.25pm
మిరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం | తిరందాస్ 70 - కరీంనగర్ | నటరాజ్ - నిజామాబాద్ | శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్ | అలంకార్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - తొర్రూరు | నేషనల్ 70 - కల్వకుర్తి | శ్రీనివాస 70 - చొప్పదండి | భవాని 70 - కొత్తకోట | శ్రీనివాస 70 - వనపర్తి | రుచీచ 70 - కారేపల్లి
నారాయణ 70 - హుస్నాబాద్ | తారా 70 - మోత్కూర్ | శాంతామహల్ - తాండూర్ | జయ డీలక్స్ - పరకాల | సాయిదత్త 70 - మెదక్ | సినీమ్యాక్స్ - జహీరాబాద్
రాజశ్రీ 70 - రాయికల్ | శ్రీకృష్ణ 70 - మర్పల్లి | హరిహర - జమ్మికుంట | సత్యలక్ష్మి - అచ్చంపేట | భారతీయ కమం - వర్ధన్నపేట | అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739


జలమండలి మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్ కుమార్ గౌడ్ తదితరులు

మంచినీటి సమస్యను పరిష్కరించండి

గోషామహల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గోషామహల్ నియోజకవర్గంలో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలను గుర్తించి సత్వరమే మంచినీటిని సమస్యను పరిష్కరించాలని బీఆర్ఎస్ సీనియకుడు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ కోరారు. బుధవారం జలమండలి మేనేజర్ జాన్ షరీఫ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ 20 వేల లీటర్ల నీటిని ఉచితంగా అందించిన ఘనత బీఆర్ఎస్‌కు దక్కుతుందని... రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పని చేసే ఎంపీ అభ్యర్థిని ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల్లో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు అహ్మద్, బీసీ సెల్ అధ్యక్షులు నరేశ్ గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


మాలల ఐక్యవేదిక సమావేశంలో ప్రతినిధులు

జయంత్యుత్సవాల చైర్మన్‌గా మహిళకు అవకాశమివ్వాలి

ఖైరతాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్ రాం జయంత్యుత్సవాల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈసారి మాల మహిళలకు అవకాశమివ్వాలని జాతీయ మాలల ఐక్యవేదిక ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం చింతలబస్తీలోని జాతీయ మాలల ఐక్యవేదిక కార్యాలయంలో మహిళా విభాగం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలీకుమారి మాట్లాడుతూ ఉత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచి ఎప్పుడూ మహిళలకు అవకాశం ఇవ్వలేదని, ఈ విషయమై ముఖ్యమంత్రి, ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి నివేదన సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మహిళల కోసం పోరాడి దేశ తొలి న్యాయ శాఖ మంత్రి పదవికి డాక్టర్ అంబేడ్కర్ రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో శోభారాణి, మంగ, లత, పుష్ప, సుమలత, ప్రసన్న, లక్ష్మి, కవిత పాల్గొన్నారు.



ప్రొఫెసర్ కాత్యాయని విద్మహేమను సన్మానిస్తున్న వీసీ ప్రొ.కె. సీతారామారావు, అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

హైదరాబాద్ సిటీ, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మహిళలకు విద్య, రాజకీయాల్లో జనాభా దామాషా పద్ధతిలో సరైన వాటా దక్కలేదని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహేమ అన్నారు. డా.బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో తెలంగాణ ప్రజాస్వామిక రచయితుల వేదిక కార్యదర్శి, కాకతీయ విశ్వవిద్యాలయ విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు, ప్రొ. కాత్యాయని విద్మహేమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా 'మహిళా శక్తి, మహిళల హక్కులు' అనే అంశంపై ఆమె ప్రసంగించారు. అనేక సంవత్సరాలుగా మహిళల హక్కులకోసం ఉద్యమం చేసిన గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ, ప్రపంచ వ్యాప్తంగా భ్రూణ హత్యలు, బాలికలను హరించడం, లైంగిక బానిసలుగా వాడుతుండటం దుర్మార్గమైన చర్యగా ఆమె అభివర్ణించారు. మహిళల హక్కులు, మహిళా సాధికారత, లింగ సమానత్వం-హక్కులను పరిరక్షించడం, రాజకీయ ప్రాతినిధ్యం నుంచి అన్నిరంగాల్లో మహిళలకు సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.సీతారామారావు మాట్లాడుతూ ప్రపంచంలో స్త్రీని మించిన మహాశక్తి ఏదీ లేదని, స్త్రీ లేకపోతే ఈ సృష్టి లేదన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణి, విశ్వవిద్యాలయ మహిళా అభివృద్ధి, విస్తరణ కేంద్రం ఇన్‌చార్జి డా.జి.మేరీ సునంద, పలు విభాగాల డైరెక్టర్లు, డీన్స్, అన్ని విభాగాల

సత్కారం



మహా శివరాత్రి జాగరణ్ సేవా సమితి అధ్యక్షుడు మాడిశెట్టి సదానంద్ గుప్తా ఆధ్వర్యంలో మహాశివుని జాగరణ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారని హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత కొనియా డారు. బుధవారం మహ శివరాత్రి జాగరణ సేవాసమితి ప్రతినిధుల బృందం మాధవీలతను ఆమె కార్యాలయంలో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో రాజేందర్‌సింగ్, రంజిత్ కుమార్ వర్మ, జి.ఎస్.ప్రకాశ్‌రావు, ఎస్.రాజన్‌కుమార్, డి.రాజేందర్ సింగ్, పి.రంజిత్ కుమార్, డి.లక్ష్మీనారాయణ వర్మ, తోట శ్రావణ్‌కుమార్, జి.వరప్రసాద్, టి.సచిన్ రాజ్ సింగ్, జంగం పాండు, సురేశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

- అఫ్జల్‌గంజ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి)

రోడ్డును తవ్వి వదిలేశారు

ఛత్రినాక జైప్రకాశ్‌నగర్‌లో రాకపోకలకు ఇబ్బందులు

చాంద్రాయణగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జంగమ్మెట్ డివిజన్ జైప్రకాశ్‌నగర్‌లో రూ.13 లక్షలతో డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటుకు జలమండలి అధికారులు పనులు ప్రారంభించారు. అందులో భాగంగా ఫిబ్రవరి 7న రోడ్డును తవ్వి వదిలేశారు. నెలరోజులు దాటినా పనులు ప్రారంభించడంలేదు. స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆగిపోయిన పనులను త్వరగా ప్రారంభించాలని బస్తీవాసులు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదు. అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రోడ్డు తవ్వి ఇష్టానుసారంగా పనులు చేస్తుండడంతో సంబంధిత అధికారులు అతడికి మెమో జారీ చేసినట్లు సమాచారం.

అంబులెన్స్ రాలేకపోవడంతో...

ఫిబ్రవరి 17న జైప్రకాశ్ నగర్‌లో ఉంటున్న వ్యక్తికి గుండెపోటు రావడంతో 108కి సమాచారం ఇచ్చారు. సకాలంలో అక్కడి వచ్చినా అర కిలో మీటరు దూరంలో నిలిపివేశారు. తప్పని పరిస్థితుల్లో గుండెపోటు వచ్చిన వ్యక్తిని స్థానికులు నడిపించుకుంటూ అంబులెన్స్ దగ్గరకు తీసుకెళ్లారు. అప్పటికే ఆలస్యం కావడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు.


జైప్రకాశ్‌నగర్‌లో తవ్వి వదిలేసిన రోడ్డు

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు తవ్వి వదిలేయడంతో ఇళ్లల్లో రావడానికి ఇబ్బందులు పడుతున్నాం. వాహనాలపై వస్తు న్న క్రమంలో గుంతల్లోపడి గాయాలవుతున్నాయి. అధికారులు స్పందించి త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేయాలి

- విజయ్‌కుమార్, స్థానికుడు

త్వరలో పనులు ప్రారంభిస్తాం

జైప్రకాశ్‌నగర్‌లో పైపులైన్ పనులు త్వరలో ప్రారంభిస్తాం. సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆరోగ్య సమస్యల కారణంగా ఆలస్యం అయింది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోతే నోటీస్ జారీ చేసి టెండర్‌ను రద్దు చేస్తాం.

- ముక్రం, మేనేజర్

ఇఫ్తార్ విందులకు నిరుపేదలను ఆహ్వానించాలి


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అక్బర్ ఉద్దీన్ ఒవైసీ

చార్మినార్ మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పవిత్రమైన రంజాన్ మాసంలో ధనవంతులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి నిరుపేదలను ఆహ్వానించాలని చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సూచించారు. ఇఫ్తార్ విందులు ప్రజల్లో సోదర భావాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. మంగళవారం రియాసత్‌నగర్ డివిజన్, రియాసత్‌నగర్ బజార్‌లో కార్పొరేటర్ సలీం బేగ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రంజాన్ మాసంలో ప్రతీ ఒక్కరు పేదలకు డబ్బు దానం చేయాలన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి


డాక్టర్ అబ్దుల్ సమద్ ఉస్మానీ

చార్మినార్ మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసంలో పాతబస్తీలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఖవుమీ ఇత్తేహాద్ రిపబ్లికన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్దుల్ సమద్ ఉస్మానీ కోరారు. ఈ మేరకు బుధవారం విద్యుత్ అధికారులను కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంతోపాటు వేసవికాలం కూడా కావడంతో విద్యుత్ వినియోగం అధికంగా ఉంటుందని, ఏ ప్రాంతంలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందో ముందస్తుగా గుర్తించి అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మరమ్మతులో పేరుతో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేయకుండా ఉదయం 10 గంటల లోపూ ఆ పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.


బీజేపీ నాయకులతో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

బీజేపీ బలోపేతానికి పనిచేయాలి

రాజేంద్రనగర్, మార్చి13 (ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేయాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు బొక్క బాల్‌రెడ్డి నివాసానికి వచ్చారు. అనంతరం బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైయ్యారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలుపించుకోవడానికి ప్రతి కార్యకర్త సైనికునివలే పనిచేయాలన్నారు. యువమోర్చా నాయకుడు బొక్క బాల్‌రెడ్డి కుటుంబసభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంజ బాబురావు, సులిగె విఠల్, కీర్తి శ్రీనివాస్, గోనె శ్రీకాంత్‌రెడ్డి, కొంగళ్ల నవీన్, అజయ్‌కాంత్‌రెడ్డి, వాసు, రాజమహేశ్, పెంటారెడ్డి, రాజారమేశ్ పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రెడ్డి జనసంఘం ప్రతినిధులు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

చాంద్రాయణగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పేద రెడ్డి కులాల అభివృద్ధికోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయమని పాతబస్తీ రాజన్నబావిరెడ్డి జనసంఘం హర్షం వ్యక్తం చేసింది. బుధవారం సంఘం అధ్యక్షుడు నానవాల రాంరెడ్డి, ప్రతినిధులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. గత ప్రభుత్వాలు తీసుకోని సాహసోపేత నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రెడ్డి జనసంఘం ప్రతినిధులు బొక్క రామచంద్రారెడ్డి, ఆర్.అశోక్ రెడ్డి, టి.మురళీధర్‌రెడ్డి, ఎస్.మధుసూదన్ రెడ్డి, జె.కృష్ణారెడ్డి, ఎన్.ప్రమోద్‌రెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సత్యంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'16 కార్పొరేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం సంతోషకరం'

చాంద్రాయణగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ అన్నారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్పొరేషన్ల ఏర్పాటుతో అన్నివర్గాలు సామాజికంగా, ఆర్థికంగా బలపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

'పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం'

చార్మినార్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మసనా రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. బుధవారం గాంధీభవన్‌లో పద్మశాలీల ప్రతినిధులు స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎంకు పద్మశాలీల ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. జనరల్ సెక్రటరీలు అంకం శ్రీనివాస్ నేత, సత్యసాయి బాబు నేత, సంగారెడ్డి అధ్యక్షుడు బాలె ప్రవీణ్ నేత, ఏలే నరేందర్ నేత తదితరులు పాల్గొన్నారు.

'బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట'

అఫ్జల్‌గంజ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో అత్యధికంగా ఉన్న బీసీ కులాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తున్నదని మేరు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అందులో మేరు కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన అన్నారు. బుధవారం నాంపల్లి గాంధీభవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పొల్కం శ్రీనివాస్, వినయ్‌రాజ్, జి.దశరథ్, కె.రాము, పి.వినయ్‌ల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు.

వాదీ ఏ ముస్తఫా బస్తీలో రోడ్లపై మురుగు పరుగు


వాదీ ఏ ముస్తఫా బస్తీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు

పహాడిషరీఫ్ మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధి వాదీ ఏ ముస్తఫా బస్తీలోని వీధుల్లో రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తున్నదని జల్‌పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ షార్పుద్దీన్, మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆరోపించారు. అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు సొంత డబ్బుతో డ్రైనేజీలకు మరమ్మతులు చేసుకుంటున్నారని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. బుధవారం వారు జల్‌పల్లిల్లో మీడియాతో మాట్లాడుతూ శ్రీశైలం ప్రధాన రహదారిలో ఎర్రకుంట నుంచి పహాడిషరీఫ్ వరకు వీధిదీపాలు వెలగడం లేదని అన్నారు. రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. రంజాన్ పండగ నేపథ్యంలో మసీద్‌ల వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేసి, ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

ఓవరాల్ చాంపియన్ రాజేంద్రనగర్

ముగిసిన వ్యవసాయ వర్సిటీ అంతర్ కళాశాలల పోటీలు

రాజేంద్రనగర్, మార్చి13(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్ కళాశాలల పోటీలు ముగిశాయి. సాంస్కృతిక, సాహిత్య పోటీలలో ఓవరాల్ చాంపియన్‌గా రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిలిచారు. రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో బుధవారం ముగింపు సభ జరిగింది. వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి, వర్సిటీ ఉన్నతాధికారులు డాక్టర్ వి.అనిత, డాక్టర్ వి.విజయలక్ష్మి హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ ఎస్ త్రివేణి పోటీల వివరాలను వెల్లడించారు. పోటీలలో రాష్ట్రంలోని 11 వ్యవసాయ కళాశాలలకు చెందిన 205 మంది విద్యార్థులు పాల్గొన్నారు.


విజేతలు రాజేంద్రనగర్ కళాశాల విద్యార్థులు


సామాజికవేత్త ఉదయ్ సింగ్ చౌహాన్‌ను సన్మానిస్తున్న సురేశ్ కుమార్ మాలి, జోగారామ్ మాలి

ఘనంగా మాత విశాల్ జాగరణ

అఫ్జల్‌గంజ్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): మాత విశాల్ జాగరణతో ప్రజల్లో భక్తిభావంతోపాటు ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని బేగంబజార్ సామాజికవేత్త ఉదయ్‌సింగ్ చౌహాన్ పేర్కొన్నారు. బుధవారం బేగంబజార్‌లోని శృంగ్‌రిషి భవనంలో మాలి సమాజ్ ఆధ్వర్యంలో మాత విశాల్ జాగరణ జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉదయ్‌సింగ్ చౌహాన్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జాగరణను ప్రారంభించారు. అనంతరం జాగరణ నిర్వాహకులు ఉదయ్‌సింగ్ చౌహాన్‌ను ఘనంగా సత్కరించారు.

ఖైరతాబాద్ డిగ్రీ కళాశాలలో
16న జాబ్ మేళా

పంజాగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): చింతలబస్తీలోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 16న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు కళాశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ రాజేందర్ సింగ్, కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజేంద్ర కుమార్ తెలిపారు. జంటనగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈజాబ్ మేళాలో రాక్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టీమ్ లీజ్, అపోలో ఫార్మసీ, వెల్త్ షాపి, తదితర సంస్థ ప్రతినిధులు హాజరై ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. అభ్యర్థులు ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తీసుకొని ఈ నెల 16న ఉదయం కళాశాలలో రిపోర్ట్ చేయాలన్నారు. ఆయా సంస్థల్లో మొత్తం 325 ఖాళీలు ఉన్నాయన్నారు. వివరాలకు 9849994111 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/DGrmp9H లో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy.comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.


అవగాహన ర్యాలీలో విద్యార్థులు

దూమపానంతో కేన్సర్, గుండె జబ్బులు

చాంద్రాయణగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): దూమపానంతో కేన్సర్, గుండె జబ్బులు వస్తాయని, సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరమని ఎర్రగడ్డ ప్రభుత్వ చెస్ట్ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ వి. కార్తీక్, ఆయుర్వేద డాక్టర్ హెచ్. చంద్రమౌళి అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నో స్మోకింగ్ డేను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ కార్తీక్, డాక్టర్ చంద్రమౌళి, విద్యావేత్త మహ్మద్ అక్తర్ షరీఫ్ హాజరై విద్యార్థులకు సిగరెట్ తాగడం వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వసంత కుమారి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్ శశికళ, కాంగ్రెస్ నాయకుడు కాశమోని శ్యాంరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో యువతికి వేధింపులు

- యువకుడిపై పోలీసులకు ఫిర్యాదు

హిమాయత్‌నగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో వేధింపులకు పాల్పడుతున్న యువకుడిపై చర్యలు తీసుకోవాలని ఓ యువతి నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నారాయణగూడలోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్న యువతి(24) స్థానికంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2021లో బీకాం పూర్తి చేసింది. అప్పటి నుంచి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. అదే కాలేజీలో సీహెచ్.హరీశ్ కూడా తనతోపాటే చదువుకున్నాడు. ఆ సమయంల ఇద్దరి మధ్య ఉన్న పరిచయంతో నాలుక్ల నుంచి తరచూ ఫోన్‌లో మాట్లాడుకునేవారు. 3 నెలల నుంచి హరీష్ యువతితె అసభ్యకరంగా మాట్లాడుతూ వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆ యువతి జాబ్ చేసే ప్రాంతానికి వెళ్లి తిట్టడంతోపాటు చెంపపై కొట్టాడు. దీంతో హరీష్ వేధింపులు భరించలేక బాధిత యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారు ఇంజన్‌లో మంటలు

- ప్రాణాలతో బయపడ్డ నలుగురు

శంషాబాద్ రూరల్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఇంజన్‌లో మంటలు చేలరేగడంతో కారు దగ్ధం అయింది. ఈ ఘటన బుధవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా పాండురంగా పురం, బల్లేపల్లికి చెందిన పాస్టర్ ఉపేందర్‌రావు స్నేహితులతో కలిసి కర్ణాటకలోని రాయ్‌చూర్‌కు కారు(టీఎస్ 05ఎఫ్‌డీ 3653)లో బయలుదేరాడు. మార్గమధ్యంలోని మదన్‌పల్లి గేటు సమీపంలోకి రాగానే అకస్మాత్తుగా కారు ఇంజన్‌లో మంటలు వ్యాపించాయి. డ్రైవర్ రాజేష్ కారును పక్కకు ఆపగా, ఉపేందర్‌రావు తోపాటు కారులో ఉన్న ముగ్గురు బయటకు దూకి ప్రాణాలు దక్కించుకున్నారు. షాట్‌సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించిన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కారు యాజమాని ఉపేందర్‌రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బస్సు దిగుతూ కిందపడిన వృద్ధురాలు

- భుజంపై నుంచి వెళ్లిన వెనుక చక్రాలు
- నుజ్జునుజ్జు అయిన ఎడమ భుజం

రాజేంద్రనగర్, మార్చి13(ఆంధ్రజ్యోతి): బస్సు దిగబోతూ కిందపడి వృద్ధురాలుపై వెనుక చక్రాలు వెళ్లడంతో ఎడమ పక్క భుజానికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన ఆరాంఘర్ చౌరస్తాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండలం, గుడిగండ్ల గ్రామానికి చెందిన లిక్కి నాగమ్మ(62) ఆరాంఘర్‌లో ఉంటున్న కుమార్తెను కలవడానికి బుధవారం మహబూబ్ నగర్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఆరాంఘర్ చౌరస్తాలో బస్సు ఆపగానే ముందు వైపునుంచి దిగుతూ ప్రమాదవశాత్తు కిందపడింది. అది గమనించిన డ్రైవర్ బస్సును ముందుకు కదిలించడంతో వెనుకాల టైర్లు నాగమ్మ భుజంపై నుంచి వెళ్లాయి. ఈ ప్రమాదంలో ఎడమ భుజం నుజ్జు నుజ్జు అయ్యింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రిలో చేర్పించారు. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మతిస్థిమితంలేని వృద్ధుడి అదృశ్యం


కిష్టప్ప

అఫ్జల్‌గంజ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మానసికస్థితి సరిగ్గా లేని ఓ వృద్ధుడు ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైన సంఘటన బుధవారం కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జియగూడ కురుమ బస్తీకి చెందిన జి.కిష్టప్ప(61), రాజేశ్వరి భార్యాభర్తలు. కిష్టప్ప మానసికస్థితి సరిగ్గా లేకపోవడంతో ఇంటి వద్ద ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆందోళన చెందిన భార్య బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో విచారించగా ఆచూకీ లభించలేదు. భార్య రాజేశ్వరి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అత్తాపూర్‌లో కవయిత్రి మొల్లమాంబ జయంతి

రాజేంద్రనగర్, మార్చి13(ఆంధ్రజ్యోతి): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్‌లో కుమ్మరి సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం కవయిత్రి అతుకూరి మొల్లమాంబ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆనాటి కాలంలో మహిళలలో అభ్యుదయ భావాలు కలిగించిన మాతృమూర్తి మొల్లమాంబ అని గుర్తు చేశారు. రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో అనువదించిన మొల్లమాంబ, 15వ శతాబ్దానికి చెందిన గొప్ప రచయిత్రి వారు కొనియాడారు. ఆకాలంలో స్త్రీ కవిత్వంపై, సూద్ర కవిత్వంపై పూర్తిగా నిషేదం ఉన్నా, సరస్వతీ తనయులుగా ఉన్న స్త్రీలు సాహిత్యంలో ఏ మాత్రం తక్కువ కాదని, ప్రకృతిని ఆరాదించి, సమాజాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ సాహిత్య ప్రియులేనన్న సత్యాన్ని అక్షర రూపం చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు యాదయ్య, లక్ష్మీనారాయణ, భిక్షపతి, శ్రీరాములు, లక్ష్మణ్, శంకర్, అనిల్, చింటు పాల్గొన్నారు.


మొల్లమాంబ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కుమ్మరి సొసైటీ ప్రతినిధులు

24 గంటల్లోనే నిందితుల పట్టివేత

- ఈ నెల 12న రోడ్డుపై వెళ్తున్న యువకుడిపై కత్తులతో దాడి కేసు
- ఇద్దరి అరెస్ట్ • పరారీలో మరొకరు

రాజేంద్రనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిపై కత్తులతో దాడి చేసిన నిందితులను గుర్తించిన పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నాడు. 24 గంటల్లోనే నిందితులను పట్టుకుని కటకటాల్లోకి నెట్టారు. బుధవారం అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. బిహార్‌కు చెందిన నితిన్(27) నగరానికి వచ్చి హైదర్‌గూడలోని ఓ హోటల్‌లో సర్వెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 12వ తేదీ (మంగళవారం) తెల్లవారుజామున స్నేహితులతో కలసి నడుచుకుంటు వెళుతున్న మలాకర్ నితీశ్‌కుమార్‌పై గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేయగా, బాధితుడు అత్తాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు.

దాడికి పాల్పడింది అత్తాపూర్ సాయి నగర్ కాలనీకి చెందిన పాన్ షాపు నిర్వాహకుడు రామ్ లింగ్‌లుల్లే(23), నందిముస్లయిగూడ మారుతీనగర్‌కు చెందిన ర్యాపిడో రైడర్ చిట్టి శివలింగ్(23), మరో వ్యక్తి శంకర్‌గా గుర్తించారు. రామ్‌లింగ్ లుల్లే, చిట్టి శివలింగ్‌లను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో వ్యక్తి శంకర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పార్ధీవాడలో పోలీసుల తనిఖీలు

- పత్రాలు సరిగా లేని 26 వాహనాలు స్వాధీనం

మదీన, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరంచేశారు. బుధవారం రాత్రి కామాటిపురా పోలీస్ స్టేషన్ పరిధిలోని పార్ధీవాడ, ఎస్వీ నగర్ బస్తీలో 200 మంది స్థానిక పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు బస్తీల్లో ఇంటింటికీ తిరిగి సోదాలు చేశారు. ఏడుగురు రౌడీషీటర్లు, ఆరుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. పత్రాలు సరిగా లేని 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతకు ముందు దేవీబాగ్ ఫంక్షన్‌హాల్‌లో పోలీస్ అధికారులనుద్దేశించి దక్షిణ మండల డీసీపీ సాయి చైతన్య ప్రసంగించారు. త్వరలో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున అసాంఘిక శక్తులపై ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరముందన్నారు.

కార్డన్ సెర్చ్‌లో అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, చార్మినార్, ఫలక్‌నుమా, మీర్‌చౌక్ ఏసీపీలు, దక్షిణ మండలం పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీపీ సాయిచైతన్య

పీహెచ్‌డీ కోసం

వెయ్యికి పైగా దరఖాస్తులు

● సగం మంది అభ్యర్థులు కంప్యూటర్ సైన్స్ వి భాగం వారే..

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో పీహెచ్‌డీ అడ్మిషన్ నోటిఫికేషన్‌కు అనూహ్య స్పందన లభించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దఫా వెయ్యికి పైగా దరఖాస్తులు రావడం వర్సిటీ అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మొత్తం 16 సబ్జెక్టులకు కలిపి 1,031 దరఖాస్తులు అందగా, వీటిలో అత్యధికంగా 486 దరఖాస్తులు కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అభ్యర్థులవేనని అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్ ఫ్యాకల్టీకి మంచి డిమాండ్ ఉండడం, పీహెచ్‌డీ ఉన్న ప్రొఫెసర్లకు అత్యధికంగా వేతనాలు లభిస్తుండడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. బీటెక్, ఎంటెక్ చేసిన వారితోపాటు ఎంసీఏ, ఎంటెక్ చేసిన వారికి కూడా ఈ దఫా అవకాశం కల్పించడం కూడా దరఖాస్తుల సంఖ్య పెరగడానికి మరొక కారణంగా చెబుతున్నారు. కంప్యూటర్ సైన్స్ తర్వాత అధికంగా ఈసీఈ నుంచి 84, మెకానికల్ నుంచి 78, ఫార్మసీ నుంచి 76, కెమిస్ట్రీ నుంచి 68, సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ కోసం 65మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఈ నెలాఖరులోగా దరఖాస్తుల పరిశీలన పూర్తిచేసి, ఏప్రిల్‌లో ప్రవేశపరీక్ష నిర్వహించేందుకు వర్సిటీ ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తంగా మే రెండో వారంలోగా పీహెచ్‌డీ అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది.

జేఎన్‌టీయూలో ఫలితాల కోసం ఎదురుచూపులు

● రెండు నెలలవుతున్నా అందని ఫస్ట్, సెకండియర్ ఫలితాలు
● సాంకేతిక సిబ్బంది మానేయడంతో అధికారులకు అగచాట్లు
● వారంలోగా వెల్లడిస్తాం: ప్రిన్సిపాల్



యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో సాంకేతిక నిపుణుల కొరత ఏర్పడింది. వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్స్ (ఔట్‌సోర్సింగ్ సిబ్బంది) అకస్మాత్తుగా మానేయడంతో సెమిస్టర్ ఫలితాల వెల్లడిలో తీవ్ర జాప్యం నెలకొంది. మరోవైపు కీలకమైన పరీక్షల విభాగం బాధ్యతలను కంప్యూటర్ పరిజ్ఞానం లేని ప్రొఫెసర్లకు అప్పగించడంతో ఫలితాలు వెల్లడించడానికి ఏం చేయాలో తోచక వారంతా నానా అగచాట్లు పడుతున్నారు. వర్సిటీ ఉన్నతాధికారుల అలసత్వం, కాలేజీ అధికారు ల నిర్లక్ష్యం ఫలితంగా.. సుమారు 5 వేల మంది ఫస్టియర్, సెకండియర్ సెమిస్టర్ ఫలితాల కోసం విద్యార్థులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ఇంకోవైపు యూనివర్సిటీ గుర్తింపు పొందిన ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు సెమిస్టర్ ఫలితాలు ప్రకటించి వారం రోజులు అవుతుండగా, క్యాంపస్ విద్యార్థుల ఫలితాలను ఇంకా ప్రకటించకపోవడమేంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

కంప్యూటర్ సైన్స్ ఆచార్యులు లేకపోవడంతో..

జేఎన్‌టీయూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కీలకమైన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, పరీక్షల విభాగం ఇన్‌చార్జి పోస్టుల్లో ఒక్కరు కూడా కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్లు లేకపోవడం, ప్రస్తుత పరిస్థితికి కారణంగా తెలుస్తోంది. సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ ప్రిన్సిపాల్‌గా ఉండగా, అదే విభాగానికి చెందిన మరొక ప్రొఫెసర్‌ను వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించారు. కాలేజీ పరీక్షల విభాగమంతటినీ వైస్ ప్రిన్సిపాలే పర్యవేక్షించాల్సి ఉంటుంది. పనికి తగినంత వేతనం లభించడం లేదంటూ కొందరు సాంకేతిక సిబ్బంది అకస్మాత్తుగా గత నెల 29వ తేదీ నుంచి కాలేజీకి రావడం మానేశారు. దీంతో రిజల్ట్ ప్రాసెసింగ్ వ్యవస్థ ఆగిపోయింది. కీలక పదవుల్లో ఒకరిద్దరు కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్లు ఉన్నట్లయితే.. ఫలితాల వెల్లడిలో ఈ తరహా జాప్యం కాకుండా చూసుకునే వారని, విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సకాలంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉండేదని విద్యార్థి సంఘాల ప్రతినిధులు అంటున్నారు. పరీక్షల విభాగాన్ని పర్యవేక్షించే అధికారుల్లో వీలైనంత మంది కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్లను నియమించాలని, సకాలంలో ఫలితాలు వెల్లడించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

వారం రోజుల్లో ఫలితాలు

యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫస్టియర్ విద్యార్థుల ఫలితాల వెల్లడికి మరో వారం రోజులు సమయం పట్టే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింహారెడ్డి తెలిపారు. పరీక్షల విభాగంలోని రిజల్ట్ ప్రాసెసింగ్ సెక్షన్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్ (టెక్నికల్) సిబ్బంది అకస్మాత్తుగా మానేయడంతో ఫలితాల వెల్లడిలో కాస్త జాప్యం ఏర్పడిందని పేర్కొన్నారు.

'దుర్గంచెరువు పరిస్థితిని మరోసారి పరిశీలించండి'

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): దుర్గంచెరువు దుస్థితిని మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలించేందుకు మరోసారి చెరువును సందర్శించాలని నిపుణుల కమిటీని హైకోర్టు కోరింది. ప్రభుత్వం తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని సూచించింది. దుర్గంచెరువు జలాల కలుషితం వల్ల చేపలు చనిపోయి పైకి తేలిన వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా హైకోర్టు సుమోటో విచారణ చేపట్టింది. చెరువు పునరుద్ధరణకు నిపుణుల కమిటీని నియమించింది. సదరు కమిటీ చెరువును సందర్శించి.. స్వల్పకాలంలో.. దీర్ఘకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక అందించింది. కమిటీ సిఫార్సుల ప్రకారం చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఇటీవల ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ పిటిషన్ బుధవారం మరోసారి చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట విచారణకు రాగా.. తమ ఆదేశాల మేరకు ప్రభుత్వం దుర్గం చెరువు వద్ద ఏ చర్యలు తీసుకుందో పరిశీలించి నివేదిక ఇవ్వాలని నిపుణుల కమిటీని కోరింది. ఆరు వారాల్లోగా నివేదిక సమర్పించాలంటూ విచారణ వాయిదా వేసింది.

తండ్రి లేదా సంరక్షకుడిని కోల్పోయిన విద్యార్థులకు సాయం

బర్కత్‌పుర, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో తండ్రి లేదా సంరక్షకుడిని కోల్పోయిన విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆర్థిక సాయం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్.వెంకట్రావ్ తెలిపారు. ఈ నెల 22 వరకు కాచిగూడలోని ట్రస్ట్ భవన్‌లో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈ నెల 28న మున్నూరుకాపు భవన్‌లో అర్హులైన వారికి ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

కార్పొరేటర్‌పై మహిళల దాడి

(5వ పేజీ తరువాయి)

జూబ్లీహిల్స్ పోలీసులు భావన, నాగలక్ష్మి, హెస్సెన్, లక్ష్మిపై ఐపీసీ 323, 504,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి విచారణ చేపట్టాలి : ఎమ్మెల్యే మాగంటి

ఒంటరిగా ఉన్న మహిళా కార్పొరేటర్‌పై రాత్రివేళ దాడి చేయడాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమగ్ర విచారణ చేపట్టాలని కోరతానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలిపారు. మధురానగర్‌లోని కార్పొరేటర్ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించిన అనంతరం బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి దాడులు జరగలేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీ చేసిన అజహరుద్దీన్‌కు, తమకు ఎలాంటి గొడవా లేదని, అధికారంలోకి వచ్చామంటూ మధ్యలో ఉన్న వారే అడ్డగోలుగా దాడులు చేస్తున్నారని ఆరోపించారు. చేతనైతే వచ్చే పార్లమెంట్ ఎన్నికలు, రానున్న కార్పొరేటర్ ఎన్నికల్లో గెలిచి చూపించండని సవాల్ విసిరారు. కార్పొరేటర్‌ను పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజ్‌కుమార్ పటేల్, వనం సంగీత, మన్నె కవితరెడ్డి ఉన్నారు.

చేవెళ్లలో పోరు రసవత్తరం

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): బీజేపీ ఇప్పటికే మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరును ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ తాజాగా మాజీ జడ్పీ ఛైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ పేరును అనూహ్యంగా తెరమీదకు తీసుకొచ్చి బుధవారం ఖరారు చేసింది. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి భార్య, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ సునీతారెడ్డి బరిలో దింపాలని నిర్ణయించింది. అయితే ఆమె పేరు అధికారికంగా ఖరారు చేయలేదు. కాంగ్రె స్ తొలి జాబితాలోనే ఆమె పేరు ఉన్నప్పటికీ చివరి క్షణం లో చేవెళ్ల స్థానాన్ని పెండింగ్‌లో పెట్టారు. అయితే ఇప్పటికే ఆమె క్షేత్రస్థాయిలో ప్రచారం మొదలు పెట్టారు. మూడు ప్రధాన పార్టీల నుంచి బలమైన అభ్యర్థులు రంగంలోకి దిగుతుండడంతో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇప్పటికే ప్రచారం ముమ్మరం చేశారు. ఆయన ఇంటింటి ప్రచారంపై ఎక్కువ ఫోకస్ పెట్టారు. గతంలో ఆయన స్వల్ప ఓట్లతో ఓటమి చెందడంతో ఈసారి వ్యూహాత్మకంగా ప్రచారం చేస్తున్నారు. ఇక సునీతారెడ్డి ఉమ్మడి జిల్లాలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి ఆసక్తి చూపకపోవడంతో బీఆర్ఎస్ నాయకత్వం తర్జనభర్జనలు పడి మాజీ జడ్పీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ పేరును ఖరారు చేసింది. టీడీపీ హయాంలో జడ్పీ ఛైర్మన్‌గా పనిచేసిన కాసాని జ్ఞానేశ్వర్‌కు జిల్లాలో మాస్ ఫాలోయింగ్ ఉంది. చేవెళ్ల అభ్యర్థిగా జ్ఞానేశ్వర్ పేరు ఖరారు విషయంలో మాజీ మంత్రి సబితారెడ్డి పాత్ర ఎక్కువగా ఉంది. ఆయనకు టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత తీసుకుంటానని ఆమె కేసీఆర్‌కు హామీ ఇచ్చినట్లు తెలిసింది.

విద్యుత్‌శాఖలో మార్పులు..!

● మెరుగైన సేవలే లక్ష్యంగా డిస్కం చర్యలు



హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు మెరుగైన సేవలే లక్ష్యంగా డిస్కం చర్యలు మొదలు పెట్టింది. సీబీడీ(సెంట్రల్ బ్రేక్ డౌన్) ఏడీఈ పరిధిలోని ఫ్యూజ్ ఆఫ్ కాల్ విభాగాన్ని ఆపరేషన్ ఏఈల పరిధిలోకి తీసుకువస్తూ మంగళవారం విద్యుత్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఫ్యూజ్ ఆఫ్ కాల్(ఎఫ్ఓసీ)లో ప్రతీ షిఫ్టుకు ఒక టెలిఫోన్ ఆపరేటర్, ఇద్దరు ఫీల్డ్ వర్కర్లు పనిచేస్తుంటారు. ఇక మీదట ఎఫ్ఓసీలో మూడు షిఫ్టుల్లో పనిచేసే ఏఈలతోపాటు ఫీల్డ్ వర్కర్లంతా ఆపరేషన్ ఏఈ పరిధిలో పనిచేయాల్సి ఉంటుంది. ఎఫ్ఓసీలను ఏఈల కంట్రోల్‌లోకి తీసుకురావడం మంచి పరిణామమని ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఆపరేషన్ ఏఈలు తమ పరిధిలోని ఎల్‌టీ ఫిర్యాదులను సమన్వయం చేసుకుంటూ, ఎక్కడ ఎక్కువ ఫిర్యాదులు వస్తే వాటిని ఓ అండ్ ఓ సిబ్బంది సహకారంతో పరిష్కరించే వీలుంటుంది. రాత్రి సమయంలో పని చేస్తున్న ఏఈలు రిజిస్టర్‌లో నోట్ చేసిన 50 శాతం ఎఫ్ఓసీ కేంద్రాలు తనిఖీ చేయాలి. రోజు వారీ వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడంలో సమర్థవంతమైన పనితీరు కోసం ఎఫ్ఓసీల కార్యకలాపాలను ఉన్నతాధికారులు పరిశీలిస్తుంటారు. వినియోగదారులు ఆఫీసులకు రాకుండా సాంకేతిక టెక్నాలజీతో ఆన్‌లైన్‌లో తమ సమస్యలు డిస్కం దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించుకునే అవకాశాలను విద్యుత్‌శాఖ విస్తరిస్తుంది.

గాంధీలో మూడు నెలలుగా జీతాల్లేవ్

● కాంట్రాక్టర్ల మధ్య సమన్వయ లోపం



ప్రిన్సిపల్ కార్యదర్శి ఓఎస్‌డీకి వినతి పత్రం సమర్పించిన ఐఎన్‌టీయూసీ నాయకులు

అడ్డగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో అవుట్‌సోర్సింగ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్న నర్సులు, పారిశుధ్య కార్మికులు పేషేంట్ కేర్‌లకు మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గాంధీ ఆస్పత్రిలో 10 మంది కాంట్రాక్టర్లు ఉండేవారు. ఈ కంట్రాక్టర్ల టెండర్ సమయం ముగిసిపోవడంతో ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులు, పారిశుధ్య కార్మికులకు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదు. కొత్తగా అవుట్‌సోర్స్ టెండర్ ప్రకారం మరో 9మంది కాంట్రాక్టర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ కాంట్రాక్టర్లు ఇంకా గాంధీలో సూపరింటెండెంట్ నుంచి అనుమతి తీసుకోలేదు. కొత్త కాంట్రాక్టర్లు వచ్చినప్పటికీ ఇప్పటికీ 200 మంది అవుట్‌సోర్సింగ్ నర్సులు, 200 మంది పారిశుధ్య కార్మికులు, పేషంట్ కేర్ ఉద్యోగులకు ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదు. ఒక్కొక్కరికి రూ.13,500 చొప్పున రావాల్సి ఉంది. పాత కాంట్రాక్టర్లు, కొత్త కాంట్రాక్టర్ల మధ్య సమయన్వయలోపం కారణంగా ఉద్యోగులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారం రోజుల్లో తమకు జీతాలు ఇవ్వకపోతే ప్రగతి భవన్ వద్ద ధర్నా చేస్తామని బాధిత ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

ప్రిన్సిపల్ కార్యదర్శి ఓఎస్‌డీ, కలెక్టర్‌కు వినతి

గాంధీ ఆస్పత్రిలో అవుట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలల నుంచి జీతాలు రావడం లేదని పబ్లిక్ హెల్త్- మెడికల్ ఎంప్లాయిస్ (ఐఎన్‌యూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు యూనియన్ నేతలతో కలిసి ఆయన బుధవారం రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి ఓఎస్‌డీ రామకృష్ణకు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇప్పటి వరకూ ఈఎస్ఐ, పీఎఫ్‌లు కట్ అవడంలేదని యూనియన్ నేతలు తెలిపారు.

కేంద్రంలో అధికారంలోకి వస్తే..

● ఓబీసీ న్యాయయాత్రలో మాజీ ఎంపీ వీహెచ్

బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్



ఓబీసీ న్యాయయాత్రను ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ వీహెచ్, ఎంపీ ఆర్.కృష్ణయ్య, తదితరులు

బర్కత్‌పుర/రాంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షుడు గవ్వల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్ వద్ద చేపట్టిన ఓబీసీ న్యాయయాత్రను వీహెచ్ ప్రారంభించి మాట్లాడారు. ఓబీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా ఐక్యమత్యంతో పోరాడాలన్నారు. ఎంపీ ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించాలని, జనగణనలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వాన్ని నిలదీయాలని, ఇందుకోసం అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని కోరారు. భరత్‌కుమార్ మాట్లాడుతూ బీసీల డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ఓబీసీ న్యాయయాత్ర రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తామన్నారు. న్యాయయాత్ర విద్యానగర్ బీసీ భవన్ నుంచి ఫీవర్ ఆస్పత్రి, బర్కత్‌పుర చౌరస్తా, నారాయణగూడ మీదుగా బషీర్‌బాగ్ అమ్మవారి ఆలయం వరకు జరిగింది. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, పి.సుధాకర్, నందగోపాల్, ప్రవీణ్‌ముదిరాజ్, బాలఈశ్వర్, మోదీరాందేవ్, కరుణశ్రీ, ఉదయ్‌నేత, చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రత్యేక జీవో జారీ చేసి కులగణన చేపట్టాలి

● అఖిలపక్ష కులసంఘాల సదస్సు డిమాండ్



అభివాదం తెలుపుతున్న ప్రొఫెసర్ కోదండరాం, తదితరులు

బర్కత్‌పుర, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే ప్రత్యేక జీవో జారీ చేసి రాష్ట్రంలో కులగణన ప్రక్రియ చేపట్టాలని అఖిలపక్ష కులసంఘాల సదస్సు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం కాచిగూడ అభినందన్ గ్రాండ్ హోటల్‌లో సామాజిక, ఆర్థిక, కుల సర్వే విధివిధానాల ఖరారుపై అఖిలపక్ష కులసంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. దీనికి ప్రొఫెసర్ ఎం.బాగయ్య అధ్యక్షత వహించగా జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి, తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షుడు కేపీ మురళీకృష్ణ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విశ్రాంత ఐఏఎస్ ఆకునూరి మురళి మాట్లాడుతూ కులగణన ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని అఖిలపక్ష బృందంగా వెళ్లి సీఎంను కలిసి విన్నవిద్దామన్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ కులగణన ప్రక్రియ త్వరగా చేపట్టి పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ తమ వంతు కృషి చేస్తుందన్నారు. ప్రొఫెసర్ మురళీమనోహర్ మాట్లాడుతూ కులగణన త్వరగా చేపట్టకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ కులగణనపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. కుల సర్వే తీర్మానంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ ప్రభంజన్‌కుమార్ పాల్గొన్నారు.

16 అంశాలకు స్టాండింగ్ కమిటీలో ఆమోదం

(5వ పేజీ తరువాయి)

అభివృద్ధి చేపట్టనున్నారు.

- రూ. 5.17 కోట్ల అంచనా వ్యయంతో రెహ్మత్‌నగర్ పీజేఆర్ విగ్రహం జంక్షన్ అభివృద్ధికి ఈ-టెండర్లను పిలవనున్నారు.
- ఇవి కాకుండా టేబుల్ ఐటమ్స్‌గా బాలాజీనగర్ నుంచి బీఎస్ఎన్ఎల్ ఓపెన్ ల్యాండ్ వరకు రూ.599 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే వరద నీటి కాలువ నిర్మాణానికి అనుమతించారు. బంజారాహిల్స్‌లో వైకుంఠ మహాప్రస్థానం నిర్వహణ మెసర్స్ ఫెనిక్స్ ఫౌండేషన్‌కు అప్పగిస్తూ ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు.

పాతచెన్నూరు మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు కన్నుమూత



డాక్టర్ సుధాకర్‌రావు (ఫైల్)

పెద్దవంగర/పాలకుర్తి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పాత చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి) నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు మాజీ ఛైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు(74) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర దేవాదాయశాఖ మాజీ మంత్రి, దివంగత నెమురుగొమ్ముల యతిరాజారావు-ఉమ్మడివరంగల్ మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ విమలాదేవి దంపతులకు 1950 ఏప్రిల్ 3న సుధాకర్‌రావు జన్మించారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కూతురు కార్తీక, కుమారుడు వెంకటఅనంతరావు ఉన్నారు. సుధాకర్‌రావు మృతితో పాలకుర్తి నియోజకవర్గంతో పాటు స్వస్థలమైనప పెద్దవంగర మండలంలో విషాదం అలముకుంది. గురువారం ఆయన అంత్యక్రియల నిర్వహణకు స్వగ్రామమైన పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సుధాకర్‌రావు మృతి పట్ల మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య సంతాపం తెలిపి.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.



మాట్లాడుతున్న హేమంత్ కేశవ్ పాటిల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారం పంపాలి

● అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమాచారాన్ని సకాలంలో పంపించాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆర్వోలు, ఏఆర్వోలు, పోలీసు అధికారులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో నార్త్‌జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) కదివరన్

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) కదివరన్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పీఎం సూరజ్ పోర్టల్‌ను బుధవారం ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీలో వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తపేట్‌లోని సురభి ఎలైట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర పథకాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం కృష్ణన్, యూబీఐ జనరల్ మేనేజర్ రఘునాథ్‌రెడ్డి, ఎల్‌డీఎం జీఎం సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

హోలీ పండుగకు ప్రత్యేక రైళ్లు

సికింద్రాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): హోలీ పండుగను పురస్కరించుకుని వివిధ మార్గాల్లో కొన్ని ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు దక్షిణమధ్యరైల్వే అధికారులు తెలిపారు.

- చాప్రా-సికింద్రాబాద్ స్పెషల్(రైల్ నెంబర్: 05051) మార్చి 30వ తేదీ(శనివారం) తెల్లవారుజామున 3.50గంటలకు చాప్రా నుంచి బయల్దేరి, ఆదివారం సాయంత్రం 4.35 గంటలకు సికింద్రాబాద్ చేరుతుంది.
- సికింద్రాబాద్- చాప్రా స్పెషల్(రైల్ నెంబర్: 05052) ఏప్రిల్ 1వ తేదీ(సోమవారం) రాత్రి 9గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, బుధవారం మధ్యాహ్నం 2.20 గంటలకు చాప్రా చేరుతుంది.
- గోరఖ్‌పూర్-మహబూబ్‌నగర్ స్పెషల్(రైల్ నెంబర్: 05303) మార్చి 23వ తేదీ(శనివారం) ఉదయం 8.30గంటలకు గోరఖ్‌పూర్ నుంచి బయల్దేరి ఆదివారం రాత్రి 7.30గంటలకు మహబూబ్‌నగర్ చేరుతుంది.
- మహబూబ్‌నగర్-గోరఖ్‌పూర్ స్పెషల్(రైల్ నెంబర్: 05304) మార్చి 25వ తేదీ(సోమవారం) సాయంత్రం 6గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బయల్దేరి, బుధవారం ఉదయం 9గంటలకు గోరఖ్‌పూర్ చేరుతుంది.

అరుణ భిక్షుకు ప్రతిభా పురస్కారం



అరుణ భిక్షు

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తోన్న 19మంది మహిళలకు ప్రతిభా పురస్కారాలను బుధవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో నృత్యం విభాగం నుంచి ప్రముఖ నాట్యాచార్యులు, హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ(హెచ్‌సీయూ) ప్రొఫెసర్ అరుణ భిక్షును ఎంపిక చేశారు. అవార్డు గ్రహీతలకు త్వరలో ప్రశంసాపత్రంతోపాటు లక్ష రూపాయల నగదును బహూకరించనున్నట్లు తెలంగాణ స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అరుణ భిక్షు హెచ్‌సీయూ, స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డ్యాన్స్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు.

స్టార్ ఆస్పత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం



అవార్డును అందజేస్తున్న ఆనంద్, డాక్టర్లు

రాయదుర్గం, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కిడ్నీలు పనిచేయని వారు కిడ్నీ మార్పిడి ద్వారా అందరిలాగే సాధారణ జీవితం గడిపే అవకాశం ఉందని ప్రముఖ మూత్రపిండ మార్పిడి నిపుణులు డాక్టర్ శ్రీధర్ అన్నారు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ ఆస్పత్రిలో బుధవారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టార్ సెలబ్రిటీ-2024 అవార్డులను ప్రదానం చేశారు. డాక్టర్ జ్యోత్స్న కిడ్నీ వ్యాధి, చికిత్సలపై అవగాహన కల్పించారు. డాక్టర్ మాలకొండయ్య మాట్లాడుతూ కిడ్నీ సమస్యలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. తనకు కిడ్నీ మార్పిడి జరిగాక 12 పుస్తకాలు రచించి కేంద్ర సాహితీ పురస్కారం అందుకున్నానని కవి, రచయిత వారాల ఆనంద్ పేర్కొన్నారు. ఐదేళ్ల కింద కిడ్నీ మార్పిడి చేయించుకుని సాధారణ జీవితం గడుపుతున్నానని, ఇటీవల స్టాఫ్‌నర్సు ఉద్యోగం వచ్చిందని రైతు కుటుంబానికి చెందిన విజయలక్ష్మి కార్యక్రమంలో వివరించారు. అనంతరం కిడ్నీ మార్పిడి చేసుకొని సాధారణ జీవితం గడుపుతున్న పలువురిని డాక్టర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

హైదరాబాద్ కేంద్రంగా...

నేటి నుంచి గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవాలు

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం నుంచి హైదరాబాద్ శివార్లలోని హార్ట్‌ఫుల్‌నెస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో గ్లోబల్ స్పిరిచ్యువాలిటీ మహోత్సవాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో శంకర్ మహదేవన్, కుమారేష్ రాజగోపాలన్, శశాంక్ సుబ్రమణ్యం ఆధ్యాత్మిక సంగీత ప్రదర్శన ఇవ్వనున్నారు. నాలుగు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆధ్యాత్మిక ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 15న హాజరవుతున్నారు. "అంతర్గత శాంతి నుంచి ప్రపంచ శాంతికి" అనే నినాదంతో ఈ ఉత్సవాలను చేపడుతున్నారు. రామకృష్ణ మిషన్, పరమార్థ నికేతన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్, మాతా అమృతానందమయి మఠం, హైదరాబాద్ ఆర్చ్ బిషప్, రెవ్ కార్డినల్ ఆంథోనీ పూలా, చినజీయర్ స్వామి, బ్రహ్మకుమారీలు, పతంజలి యోగపీఠం వంటి కొన్ని సంస్థలు ఇందులో భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి.

మారని నీతూబాయి తీరు..!

● 20 కిలోల గంజాయి, రూ.20 లక్షల నగదు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నానక్‌రాంగూడలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న మహిళను సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గచ్చిబౌలి నానక్‌రాంగూడకు చెందిన నీతూబాయి కిరాణా దుకాణం నిర్వహించేది. గచ్చిబౌలి చుట్టు పక్క ప్రాంతాల్లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వలసకార్మికులు, యువతకు కిరణాషాపు మాటున గుట్టుగా గంజాయి సరఫరా చేస్తున్నది. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు బుధవారం రాత్రి దాడి చేసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నీతూబాయి ఇంట్లో సోదాలు నిర్వహించిన ఎస్ఓటీ పోలీసులు 20 కిలోల గంజాయి, రూ.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. గతంలోనూ రెండుసార్లు గంజాయి అమ్ముతూ నీతూబాయి, ఆమె కుటుంబ సభ్యులు నార్కోటిక్ పోలీసులకు పట్టుబడ్డారు. రూ.4 కోట్ల ఆస్తులను కూడా పోలీసులు జప్తు చేశారు. అయినా, పద్ధతి మార్చుకోకుండా మళ్లీ గంజాయి అమ్ముతూ పోలీసులకు చిక్కడం గమనార్హం.

మ్యాట్రీమోనీ పేరుతో మోసాలు.. దంపతుల అరెస్ట్

హైదరాబాద్ సిటీ, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): మ్యాట్రీమోనీ సైట్‌లో మహిళల వివరాలు సేకరిస్తూ పెళ్లిపేరుతో మోసాలకు పాల్పడుతున్న దంపతులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్లకు చెందిన రంజిత్ అలియాస్ రాకేష్, సంధ్యలు బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి ఫీర్జాదిగూడలో నివాసముంటున్నారు. తెలుగు మ్యాట్రీమోనీలో పెళ్లి కోసం అప్‌లోడ్ చేసుకున్న మహిళల ప్రొఫైల్స్‌ను సేకరించిన రంజిత్ వారితో పరిచయం పెంచుకుంటూ వారిని నమ్మించేవాడు. కట్నం, కానుకల పేరుతో అందినకాడికి దండుకొని ఉడాయించేవాడు. అలా పలువురు మహిళలను మోసం చేసి భారీగా డబ్బు దండుకున్నాడు. బాధిత మహిళల ఫిర్యాదు మేరకు పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

స్పోర్ట్స్

హైదరాబాద్ ● గురువారం 14 మార్చి 2024

ధనాధన్ పండుగకు రంగం సిద్ధమైంది. వేసవి వినోదంలో విశ్వవ్యాప్తంగా అత్యుత్తమ క్రీడా సంబరంగా నిలిచే ఇండియన్ ప్రీమియర్ లీగ్ వచ్చేస్తోంది. ప్రపంచంలోని క్రికెటర్లంతా ఒక్కచోట చేరి సందడి చేసే ఐపీఎల్ మరో ఎనిమిది రోజుల్లో మొదలవనుంది. ఈ మెగా లీగ్‌లో సత్తా చాటేందుకు ఆయా జట్లు ఇప్పటికే తమ అస్త్రాలకు పదును పెడుతున్నాయి. టైటిలే లక్ష్యంగా ఆటగాళ్లంతా కఠోరమైన ప్రాక్టీస్ సెషన్స్‌లో మునిగితేలుతూ, ప్రత్యర్థి జట్ల బలాబలాలపై వ్యూహరచనలు చేస్తూ లీగ్‌కు సన్నద్ధమవుతున్నారు.

ఐపీఎల్ 8 రోజుల్లో..

వేసవి వినోదం.. ధనాధన్‌కు సిద్ధం



ఆ'పాత' స్టయిల్లో..

ఐపీఎల్ అనగానే అభిమానులకు గుర్తొచ్చేది మహేంద్ర సింగ్ ధోనీ. లీగ్‌లో అత్యంత పాపులర్ జట్టు అయిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు సారథి. ఈసారి మహీని కొత్త పాత్రలో చూడబోతున్నారంటూ ఇటీవల ఓ సంచలన పోస్ట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. అంటే... ఈమారు ధోనీ మైదానంలో ఆటగాడిగా గాకుండా జట్టుకు మెంటార్‌గా బరిలోకి దిగనున్నాడా? ఇక మహీ విన్యాసాలు చూడలేమా? అంటూ అనేకమంది అభిమానులు ఆ పోస్ట్‌తో గందరగోళానికి గురయ్యారు. ఎలాంటి పాత్రలో కనిపిస్తాడన్న విషయంపై ఇంకా స్పష్టత రాకపోయినా..ధోనీ మాత్రం ఇప్పటికే సీఎస్‌కే జట్టుతో కలసిపోయాడు. అయితే, ప్రతిసారీ తనదైన హెయిర్ స్టైల్స్‌తో ప్రయోగాలు చేసే ధోనీ మునుపటి తరహాలో అభిమానులను కనువిందు చేయనున్నాడు. తాను అంతర్జాతీయ క్రికెట్ ఆరంభించినప్పుడు పొడవైన జుత్తుతో కనిపించి అప్పట్లో అందరిచూపును తనవైపు తిప్పుకొన్న ధోనీ.. ఈ సీజన్‌లో కూడా అలాగే కనిపించనున్నాడు. పొడవాటి జుట్టుతో తలకు ఎర్రటి బంధనా కట్టుకొని మహీ ప్రాక్టీస్ చేస్తున్న ఫొటోను సీఎస్‌కే సోషల్ మీడియాలో పోస్టు చేసింది. దీన్ని చూసిన అభిమానులు పాత రోజులను గుర్తు చేసుకొంటూ సంబరపడుతున్నారు.

అన్ని మ్యాచ్‌లకూ అందుబాటులో..



బెయిర్‌స్టో

ఈ సీజన్ ఐపీఎల్ మొత్తానికి ఇంగ్లండ్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు బెయిర్‌స్టో అందుబాటులో ఉండనున్నాడు. భారత్‌తో ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ ఇటీవలే ముగియడంతో.. ఇంగ్లండ్ ఆటగాళ్లందరూ స్వదేశానికి వెళ్లారు. అయితే, ధర్మశాలలో జరిగిన ఆఖరి టెస్టు సందర్భంగా.. ఐపీఎల్‌లో ఆడే క్రికెటర్లపై ఇంగ్లిష్ బోర్డుతో బీసీసీఐ అధికారులు చర్చించారు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా స్టోక్స్, రూట్, మార్క్ ఉడ్ మెగా లీగ్‌కు పూర్తిగా దూరమయ్యారు. కానీ, బెయిర్‌స్టో సీజన్ మొత్తానికి అందుబాటులో ఉండనున్నాడు. అతడు ఈ నెల 18 లేదా 19న భారత్‌కు వస్తాడని ఐపీఎల్ వర్గాలు తెలిపాయి. కాగా, బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా ఉన్న వసీమ్ జాఫర్‌ను తప్పించిన కింగ్స్.. ఆ బాధ్యతలను క్రికెట్ డైరెక్టర్‌గా నియమితుడైన బంగర్‌కు అప్పగించనుంది.

వైజాగ్‌లో పంత్ బృందం సాధన



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకొన్న రిషబ్ పంత్.. 14 నెలల తర్వాత మళ్లీ మైదానంలోకి అడుగు పెట్టనున్నాడు. ఈనెల 22 నుంచి జరిగే ఐపీఎల్‌లో ఆడేలా పంత్‌కు బీసీసీఐ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీంతో పంత్ తన జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌తో కలిసి విశాఖపట్నం స్టేడియంలో సన్నాహకాలు మొదలుపెట్టాడు. ఈసారి ఐపీఎల్‌లో తొలి దశ షెడ్యూల్‌లో భాగంగా వైజాగ్‌ను తన హోంగ్రౌండ్‌గా ఢిల్లీ ఎంచుకున్న సంగతి తెలిసిందే. దీంతో మంగళవారమే వైజాగ్ చేరుకున్న పంత్.. జట్టు ఆటగాళ్లు ఇషాంత్ శర్మ, సుమిత్, కుమార్ కుశాగ్రతో కలిసి ఇక్కడి స్టేడియంలో బుధవారం ప్రాక్టీస్ చేశాడు. ఇన్నాళ్లకు ఇలా బ్యాట్ పడుతుండడంతో.. తాను మళ్లీ అరంగేట్రం చేస్తున్నానన్న భావన కలుగుతుందని ఈ సందర్భంగా పంత్ అన్నాడు. వైజాగ్ స్టేడియంలో ఈనెల 31న చెన్నైతో, వచ్చే నెల 3న కోల్‌కతాతో ఢిల్లీ మ్యాచ్‌లు ఆడనుంది.

ఐపీఎల్ నుంచి బ్రూక్ అవుట్

న్యూఢిల్లీ: ఐపీఎల్ ఆరంభానికి ముందు ఢిల్లీ జట్టుకు గట్టి షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆటగాడు, యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ వ్యక్తిగత కారణాల రీత్యా లీగ్ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించాడు. గతేడాది వేలంలో ఏకంగా రూ. 13.23 కోట్లు వెచ్చించి బ్రూక్‌ను సన్‌రైజర్స్ కొనుక్కుంది. అయితే, 11 మ్యాచుల్లో 190 పరుగులే చేయడంతో అతడిని ఈసారి సన్‌రైజర్స్ వదులుకొంది. దీంతో వేలంలోకి వచ్చిన బ్రూక్‌ను ఈసారి ఢిల్లీ జట్టు రూ. 4 కోట్లకు తీసుకుంది. 'తన కెరీర్ ఎదుగుదలలో కీలకపాత్ర పోషించిన బామ్మ గతనెలలో చనిపోయింది. ఈ విషాదకర సమయంలో నేను కుటుంబంతో గడపడం ఎంతో ముఖ్యం. అందుకే ఐపీఎల్‌లో ఆడడం లేదు' అని 25 ఏళ్ల బ్రూక్ తెలిపాడు.

ఫైనల్లో ఢిల్లీ

- షఫాలీ అదిరే షో
- 7 వికెట్లతో గుజరాత్ చిత్తు



షఫాలీ వర్మ (71)

న్యూఢిల్లీ: డాషింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ (37 బంతుల్లో 7 ఫోర్లు, 5 సిక్స్‌లతో 71) శివాలెత్తడంతో.. లీగ్ దశను అగ్రస్థానంతో ముగించిన ఢిల్లీ క్యాపిటల్స్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. డబ్ల్యూపీఎల్‌లో బుధవారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ 7 వికెట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను చిత్తు చేసింది. తొలుత గుజరాత్ 20 ఓవర్లలో 126/9 స్కోరు చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు ఎంచుకొన్న జెయింట్స్ 50/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో భారతి ఫుల్మాలి (42), కేథరిన్ బ్రైస్ (28 నాటౌట్) ఆరో వికెట్‌కు 68 పరుగుల భాగస్వామ్యంతో జట్టుకు గౌరవప్రద స్కోరు అందించారు. కాప్, శిఖా పాండే, మిన్నూ మణి తలో 2 వికెట్లు పడగొట్టారు.

ఎడాపెడా బాదుడే..: గుజరాత్ బౌలర్లను షఫాలీ ఉతికి ఆరేయడంతో.. ఛేదనలో ఢిల్లీ 13.1 ఓవర్లలో 3 వికెట్లకు 129 పరుగులు చేసి నెగ్గింది. 4వ ఓవర్‌లో లానింగ్ (18) రనౌట్ కాగా.. క్యాప్సీ (0)ని తనూజ క్యాచవుట్ చేసింది. కానీ, షఫాలీ దూకుడుగా ఆడగా.. జెమీమా రోడ్రిగ్స్ (38 నాటౌట్) ఆమెకు చక్కని సహకారం అందించింది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 55 బంతుల్లో 94 పరుగులు జోడించడంతో.. ఢిల్లీ అలవోకగా నెగ్గింది. విజయానికి 2 పరుగులు కావాల్సి ఉండగా.. వర్మను తనూజ అవుట్ చేసినా.. రోడ్రిగ్స్ బౌండ్రీతో మ్యాచ్‌ను ఫినిష్ చేసింది.

సంక్షిప్త స్కోర్లు

గుజరాత్: 20 ఓవర్లలో 126/9 (భారతి 42, బ్రైస్ 28 నాటౌట్; కాప్ 2/17, మణి 2/9).

ఢిల్లీ: 13.1 ఓవర్లలో 129/3 (షఫాలీ 71, జెమీమా 38 నాటౌట్; తనూజ 2/20).



మిన్నూ మణి (2-0-9-2)

రేపటి ఎలిమినేటర్‌లో ముంబై X బెంగళూరు

లీగ్ దశలో ఆడిన 8 మ్యాచ్‌ల్లో 6 నెగ్గిన ఢిల్లీ.. మొత్తం 12 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. 10 పాయింట్లతో ముంబై రెండో స్థానాన్ని, 8 పాయింట్లతో బెంగళూరు మూడో స్థానాన్ని ఖరారు చేసుకొన్నాయి. నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచిన యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్ టోర్నీ నుంచి అవుటయ్యాయి. ప్లేఆఫ్స్ రూల్స్ ప్రకారం టేబుల్ టాపర్ ఢిల్లీ నేరుగా టైటిల్ పోరుకు అర్హత సాధించగా.. తర్వాతి స్థానాల్లో నిలిచిన ముంబై, బెంగళూరు జట్లు శుక్రవారం జరిగే ఎలిమినేటర్‌లో తలపడనున్నాయి. ఇందులో నెగ్గిన టీమ్.. ఆదివారం ఫైనల్లో ఢిల్లీని ఢీకొననుంది.

బుమ్రాను దాటి.. టాప్‌లోకి



టెస్టుల్లో నెం.1 బౌలర్‌గా అశ్విన్

మళ్లీ టాప్‌టెన్‌లోకి రోహిత్

దుబాయ్: ఇంగ్లండ్‌తో ధర్మశాల మ్యాచ్‌లో తొమ్మిది వికెట్లు పడగొట్టి తన వందో టెస్టును చిరస్మరణీయం చేసుకున్న టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ర్యాంకింగ్స్‌లో టాప్ లేపాడు. ఐసీసీ బుధవారం ప్రకటించిన టెస్టు ర్యాంకింగ్స్ బౌలర్ల జాబితాలో సహచరుడు బుమ్రాను వెనక్కినెట్టి నెంబర్‌వన్ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. 870 పాయింట్లతో అగ్రపీఠాన నిలిచిన అశ్విన్.. టెస్టుల్లో టాప్ ర్యాంక్‌ను అందుకోవడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఇక, ఇప్పటిదాకా టాప్‌గా ఉన్న బుమ్రా.. 847 పాయింట్లతో ఆసీస్ బౌలర్ హాజెల్‌వుడ్‌తో కలిసి రెండోస్థానాన్ని పంచుకున్నాడు. రబాడ 4, కమిన్స్ 5వ ర్యాంకులో ఉన్నారు. కుల్దీప్ యాదవ్ ఏకంగా 15 స్థానాలు మెరుగై 16వ ర్యాంక్‌లో నిలిచాడు. టీమిండియా సారథి రోహిత్ శర్మ బ్యాటర్ల జాబితాలో ఐదు స్థానాలు ఎగబాకి 6వ ర్యాంక్‌కు చేరి మళ్లీ టాప్‌టెన్‌లోకి వచ్చాడు. యశస్వీ జైస్వాల్ రెండుస్థానాలు మెరుగై 8వ, గిల్ 20వ ర్యాంకుల్లో ఉన్నారు. కేన్ విలియమ్సన్ నెం.1 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఆల్‌రౌండర్లలో జడేజా టాప్, అశ్విన్ 2వ ర్యాంక్‌లను నిలబెట్టుకోగా, అక్షర్ పటేల్ 6వ స్థానానికి పడిపోయాడు.

సహజ, రష్మిక శుభారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఐటీఎఫ్ 35కే మహిళల టెన్నిస్ టోర్నమెంట్‌లో తెలుగు క్రీడాకారిణులు సహజ, శ్రీవల్లి రష్మిక ప్రీక్వార్టర్స్ చేరారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో సహజ 6-3, 6-1తో జీల్ దేశాయ్‌పై, రష్మిక 6-3, 6-0తో ఇరినా (రొమేనియా)పై గెలిచారు. డబుల్స్‌లో రష్మిక-వైదేహి జోడీ క్వార్టర్స్‌కు దూసుకెళ్లింది.

కాలికట్‌కు ఢిల్లీ షాక్

చెన్నై: ప్రైమ్ వాలీబాల్ లీగ్ సీజన్-3లో టేబుల్ టాపర్ కాలికట్ హీరోస్‌కు ఢిల్లీ తూఫాన్స్ జట్టు షాకిచ్చింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ 3-1తో కాలికట్‌పై విజయం సాధించింది.

ప్రీక్వార్టర్స్‌కు సాత్విక్ జోడీ

- లక్ష్యసేన్, అశ్విని జంట ముందంజ
- ప్రియాన్షు ఇంటికి ● ఆల్ ఇంగ్లండ్ ఓపెన్

బర్మింగ్‌హామ్: ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ముందంజ వేసింది. బుధవారం జరిగిన పురుషుల డబుల్స్ తొలిరౌండ్లో టాప్‌సీడ్ సాత్విక్ జంట 21-18, 2-14తో మహ్మద్ ఎహ్‌సాన్/హెండ్రా సెతివాన్ ద్వయాన్ని చిత్తుచేసి ప్రీక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. సింగిల్స్‌లో లక్ష్యసేన్ 21-14, 21-14తో మాగ్నస్ జోహాన్సెసెన్ (డెన్మార్క్)పై, మహిళల డబుల్స్‌లో అశ్విని/తనీషా జోడీ 21-13, 21-18తో యెంగ్ టింగ్-యెంగ్ పుయి లామ్ (హాంకాంగ్)పై గెలిచి ప్రీక్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. కాగా, యువ షట్లర్ ప్రియాన్షు రజావత్ 19-21, 21-11, 9-21తో చికో వార్డోయో (ఇండోనేసియా) చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు.

పోరాడుతున్న విదర్భ

రెండో ఇన్నింగ్స్‌లో 248/5

విజయానికి 5 వికెట్ల దూరంలో ముంబై



కరుణ్ నాయర్ (74)

ముంబై: బ్యాటింగ్‌కు కష్టంగా మారిన పిచ్‌పై కరుణ్ నాయర్ (74), కెప్టెన్ అక్షయ్ వాడ్కర్ (56 బ్యాటింగ్) అర్ధ శతకాలు నమోదు చేయడంతో.. ముంబైతో రంజీ ఫైనల్లో విదర్భ పోరాడుతోంది. 538 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజైన బుధవారం ఓవర్‌నైట్ స్కోరు 10/0తో రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన విదర్భ ఆట ముగిసేసరికి 5 వికెట్లకు 248 పరుగులు చేసింది. అక్షయ్‌తోపాటు హర్ష్ దూబే (11) క్రీజులో ఉన్నాడు. ఆఖరిరోజు విజయానికి విదర్భకు 290 పరుగులు కావాల్సి ఉండగా.. ముంబై 5 వికెట్ల దూరంలో ఉంది. అథర్వ (32), అమన్ (32), ధ్రువ్ (28) ఎక్కువసేపు క్రీజులో నిలవలేక పోయారు. 133/4తో ఇబ్బందుల్లో పడిన సమయంలో నాయర్, అక్షయ్ ఐదో వికెట్‌కు 90 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. అయితే, కరుణ్‌ను ముషీర్ అవుట్ చేయడంతో.. ముంబై మ్యాచ్‌పై పట్టుబిగించింది. తనుష్, ముషీర్ చెరో 2 వికెట్లు తీశారు. వికెట్ స్పిన్నర్లకు సహకరిస్తున్న తీరు చూస్తుంటే ముంబై 42వసారి రంజీ విజేతగా నిలిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తుండగా.. విదర్భ నెగ్గాలంటే అద్భుతం జరగాల్సిందే. ముంబై 224, 418 స్కోర్లు చేయగా.. తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 105 రన్స్‌కు కుప్పకూలింది.

బిజినెస్

మార్కెట్‌పై 'బేర్' పంజా

రూ.14 లక్షల కోట్లు ఫట్.. సెన్సెక్స్ 906 పాయింట్లు డౌన్

- 22,000 కిందికి జారిన నిఫ్టీ
- చిన్న, మధ్య స్థాయి సూచీల భారీ పతనం

ముంబై: బేర్ దెబ్బకు షేరు బేజారైంది. బుధవారం మధ్యాహ్నం నుంచి మదుపరులు అమ్మకాలను హోరెత్తించడంతో సూచీలన్నీ కుప్పకూలాయి. ఒకదశలో సెన్సెక్స్ 1,152 పాయింట్లకు పైగా పతనమై 72,515.71 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 906.07 పాయింట్ల నష్టంతో 72,761.89 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 338 పాయింట్లు క్షీణించి 21,997.70 వద్దకు జారుకుంది. చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్లు చితికిపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ ఏకంగా 5.11 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 4.20 శాతం నష్టాన్ని చవిచూశాయి. క్రితం రెండు సెషన్లలోనూ భారీగా నష్టపోయిన బీఎస్ఈ ఎస్ఎంఈ ఐపీఓ సూచీ మరో 5.53 శాతం పతనమైంది. అన్ని రంగాల సూచీలూ నేలచూపులు చూశాయి. యుటిలిటీస్ ఇండెక్స్ ఏకంగా 7.21 శాతం నష్టపోగా.. మెటల్ 5.75 శాతం, సర్వీసెస్ 5.71 శాతం, టెలికాం 5.45 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 5.16 శాతం క్షీణించాయి. కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ సూచీలు 4 శాతానికి పైగా తగ్గాయి.



భారీ క్షీణత ఫలితంగా రూ.13.47 లక్షల కోట్ల మార్కెట్ సంపద ఆవిరైంది. దాంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ సంపద రూ.372.16 లక్షల కోట్లకు (4.49 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. గడిచిన మూడు ట్రేడింగ్ సెషన్లలో సంపద రూ.20 లక్షల కోట్లకు పైగా తరిగిపోయింది.

గడిచిన మూడు రోజుల్లో ఎస్ఎంఈ సూచీల నష్టం(%)

వారం	స్మాల్‌క్యాప్	మిడ్‌క్యాప్	ఎస్ఎంఈ ఐపీఓ
సోమ	2.01	0.24	3.28
మంగళ	2.11	1.31	4.67
బుధ	5.11	4.20	5.53
మొత్తం	9.23	5.75	13.48

మార్కెట్ పతనానికి కారణాలేంటి..?

అంతర్జాతీయ మార్కెట్ల ధోరణి సానుకూలంగా ఉన్నప్పటికీ, చిన్న మధ్య స్థాయి కంపెనీల షేర్లలో రిస్క్-రిటర్న్ నిష్పత్తి ప్రతికూలంగా మారడంతోపాటు ఈ సెగ్మెంట్లో చాలా కంపెనీల షేర్లు అధిక ధరల వద్ద ట్రేడవుతుండటం మార్కెట్ పతనానికి ప్రధాన కారణమైందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ అన్నారు.

గత నవంబరు నుంచి కొనసాగుతున్న ర్యాలీ కారణంగా చాలా షేర్లు ప్రీమియం ధరల వద్ద ట్రేడవుతున్నాయి. మార్కెట్‌ను మరింత ముందుకు నడిపించే సానుకూలాంశాలు లోపించడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే ప్రక్రియ అంచనాల కంటే జాప్యం కావచ్చన్న ఆందోళనల నేపథ్యంలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు మళ్లీ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. దీనికి తోడు మంగళవారం విడుదలైన రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామికోత్పత్తి గణాంకాలు నిరాశాజనకంగా ఉండటం కూడా ట్రేడింగ్ సెంటిమెంట్‌ను పూర్తి ప్రతికూలంగా మార్చినట్టు విశ్లేషకులు అన్నారు.

మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీకి స్మాల్‌క్యాప్ షేర్లలో బబుల్‌కు లింక్ దొరికింది. ఈ కేసులో దుబాయ్ కేంద్రంగా హవాలా కార్యకలపాలు నిర్వహిస్తున్న హరిశంకర్ టిబ్రేవాలాకు చెందిన డీమ్యాట్ అకౌంట్లలోని రూ.1,100 కోట్ల విలువైన షేర్లను ఈడీ జప్తు చేసింది. టిబ్రేవాలా, అతని కంపెనీలు 30కి పైగా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారు. ఈడీ చర్యల నేపథ్యంలో ఈ కంపెనీల షేర్లన్నీ భారీగా పతనమవవడం కూడా మార్కెట్ నష్టాలకు ఓ కారణమైంది.

ఐటీసీలో 3.5 శాతం వాటా విక్రయించిన బీఏటీ

ఎఫ్ఎంసీజీ నుంచి హోటళ్ల వరకు పలు వ్యాపారాల్లోకి విస్తరించిన ఐటీసీ లిమిటెడ్‌లో 3.5 శాతం వాటాకు సమానమైన 43.68 కోట్ల షేర్లను బ్రిటిష్ అమెరికన్ టొబాకో (బీఏటీ) పీఎల్‌సీ రూ.17,485 కోట్లకు విక్రయించింది. ఓపెన్ మార్కెట్లో బ్లాక్‌డీల్స్ ద్వారా ఈ వాటా విక్రయం జరిగింది. మొత్తం 48 విడతల్లో జరిగిన ఈ లావాదేవీలో ఒక్కో షేరును సగటున రూ.400.25కు విక్రయించింది. ఐటీసీలో బీఏటీ అతి పెద్ద వాటాదారు. ఈ లావాదేవీ తర్వాత ఐటీసీలో బీఏటీ 29 శాతం నుంచి 25.5 శాతానికి తగ్గింది.

ఐపీఓ అప్‌డేట్స్

రీసైకిల్డ్, వర్జిన్ ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ సంస్థ రుంగ్టా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఐపీఓకు అనుమతి కోరుతూ ప్రాథమిక ముసాయిదా పత్రాలను సమర్పించింది. ఐపీఓలో భాగంగా కంపెనీ ఒక్కొక్కటీ రూ.10 ముఖ విలువ కలిగిన 38 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌లో లిస్ట్ కావాలనుకుంటోంది.

పాపులర్ వెహికిల్స్ ఐపీఓ రెండో రోజు ముగిసేసరికి, ఇష్యూ సైజులో 45 శాతానికి సమానమైన షేర్ల కొనుగోలుకు బిడ్లు లభించాయి.

చిన్న షేర్లపై బుచ్ ఎఫెక్ట్!

సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ సోమవారం ఓ సదస్సులో పాల్గొన్న సందర్భంగా చిన్న, మధ్య తరహా సంస్థల (ఎస్ఎంఈ) షేర్ల ధరల్లో అవకతవకలు జరుగుతున్నట్లు సంకేతాలందాయని చేసిన వ్యాఖ్యలు స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లలో భారీ అమ్మకాలకు తెరలేపాయి. బుచ్ వ్యాఖ్యల నేపథ్యంలో గడిచిన మూడు ట్రేడింగ్ సెషన్లలో ఎస్ఎంఈ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. తాజా ట్రేడింగ్ సెషన్‌లో తరిగిపోయిన దాదాపు రూ.14 లక్షల కోట్ల సంపదలో రూ.6 లక్షల కోట్ల నష్టానికి ఎస్ఎంఈ షేర్లలో అమ్మకాలే కారణం.

అదానీ గ్రూప్‌నకు రూ.1.12 లక్షల కోట్ల నష్టం

అదానీ గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల షేర్లు బుధవారం నష్టపోయాయి. బీఎస్ఈలో అదానీ టోటల్ గ్యాస్ 9.50 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 9.07 శాతం, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 8.54 శాతం, ఎన్‌డీటీవీ 7.92 శాతం, అదానీ పోర్ట్స్ 6.97 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 6.91 శాతం, ఏసీసీ 6.87 శాతం, అదానీ పవర్ 4.99 శాతం, అంబుజా సిమెంట్స్ 4.58 శాతం, అదానీ విల్మర్ 4.25 శాతం క్షీణించాయి. దాంతో గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజులోనే రూ.1.12 లక్షల కోట్లకు పైగా తరిగిపోయింది.

శామీర్‌పేట్ సమీపంలో హెరిటేజ్ యూహెచ్‌టీ ప్లాంట్

హైదరాబాద్: పాలు, పాల సంబంధిత ఉత్పత్తుల తయారీలోని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ శామీర్‌పేట్ మండలంలోని సంపన్‌బోల్ గ్రామంలో కొత్త అల్ట్రా హై టెంపరేచర్ (యూహెచ్‌టీ) మిల్క్ ప్లాంట్‌ను ప్రారంభించింది. ఈ కొత్త ప్లాంట్‌లో యూహెచ్‌టీ పాలతో పాటు మిల్క్‌షేక్‌లు, ఫ్లేవర్డ్ లస్సీ, రిచ్ కోల్డ్ కాఫీ, తాజా మజ్జిగ వంటివి తయారుచేయనున్నట్టు పేర్కొంది. ఈ ప్లాంట్‌లో ప్రవేశపెట్టిన అత్యాధునిక సిగ్ ప్యాకేజింగ్ టెక్నాలజీతో మారుతున్న మార్కెట్ ధోరణులకు అనుగుణంగా వేగంగా ఉత్పత్తులు అందించగలుగుతామని తెలిపింది.

ఎయిర్‌బస్‌తో సైయెంట్ ఒప్పందం

హైదరాబాద్: ఎయిర్‌బస్ సంస్థతో క్యాబిన్, కార్గో ఇంజనీరింగ్‌కు సంబంధించి ఒక ఒప్పందంపై సంతకాలు చేసినట్టు హైదరాబాద్‌కు చెందిన సైయెంట్ కంపెనీ ప్రకటించింది. ఈ ఒప్పందం అనంతరం ఎయిర్‌బస్ కంపెనీ తన ఇంటెలిజెంట్ కోర్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫారం (ఐసీఎంపీ) తయారీలో భాగస్వామిగా సైయెంట్‌ను ఎంపిక చేసుకుంది. తమ సామర్థ్యాలను గుర్తించి భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధి కార్యక్రమంలో తమను భాగస్వామిగా చేర్చుకున్నందుకు సైయెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ కార్తికేయన్ నటరాజన్ ఎయిర్‌బస్‌కు ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్ మొబిలిటీ ప్రోత్సాహానికి కొత్త పథకం

న్యూఢిల్లీ: దేశంలో విద్యుత్ వాహనాల ప్రోత్సాహానికి భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఒక కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి నాలుగు నెలల కాలానికి ఈ పథకానికి రూ.500 కోట్ల మూలధన నిధులను ప్రకటించింది. ఇది టూ వీలర్లు, త్రీవీలర్లకు వర్తిస్తుంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఫేమ్ 2 పథకం గడువు మార్చి 31వ తేదీతో ముగియనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే ఇ-మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ని ప్రకటిస్తూ ఇది నాలుగు నెలల పాటు అంటే జూలై నెలాఖరు వరకు అమలులో ఉంటుందని చెప్పారు.

బైజూస్ ఆడిటర్లది నిర్లక్ష్యమే: ఐసీఏఐ

ముంబై: బైజూస్ ఆడిటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తమ తనిఖీల్లో తేలిందని చార్టర్డ్ అకౌంటెంట్ల సర్వోన్నత మండలి ఐసీఏఐ ప్రెసిడెంట్ రంజీత్ కుమార్ అగర్వాల్ అన్నారు. ఆ ఆడిటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫైనాన్షియల్ రిపోర్టింగ్ రివ్యూ బోర్డ్‌కి (ఎఫ్ఆర్ఆర్‌బీ) సిఫారసు చేసినట్లు ఆయన తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటీఎం పద్దులను సైతం ఐసీఏఐ తనిఖీ చేయనున్నట్లు అగర్వాల్ వెల్లడించారు. చాలా కాలం పాటు బైజూస్ ఆడిటర్‌గా డెలాయిట్ వ్యవహరించింది.

బంగారం రుణాలను సమీక్షించండి

పీఎస్‌బీలకు ప్రభుత్వ ఆదేశం



న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎస్‌బీ) గోల్డ్ లోన్ల పైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. 2022 జనవరి 1 నుంచి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకు మంజూరు చేసిన బంగారం రుణాలపై సమగ్ర సమీక్ష జరపాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పీఎస్‌బీలను కోరింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) దీనికి సంబంధించి పీఎస్‌బీల చీఫ్‌లకు ఒక లేఖ రాసింది. డీఎఫ్ఎస్ కార్యదర్శి వివేక్ జోషి ఈ విషయం వెల్లడించారు. బంగారం రుణాలకు సంబంధించి వసూలు చేసే ఫీజులు, వడ్డీరేటుతో పాటు, ఈ లోన్ల క్లోజింగ్‌కు సంబంధించి ఏవైనా లోపాలుంటే, వెంటనే వాటిని సరిదిద్దుకోవాలని డీఎఫ్ఎస్ ఆ లేఖలో పీఎస్‌బీలను కోరింది.

ఎందుకంటే?

కొన్ని పీఎస్‌బీలు చాలినంత బంగారం హామీ లేకుండానే కొంత మందికి పెద్ద మొత్తంలో గోల్డ్ లోన్లు ఇవ్వడంతో పాటు, ఫీజుల వసూలు, నగదు రూపంలో లోన్ చెల్లించేటపుడు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్టు ఇటీవల ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే ఆరోపణలపై ఆర్‌బీఐ ఇటీవల ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ కంపెనీ గోల్డ్ లోన్లపై నిషేధం విధించింది. దీంతో పీఎస్‌బీల గోల్డ్ లోన్ల పైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని భావిస్తున్నారు.

మన స్టాక్ మార్కెట్ గాలి బుడగ కాదు



ఉదయ్ కోటక్

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ ప్రస్తుతం పెద్ద గాలి బుడగలా మారిందన్న భయాలను ప్రముఖ బ్యాంకర్ ఉదయ్ కోటక్ కొట్టి వేశారు. కొన్ని కంపెనీల షేర్లు మాత్రం, ఫండమెంటల్స్‌తో సంబంధం లేకుండా పెరిగి, కొద్దిపాటి గాలి బుడగల్లా కనిపిస్తున్నాయన్నారు. అలా అని మన మార్కెట్ సెబీ వంటి నియంత్రణ సంస్థల చెయ్యి దాటి పోయిందని చెప్పలేమన్నారు. సెబీ నిర్వహించిన ఒక సదస్సులో కోటక్ ఈ వ్యాఖ్యలు చేశారు.

మదుపరుల వైఖరి మారాలి: తక్షణ లాభాల ఆశతో రిటైల్ మదుపరుల్లో కొంత మంది నష్ట భయం ఎక్కువగా ఉండే, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ) ట్రేడింగ్‌లోకి దిగడంపై కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి.అనంత నాగేశ్వరన్ ఆందోళన వ్యక్తం చేశారు. సుస్థిర ఆర్థికాభివృద్ధి, మూలధన సృష్టికి కూడా ఈ ధోరణి పెద్ద ప్రమాదమన్నారు. ఎఫ్ అండ్ ఓ సెగ్మెంట్‌లో జరిగే లావాదేవీల్లో 90 శాతం మంది మదుపరులు నష్టపోతున్నట్టు సెబీ అధ్యయనంలో తేలినా, రిటైల్ మదుపరులు ఆ సెగ్మెంట్‌లోకి వెళ్లడంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	65,840 ▼	60,350 ▼	78,500 ▼
ముంబై	65,340 ▼	59,850 ▼	72,470 ▼

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)

13వ తేదీ		విజయవాడ	433
హైదరాబాద్	410	విశాఖపట్నం	450
14వ తేదీ		వరంగల్	412
చిత్తూరు	483	డజను గుడ్లు రూ.72	
గోదావరి	433		

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	114	గోదావరి	106
వరంగల్	114	విజయవాడ	106
కరీంనగర్	114	గుంటూరు	111
మహబూబ్‌నగర్	114	ఒంగోలు	111
కర్నూలు	114	చిత్తూరు	108
విశాఖపట్నం	103		

ఆంధ్రజ్యోతి
నవ్య | చిత్రజ్యోతి
గురువారం • 14 మార్చి 2024
cinema@andhrajyothy.com

హను-మాన్ టీమ్‌కు ప్రశంసలు



భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను, వాటి నుంచి ఉద్భవించిన సూపర్ హీరోలను అద్భుతంగా చూపించి విజయం సాధించిన 'హను-మాన్' చిత్రం టీమ్‌ను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశంసించారు. పార్టీ సమావేశంలో పాల్గొనడం కోసం హైదరాబాద్ వచ్చిన అమిత్ షాను 'హను-మాన్' చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ, నిర్మాత నిరంజన్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు హనుమంతుడి విగ్రహాన్ని బహూకరించారు. ఈ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'జై హనుమాన్' కూడా విజయం సాధించాలని అమిత్ షా ఆకాంక్షించారు.

స్వచ్ఛమైన ప్రేమకథ లంబసింగి


నవీన్ గాంధీ

భరత్‌రాజ్ హీరోగా, దివి హీరోయిన్‌గా నటించిన 'లంబసింగి' చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ 'ఒక స్వచ్ఛమైన ప్రేమకథను సహజంగా చూపించాలని 'లంబసింగి' చిత్రం తీశాను. కొత్తవారయితేనే బాగుంటుందని నూతన నటీనటులతో రూపొందించాం. సినిమాలో ప్రతి పాత్ర రియలిస్టిక్‌గా ఉంటుంది. లంబసింగి అనే ఏజెన్సీ ప్రాంతంలో 50 రోజుల పాటు సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ చేశాం. ఇలాంటి ప్రేమకథలకు సంగీతం ప్రధానం. అందుకే పాటలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధ్రువన్‌తో చేయించాం. అన్ని పాటలు మంచి ఆదరణ పొందాయి' అని చెప్పారు. దర్శకుడు కల్యాణ్‌కృష్ణ సొంతంగా బేనర్ స్టార్ట్ చేసి కథలు వింటున్నారని తెలిసి ఆయన్ని కలిశాననీ, తను చెప్పిన కథ ఆయనకు నచ్చిందనీ నవీన్ గాంధీ తెలిపారు. అయితే కరోనా కారణంగా షూటింగ్ ఆలస్యంగా మొదలైందని చెప్పారు.

ఫికర్ మత్ కరో అనిపించాలి

ఆర్. నారాయణమూర్తి




సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన 'వెయ్ దరువెయ్' చిత్రం ఈ నెల 15న విడుదల కానుంది. నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ మంగళవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీపుల్స్‌స్టార్ ఆర్.నారాయణమూర్తి, దర్శకుడు త్రినాథరావు నక్కిన బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ 'ఈ సినిమాలో సాయిరామ్ శంకర్ 'ఫికర్ మత్ కరో' అనే డైలాగ్ చెబుతుంటారు. 'పుష్ప' సినిమాలో అల్లు అర్జున్ 'తగ్గేదే లా' అని ఎలా అందరితో అనిపించారో, ఈ 'వెయ్ దరువెయ్' సినిమాతో సాయిరామ్ శంకర్ అందరి నోట 'ఫికర్ మత్ కరో' అనిపించాలి. సినిమా పెద్ద హిట్ అయి, ఆయనకు 'పేరు తేవాలి' అని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆకాశ్ పూరి మాట్లాడుతూ ' మా బాబాయ్‌లోని ఎనర్జీ ఎక్కడా లేదు. 'బంపర్ ఆఫర్‌లో ఆ ఎనర్జీని చక్కగా చూపించారు. దానికి మించి ఈ సినిమాలో చూస్తారు' అన్నారు. 'దర్శకుడు నవీన్ కథ చెప్పగానే నచ్చింది. నా బాడీ లాంగ్వేజ్‌కు సూట్ అవుతూనే మంచి పాయింట్‌తో కథ రాసుకున్నారని అనిపించింది. నాకు కమ్ బ్యాక్ మూవీ అవుతుంది' అని చెప్పారు సాయిరామ్ శంకర్. దర్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ 'మా నిర్మాత సపోర్ట్‌తో 34 రోజుల్లోనే సినిమా పూర్తి చేశాం. సాయిరామ్ శంకర్ లేకపోతే ఈ సినిమా లేదు. మూడొందలకు పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం' అని చెప్పారు. నిర్మాతగా తనకు ఇది రెండో చిత్రమనీ, ప్రేక్షకులు ఆదరించి, ఆశీర్వదించాలని నిర్మాత దేవరాజ్ కోరారు.

రాజావారు రాణిగారి పెళ్లిసందడి



రాజావారు రాణిగారు చిత్రంతో హీరో హీరోయిన్లుగా తెలుగు తెరకు పరిచయమైన కిరణ్ అబ్బవరం, రహస్య గోరక్ జంట నిజజీవితంలోనూ ఒక్కటవబోతోంది. ఆ సినిమా సమయంలోనే ప్రేమలో పడిన ఈ జంట త్వరలోనే పెళ్లిపీటలెక్కబోతోంది. హైదరాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో బుధవారం వీరిద్దరి నిశ్చితార్థ కార్యక్రమం ఘనంగా జరిగింది. కొద్దిమంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారు. వీరి నిశ్చితార్థం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆగస్టులో వివాహం జరగనుందని సమాచారం.



బ్యాంకాక్‌లో యాక్షన్ స్టార్ట్

ధనుష్, నాగార్జున కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న 'కుబేర' చిత్రం షెడ్యూల్ బ్యాంకాక్‌లో మొదలైంది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు నిర్మిస్తున్నారు, ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రస్తుతం బ్యాంకాక్‌లో నాగార్జున, ఇతర నటీనటులపై కొన్ని కీలక సన్నివేశాలు, యాక్షన్ పార్ట్ చిత్రీకరిస్తున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ఇంతవరకూ ఎవరూ చూడని అద్భుత లొకేషన్స్‌లో జరుగుతుందని నిర్మాతలు చెప్పారు. రష్మిక కథానాయికగా నటిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రానికి సమర్పకురాలు.

సినిమా చూస్తూ నవ్వుతూనే ఉన్నా


రాజమౌళి

'సాధారణంగా నాకు రోమ్ కామ్ సినిమాలు నచ్చవు. యాక్షన్, మాస్ చిత్రాలు కావాలి నాకు. కానీ 'ప్రేమలు' సినిమాను థియేటర్‌లో చూస్తున్నప్పుడు నవ్వుతూనే ఉన్నా. ఇది తప్పకుండా థియేటర్‌లోనే చూడాల్సిన చిత్రం' అన్నారు దర్శకుడు రాజమౌళి. కామెడీ, లవ్ అంశాలతో మలయాళంలో రూపొందిన చిత్రాన్ని ఆయన తనయుడు కార్తికేయ తెలుగు ప్రేక్షకులకు అందించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో రాజమౌళి మాట్లాడారు. డిస్ట్రిబ్యూటర్‌గా మారిన కార్తికేయను ఆయన అభినందించారు. 'మలయాళంలో కంటే తెలుగులో డైలాగులు బాగున్నాయి. పరీక్షలు ఉన్నాయని ఈ సినిమా చూడడం మానకండి. చిత్రం చూస్తే ఇంకా రిలాక్స్ అయి బాగా చదువుతారు' అన్నారు దర్శకుడు అనిల్ రావిపూడి. కార్తికేయ మాట్లాడుతూ 'చాలా తక్కువ టైమ్‌లో ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చాం. రచయిత ఆదిత్య , పాటల రచయిత కిట్టు .. ఇలా మేమందరం కలసి వారం రోజుల్లోనే పూర్తి చేశాం' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మమిత, నస్లీన్, దర్శకుడు గిరీశ్, సంగీత దర్శకుడు కీరవాణి తదితరులు పాల్గొన్నారు.

కథానాయికకు కలిసొచ్చేనా!

టాలీవుడ్‌లో వరుస విజయాలతో కుదురుకొన్న కథానాయికలు కొందరు పరభాషా పరిశ్రమలపై దృష్టి సారించారు. ఇన్నాళ్లూ తెలుగు సినిమాలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చిన వాళ్లు కాస్తా ఇప్పుడు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ పరిశ్రమలను చుట్టొస్తున్నారు. ఇతర ఇండస్ట్రీల్లోనూ హీరోయిన్‌గా తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారు.







మలయాళ ఎంట్రీ

ఇన్నాళ్లూ టాలీవుడ్‌లో తిరుగులేని కథానాయికగా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వచ్చారు అనుష్క. 'బాహుబలి' చిత్రాల తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చారు. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో ఘన విజయం అందుకొని తనకు తిరుగులేదని చాటారు. ప్రస్తుతం ఆమె క్రిష్ దర్శకత్వంలో ఓ చిత్రం చేస్తున్నారని టాక్. ఇది కాకుండా ఆమె ఇప్పటివరకూ మరో తెలుగు చిత్రం అంగీకరించ లేదు. కానీ తన కెరీర్‌లో తొలిసారి మలయాళంలో 'కథనార్' చిత్రం చేస్తున్నారు. సెట్స్‌లోకి అనుష్క అడుగుపెట్టారు. భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. 14 భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు యూనిట్ ప్రకటించింది. కేరళలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్నారు.

బాలీవుడ్‌లో మిల్కీ బ్యూటీ జోరు

'చాంద్ సా రోషన్ చెహ్రా' అనే హిందీ చిత్రంతోనే తమన్నా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత మాత్రం దక్షిణాది చిత్రాలతో బిజీ అయ్యారు. ప్రస్తుతం తెలుగులో 'ఓదెల 2' చిత్రంలో నటిస్తున్నారు. తమన్నా మళ్లీ హిందీ చిత్రాలపై దృష్టి సారించారు. గతేడాది 'లస్ట్ స్టోరీస్ 2'తో తమన్నా వేడి పుట్టించారు. ప్రస్తుతం 'వేదా' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే 'స్త్రీ 2' చిత్రం కోసం ఓ ప్రత్యేక గీతంలో ఆమె నర్తించారని బాలీవుడ్ టాక్. అలాగే నీరజ్‌పాండే దర్శకత్వంలో ఓ కథానాయిక ప్రాధాన్యం చిత్రం అంగీకరించారని తెలుస్తోంది.

పూజా మరో ప్రయత్నం

టాలీవుడ్‌లో భారీ డిమాండ్ ఉన్న కథానాయికగా కొనసాగుతున్న తరుణంలోనే హిందీలోకి రీ ఎంట్రీ ఇచ్చారు పూజాహెగ్డే. 'సర్కస్' చిత్రం నిరాశపరచగా, సల్మాన్‌ఖాన్ లాంటి సూపర్‌స్టార్‌తో 'కిసీకా భాయ్ కిసీకా జాన్' చేసినా విజయం మాత్రం దక్కలేదు. ఇటు తెలుగులోనూ ఆమె నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. 2020లో వచ్చిన 'అల వైకుంఠపురం' తర్వాత ఆమె ఖాతాలో హిట్ పడలేదు. తెలుగు పరిశ్రమ నుంచి పిలుపు వస్తున్నా పూజా మాత్రం పరభాషా చిత్రాలపైనే దృష్టిపెట్టారు. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో షాహిద్‌కపూర్ సరసన 'దేవా' చిత్రంలో నటిస్తున్నారు. అలాగే అహాన్ శెట్టి హీరోగా నటిస్తున్న 'సంకీ' చిత్రంలో నాయికగా అలరించ నున్నారు. అద్నాన్ షేక్, యాసిర్ జా దర్శకత్వంలో సాజిద్ నడియాడ్‌వాలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అలాగే తమిళ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తుతో పూజా ఓ చిత్రం చేయబోతున్నారని బలంగా వినిపిస్తోంది.

హిందీలో తొలి చిత్రం

తన చలాకీ నటనతో దక్షిణాది అభిమానగణాన్ని సంపాదించుకున్నారు సాయిపల్లవి. ఇప్పటివరకూ ఆమె తెలుగు, తమిళ, మలయాళ చిత్రాల్లోనే నటించారు. తెలుగులో 'విరాటపర్వం' తర్వాత ఆమె మరో చిత్రం అంగీకరించలేదు. హిందీ సినిమాలపైన ఫోకస్ పెట్టడమే దానికి కారణం. ఆమిర్‌ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. ఇటీవలే ఈ చిత్రం జపాన్ షెడ్యూల్ పూర్తయింది. సునీల్‌పాండే దర్శకత్వంలో ఆమిర్‌ఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అలాగే నితీశ్ తివారి దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో 'రామాయణం' చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో రాముని పాత్రలో రణ్‌బీర్‌కపూర్, సీతమ్మ వారి పాత్రలో సాయిపల్లవి నటించనున్నారని సమాచారం.





మళ్లీ బాలీవుడ్‌కు

'మద్రాస్ కేఫ్' చిత్రంతో బాలీవుడ్‌లో కథానాయికగా ఎంట్రీ ఇచ్చారు రాశీ ఖన్నా. ఆ తర్వాత తెలుగు చిత్రాలపై దృష్టి పెట్టారు. ఇక్కడ వరుస సినిమాలు చేస్తూ వచ్చారు. చాలా గ్యాప్ తర్వాత ఆమె మరో హిందీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ నెల 15న విడుదలవుతున్న 'యోధ' చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రాకు జోడీగా రాశీ ఖన్నా నటించారు. 'యోధ'తో మళ్లీ బాలీవుడ్ పరిశ్రమకు వచ్చినందుకు ఆనందంగా ఉందన్నారు రాశి. ప్రస్తుతం తెలుగులో 'తెలుసుకదా' అనే చిత్రం చేస్తున్న రాశీ పలు బాలీవుడ్ ప్రాజెక్ట్‌ల్లోనూ భాగమవుతున్నారు. 'ది సబర్మతీ రిపోర్ట్', 'టీఎంఈ' తదితర చిత్రాలను రాశీ ఖన్నా అంగీకరించారు.

తెలుగుతో పాటు తమిళంలోనూ

ఇప్పటివరకూ బాలీవుడ్ చిత్రాల్లో మాత్రమే నటించిన జాన్వీకపూర్ తెలుగులో రెండు చిత్రాలకు పచ్చజెండా ఊపారు. ఎన్టీఆర్ సరసన నటిస్తున్న 'దేవర' సెట్స్‌పైన ఉండగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా తెరకెక్కుతోన్న చిత్రంలో నటిస్తున్నారు. పనిలో పనిగా తమిళ చిత్రాలపైన జాన్వీ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. సూర్య సరసన 'కర్ణ' అనే చిత్రంలో ఆమె నటిస్తున్నారని కోలీవుడ్ టాక్. రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా ఈ చిత్రానికి దర్శకుడు.

హై యాక్షన్ ప్యాక్డ్ మూవీ



శివకార్తికేయన్ హీరోగా ఏ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం షూటింగ్ రెండో షెడ్యూల్ మొదలైంది. చిత్రంలోని ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. శివకార్తికేయన్ కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ బడ్జెట్ చిత్రమనీ, ఇంతకు ముందు నటించిన చిత్రాలకు భిన్నంగా ఈ సినిమాలో ఆయన కనిపిస్తారనీ నిర్మాతలు చెప్పారు. కన్నడ నటి రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో హై యాక్షన్ ప్యాక్డ్‌గా తయారవుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీత దర్శకుడు. సుదీప్ ఎలామన్ సినిమాటోగ్రాఫర్.

యూత్ టీమ్‌తో ఫైటర్ రాజా



రామ్, మాయా కృష్ణన్ ప్రధాన పాత్రలు పోషించే 'ఫైటర్ రాజా' చిత్రం ఫస్ట్ లుక్‌ను హీరో శ్రీవిష్ణు లాంచ్ చేశారు. ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చాలా రోజుల తర్వాత ఓ విభిన్నమైన పాత్ర పోషిస్తున్నట్లు తనికెళ్ల భరణి చెప్పారు. రియలిస్టిక్‌గా ఉంటూ యూత్‌ను ఆకట్టుకొనే చిత్రమిదని ఆయన తెలిపారు. నిర్మాతల్లో ఒకరైన దినేశ్ యాదవ్ బొల్లెబోయిన మాట్లాడుతూ 'యంగ్ టీమ్‌తో నిజాయితీగా ఈ చిత్రం తీస్తున్నాం. అందరినీ అలరించే సినిమా అవుతుంది. ఈ నెలలోనే టీజర్ విడుదల చేస్తాం' అని చెప్పారు. 'నా తొలి సినిమా 'పచ్చీస్' కొవిడ్ కారణంగా ఓటీటీలో విడుదలైంది. కానీ 'ఫైటర్ రాజా' థియేటర్లలో సందడి చేస్తుంది' అని హీరో రామ్ చెప్పారు. సినిమా అందరికీ నచ్చుతుందని దర్శకుడు కృష్ణప్రసాద్ చెప్పారు.

పతంగ్ పాట



పతంగుల పోటీ నేపథ్యంలో తెలుగులో తెరకెక్కిన తొలి క్రీడా నేపథ్య చిత్రం 'పతంగ్'. ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకత్వంలో శేఖర్ అన్నే, సంపత్ మక, సురేశ్ కొత్తింటి నిర్మించారు. గాయకుడు ఎస్పీ చరణ్ కీలకపాత్ర పోషించారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం నుంచి 'హే హలో నమస్తే' అంటూ సాగే గీతాన్ని గీత రచయిత చంద్రబోస్, దర్శకుడు అనుదీప్ విడుదల చేశారు. చిత్రబృందానికి ఘన విజయం దక్కాలని చంద్రబోస్ ఆకాంక్షించారు. ఈ చిత్రానికి జోస్ జిమ్మీ సంగీతం ప్రధాన బలం అని నిర్మాతలు చెప్పారు.

కౌన్సెలింగ్

సర్వైకల్ కేన్సర్ ప్రాణాంతకమా?

డాక్టర్ సర్వైకల్ కేన్సర్‌ను ముందుగానే ఎలా పసిగట్టాలి? ఈ కేన్సర్ సోకకుండా ఏదైనా వ్యాక్సిన్ ఉందా?

- ఓ సోదరి, వరంగల్

కేన్సర్ అనగానే ఇక చావు దగ్గర పడిందనే నిర్ధారణకొస్తాం. కానీ నిజానికి మహిళల్లో ఎక్కువగా కనిపించే రొమ్ము కేన్సర్‌తో పోలిస్తే, సర్వైకల్ కేన్సర్‌ను కనిపెట్టడం, చికిత్స చేయడం తేలిక.

లక్షణాలు

గర్భాశయ ముఖద్వార కేన్సర్ తొలి దశలో లక్షణాలేవీ కనిపించకపోవచ్చు. తర్వాతి దశల్లో లక్షణాలు ఎలా ఉంటాయంటే...

- నెలసరి మధ్యలో, నెలసరి తర్వాత, శారీరక కలయిక సందర్భంలో యోని నుంచి రక్తస్రావం కనిపిస్తుంది.
- నీరు, రక్తంతో కూడిన స్రావాలు కనిపిస్తాయి. ఎక్కువగా విడుదలయ్యే ఆ స్రావాల నుంచి దుర్వాసన వెలువడుతుంది.
- నడుము నొప్పి, అసౌకర్యం ఉంటుంది.

కారణాలు

గతంతో పోలిస్తే గర్భాశయ ముఖద్వార కేన్సర్ కేసులు ఈ మధ్య కాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. ఇందుకు పర్యావరణ మార్పులు, ఆహార, జీవనశైలి మార్పులు ప్రధాన కారణాలు. అయితే ఈ రకమైన కేన్సర్ సోకడానికి కచ్చితమైన కారణాన్ని కనిపెట్టలేకపోయినా, ఈ కేన్సర్ వృద్ధిలో హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) పాత్ర ప్రధానంగా ఉంటున్నట్టు నిర్ధారణ అయింది. అయితే ఈ వైరస్ సోకిన ప్రతి ఒక్కరూ, గర్భాశయ ముఖద్వార కేన్సర్‌కు గురి కాకపోయినా, కొందర్లో ఆ వైరల్ ఇన్‌ఫెక్షన్ సర్వైకల్ కేన్సర్‌గా వృద్ధి చెందుతోంది. ఇందుకు కారణం పర్యావరణ, జీవనశైలి, ఆహారశైలిల్లో చోటు చేసుకున్న మార్పులు అందుకు తోడవడమే! ఈ కారణాలతో పాటు సర్వైకల్ క్యాన్సర్‌కు మరికొన్ని కారణాలు దోహదపడతాయి. అవేంటంటే...

- **ఒకటికి మించి లైంగిక సంబంధాలు:** ఎన్ని ఎక్కువ లైంగిక సంబంధాలు కలిగి ఉంటే, హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి.
- **లైంగిక వ్యాధులు:** క్లమీడియా, గనేరియా, సిఫిలిస్, హెచ్ఐవి ఇన్‌ఫెక్షన్ హెచ్‌పివి ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలను పెంచుతాయి.



పరీక్షలు కీలకం

- **పాప్‌స్మియర్ టెస్ట్:** ఈ పరీక్షతో సర్విక్స్‌లోని కణాలు, వాటిలో చోటు చేసుకుంటున్న మార్పులు, సర్వైకల్ కేన్సర్ దారితీసే అవకాశాలను కనిపెట్టవచ్చు. లైంగిక జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రతి మహిళా ఈ పరీక్ష చేయించుకోవడం అవసరం. వరుసగా మూడేళ్ల పాటు పరీక్ష ఫలితం నెగటివ్ వస్తే, అప్పటి నుంచి ప్రతి మూడేళ్లకోసారి ఈ పరీక్ష చేయించుకుంటే సరిపోతుంది.
- **హెచ్‌పివి డిఎన్ఎ టెస్ట్:** లైంగిక జీవితాన్ని కొనసాగిస్తున్న ప్రతి మహిళా ఈ పరీక్ష చేయించుకోవడం అవసరం. ఫలితం నెగటివ్ వస్తే, అప్పటి నుంచి ఐదేళ్లకోసారి ఈ పరీక్ష చేయించుకుంటే సరిపోతుంది.

హెచ్‌పివి వ్యాక్సిన్

సర్వైకల్ క్యాన్సర్‌కు ప్రధాన కారణమైన హెచ్‌పివి వైరస్‌కు అడ్డుకట్ట వేసే వ్యాక్సీన్ ఇది. 9 ఏళ్ల మొదలు 45 ఏళ్ల లోపు మహిళలు ఈ వ్యాక్సీన్ వేయించుకోవచ్చు.

డాక్టర్ సచిన్ మర్ద,
ఆంకాలజిస్ట్, హైదరాబాద్

ఒక కుటుంబంలో ఒక డాక్టర్ ఉంటే ఎక్కువ. ఇద్దరు ఉంటే కొద్దిగా ఆశ్చర్యం. అదే ఏడుగురు ఉంటే... వారందరూ కలిసి ఒక సైన్యంలా ఆసుపత్రిని నడుపుతూ ఉంటే... కామినేని ఆసుపత్రిలో అంతే... హైదరాబాద్‌లోని తొలి తరం కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఒకటైన కామినేనిలో కీలకమైన స్థానాల్లో కుటుంబ సభ్యులు ఉండటం... ఏడుగురిలో ఐదుగురు మహిళలే కావటం ఒక విశేషం. ఒక ఆసుపత్రిని నడపటంలో ఉన్న కష్టనష్టాలు, వర్క్‌లైఫ్ బ్యాలెన్స్... ఇలాంటి అనేక విశేషాలను వారు 'నవ్య'కు వివరించారు.

- సివిఎల్ఎన్ ప్రసాద్



డాక్టర్ గాయత్రీదేవి · డాక్టర్ వసుంధర · డాక్టర్ శ్రీపావని · డాక్టర్ శ్రీపూజ

ప్రాణదాతల ఫ్యామిలీ

"మా మామగారు (కామినేని సూర్యనారాయణ) మెటలర్జిస్ట్. ఒకప్పుడు మాకు ఆయిల్ డ్రిల్లింగ్ పైప్స్ కంపెనీ ఉండేది. ఆ కంపెనీలో పనిచేసేవారికి నాణ్యమైన వైద్యం అందించాలనేది మా మామగారి కోరిక. అందుకోసం- ఆయన ప్రపంచంలో అనేక ఆసుపత్రులను సందర్శించి వాటిలో ఉండే మౌలిక సదుపాయాలను గమనించేవారు. నా భర్త (డాక్టర్ శశిధర్)ను మెడిసిన్ చదివించారు. ఆ సమయంలో నిజామ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) అందరికీ ఒక ఆదర్శప్రాయమైన ఆసుపత్రిలా ఉండేది. మా కంపెనీలో పనిచేసే ఉద్యోగుల కోసం ఒక ఆసుపత్రిని నిర్మించాలని ఆయన అనుకొన్నారు. ఆ ఆసుపత్రిని కూడా నిమ్స్ స్థాయిలో ఉండేలా నిర్మించారు. అదే నార్కట్‌పల్లిలో ఉన్న కామినేని ఆసుపత్రి. మనుమలందరూ డాక్టర్స్ కావాలని ఆయన కోరిక. అందుకే మొత్తం ఏడుగురు పిల్లలు ఉంటే- అందులో ఐదుగురు మెడిసిన్ చదివారు. వారిలో నలుగురు అమ్మాయిలే! వారు ఇప్పుడు కామినేని ఆసుపత్రిని ముందుకు తీసుకువెళ్లటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు.

ఆ రోజుల్లో..

మేము కొత్తగా ఆసుపత్రి ప్రారంభించిన సమయంలో విపరీతమైన పని ఒత్తిడి ఉండేది. గైనకాలజిస్ట్‌ను కాబట్టి- అర్ధరాత్రిళ్లు కూడా ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేది. ఇంట్లో పిల్లలను లాక్ చేసి- వెళ్లి వచ్చేదాన్ని. అంతే కాదు.. మా ఆసుపత్రిలో చాలా కచ్చితమైన నియమాలను పాటించేవాళ్లం. పేషెంట్లు ఉన్నా లేకపోయినా- డాక్టర్లు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల దాకా ఉండాల్సిందే! అలాగే.. డాక్టర్లకు ఇచ్చే వేతనం - వారెంత మంది పేషెంట్లను చూసేవారనే విషయంపై ఆధారపడి ఉండేది కాదు. అందువల్ల అందరూ పేషెంట్లపై ఎక్కువ శ్రద్ధ పెట్టేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అయినా మేము ఇంకా ఆనాటి విలువలను పాటించటానికి ప్రయత్నిస్తున్నాం. ప్రస్తుతం కామినేని గ్రూప్‌లో 3.156 బెడ్స్ ఉన్నాయి. ఒక నర్సింగ్ స్కూల్, మెడికల్ కాలేజీ, డెంటల్ కాలేజీ- ఇలా వైద్య విద్య, చికిత్సలకు సంబంధించిన అన్ని విభాగాల్లోను విస్తరించింది. ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పాలి. ఒకప్పుడు పేషెంట్లకు ఎలాంటి చికిత్స అందించాలనే విషయం- పరీక్షలపై ఆధారపడి ఉండేది కాదు. నేను చదువుకున్న రోజుల్లో అయితే మా టీచర్లు- పేషెంట్‌ను చూసి ఆమెకు ఉన్న వ్యాధి ఏమిటో చెప్పేసేవారు. ఇప్పటి జనరేషన్ వారు రిపోర్ట్స్‌పైనే ఆధారపడుతున్నారు. రిపోర్ట్స్‌కు డయాగ్నిస్ చేస్తున్నారు తప్ప పేషెంట్లకు కాదు. అయితే టెక్నాలజీని తక్కువ అంచనా వేయకూడదు. టెక్నాలజీ వల్ల డాక్టర్ల పని సులభం అవుతోంది. కానీ పూర్తిగా టెక్నాలజీపై ఆధారపడటం కూడా తప్పే!

> పరీక్షలు ఎక్కువ రాయటం వెనక పేషెంట్ల పాత్ర కూడా ఉంది. కొందరు పరీక్షలు వద్దంటే ఒప్పుకోరు. సీటీ స్కాన్, ఎంఆర్ఐలు చేయమని అడుగుతూ ఉంటారు. అవసరం లేదంటే వినరు.

> మద్దతు ఇచ్చే ఫ్యామిలీ ఉంటే వర్క్‌లైఫ్ బ్యాలెన్స్ అవుతుంది. నా భర్త, అత్తమామలు- నాకు ఎంతో మద్దతు ఇచ్చారు. అందుకే పిల్లలను కూడా విడిచిపెట్టి... లండన్ వెళ్లి చదువుకోగలిగాను. అన్ని బాధ్యతలూ నిర్వర్తించ గలుగుతున్నాను.

ఇంకా మారలేదు...

ఎవరైనా మహిళను - "మీకు ఏం కావాలి?" అని అడగండి. "నా కుటుంబం బావుండాలి" అంటుంది. అంతే తప్ప తన ఆరోగ్యం ముఖ్యం అనుకోదు. ఇది మన భారతీయ జీవన విధానంలో ఒక భాగమయిపోయింది. ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుంది. కానీ మహిళలకు కుటుంబంలోని ఇతర సభ్యులపైనే ఎక్కువ శ్రద్ధ ఉంటుంది. ఇది ఈనాటి మాట కాదు. సుమారు 20 సంవత్సరాల క్రితం ఉమ్మడి నల్గొండ జిల్లాలో మెడికల్ క్యాంపులు నిర్వహించేవాళ్లం. సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లు చేసేవాళ్లం. మన దేశంలో ఎక్కువ మంది మహిళలు ఈ క్యాన్సర్ బారినే పడతారు. చాలామందికి చివరి దశలో తెలుస్తుంది. అప్పటికే పరిస్థితి చేయిదాటిపోతుంది. అందువల్ల మహిళలకు స్క్రీనింగ్ చేసి- చికిత్సకు రమ్మని పిలిచేవాళ్లం. స్క్రీనింగ్ వరకు సరే... కానీ చికిత్సకు రావటానికి మాత్రం ఇష్టపడేవారు కారు. వెహికిల్ పంపినా వచ్చేవారు కాదు. ఎందుకంటే- మహిళలకు వారి ఆరోగ్యం కన్నా కుటుంబమే ముఖ్యం. నా ఉద్దేశంలో 60 దాటిన తర్వాత కొందరు మహిళల్లో - "నా జీవితం అయిపోయింది" అనే నిరాశ ఏర్పడుతుంది. దీనితో వారు తమ ఆరోగ్యాన్ని పట్టించుకోరు. కాబట్టి కుటుంబ సభ్యులే మహిళల ఆరోగ్యం గురించి పట్టించుకోవాలి. అప్పుడు కుటుంబంలోని వారందరూ మరింత సంతోషంగా ఉండగలుగుతారు.

> నా వృత్తి జీవితంలో ఇప్పటిదాకా అనవసరంగా నేను ఒక్క సిజేరియన్ కూడా చేయలేదు. డెలివరీకి వచ్చిన వారికి లేబర్ పెయిన్స్ వచ్చే దాకా ఆగమని చెబుతూ ఉంటా! మా అమ్మాయి మూడు రోజులు లేబర్ పెయిన్స్‌తో బాధపడింది.

- డాక్టర్ వసుంధర,
డైరక్టర్- కామినేని హాస్పటల్స్

"చిన్నప్పటి నుంచి అమ్మమ్మ- "చదువే నీ బలం. మేము ఇచ్చే డబ్బులు ఉండచ్చు.. పోవచ్చు. కానీ విద్య మాత్రం ఎక్కడికి పోదు. నీ కాళ్ల మీద నువ్వు నిలబడేలా చేస్తుంది" అని చెప్పేది. ఈ రోజుకు మేమందరం నమ్మే సూత్రమిది. మేమందరం- మా స్కూల్లో (శ్రీవిద్యా పీఠ్), మా కాలేజీ(కామినేని)లో చదువుకున్నాం. కానీ అమ్మ, నాన్న- ఎప్పుడూ మమ్మల్ని వేరుగా చూడలేదు. అందరి పిల్లల మాదిరిగానే మేము కూడా హాస్టల్‌లో ఉండేవాళ్లం. వాళ్లతో పాటు తినేవాళ్లం. కాలేజీకి వచ్చిన తర్వాత- నేను మేనేజిమెంట్ వైపు వెళ్దామనుకున్నా. కానీ తాతకి మాత్రం మేమందరం డాక్టర్లు అవ్వాలని ఉండేది. నేను కూడా మెడిసిన్ (ఆర్థో) చదివా. అమ్మ, నాన్న- చదువు విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవారు. నాకు యూనివర్సిటీ గోల్డ్‌మెడల్ వచ్చినప్పుడు- వాళ్ల ఆనందం చెప్పక్కరలేదు. నేను కామినేని ఫ్యామిలీలో సభ్యురాలినే కావచ్చు. కానీ ఉద్యోగంలో కింద నుంచే ప్రారంభమయ్యాను. స్ట్రేటజిక్ మేనేజర్‌గా చేరాను. డిప్యూటీ సీఓఓ, సీఈఓ అయ్యాను. మా సిస్టర్స్ ఇద్దరూ రేడియాలజిస్ట్‌లు. వారు కూడా రెసిడెంట్స్‌గానే జాయిన్ అయ్యారు. నెమ్మనెమ్మదిగా ఎదుగుతున్నారు. సీనియర్స్‌కు గౌరవం ఇస్తారు. మేము, మా కజిన్స్... అంతకన్నా మాకు వేరే ప్రపంచం ఉండదు.

ఆ నిబద్ధతతోనే...

ఆసుపత్రిని నడపటం అనేది అంత సులువైన విషయం కాదు. ఇక్కడ వచ్చే ప్రతి వ్యక్తికి ఒక కథ ఉంటుంది. ఆ కథ వెనక అనేక కష్టాలు ఉంటాయి. వాటిని అధిగమించటానికి మా దగ్గరకు వస్తారు. అలాంటి వారికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత డాక్టర్లపై ఉంటుంది. ఆసుపత్రిపై ఉంటుంది. మా ఆసుపత్రిలో మేము ఆ విలువలను ఇప్పటికీ పాటిస్తున్నామని గర్వంగా చెప్పగలను. ఒక హోటల్‌ను తీసుకోండి. అది ఇంటికి ఎక్స్‌టెన్షన్. కేవలం ఆతిథ్యం ఇస్తే సరిపోతుంది. కానీ ఆసుపత్రి అలా కాదు. ఆసుపత్రిలో ఆతిథ్యంతో పాటుగా సేవ కూడా చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో నాన్న చాలా కఠినంగా ఉంటారు. వైద్య రంగంలో ఉన్నవారందరికీ ఆయన ఉన్నత నైతిక విలువల గురించి తెలుసు. ఎవరైనా డాక్టర్లు ఎక్కువ పరీక్షలు రాస్తే- అది ఆయన దృష్టికి వస్తే- "అన్ని పరీక్షలు అవసరమా? కాదా?" అనే విషయంపై రివ్యూ చేస్తారు. అంత నిబద్ధత ఉన్న మనిషి కాబట్టే ఈనాటికి మేము విలువలతో కూడిన వైద్యాన్ని అందించగలుగుతున్నాం.

- డాక్టర్ గాయత్రి
సీఈఓ, కామినేని హాస్పటల్స్ (ఎల్.బి.నగర్)



నలభైల్లో మళ్లీ ట్రాక్‌లోకి...

ఆరేళ్ళలో ఎనభై నాలుగు మెడల్స్... అథ్లెట్‌గా మాలాంబికా మిశ్రా సాధించిన విజయాలివి. కానీ ఒకే ఒక్క ఓటమితో ఆమె క్రీడా జీవితానికి బ్రేక్ పడింది. పాతికేళ్ళ తరువాత బరిలోకి దిగిన ఆమె మళ్ళీ పతకాల పంట పండిస్తున్నారు. నలభై నాలుగేళ్ళ ఒడిశా స్ప్రింటర్ మాలాంబిక సెకెండ్ ఇన్నింగ్స్ గురించి ఆమె మాటల్లోనే...

"విజయాలు, పతకాలు, అభినందనలు నాకు కొత్త కాదు. కానీ నా జీవితంలో ఆ ఘట్టం ముగిసిపోయి రెండున్నర దశాబ్దాలైపోయింది. ఇప్పుడు మళ్ళీ విజయాలు సాధిస్తున్నప్పుడు... అంతా కొత్తగా ఉంది. జీవితాన్ని సరికొత్తగా ప్రారంభించిన అనుభూతి కలుగుతోంది. 'క్రీడలను ఎంతో ప్రేమించే, ఆస్వాదించే నేను ఇన్నేళ్ళు మైదానానికి ఎలా దూరమయ్యాను? అదంతా కలా?' అనిపిస్తోంది. నా స్వస్థలం ఒడిశాలోని భువనేశ్వర్. చదువుతోపాటు క్రీడలన్నా అమితమైన ఆసక్తి. అథ్లెటిక్స్‌లో చిన్న వయసునుంచే శిక్షణ తీసుకున్నాను. పాఠశాల స్థాయిలోనే అనేక పోటీల్లో పాల్గొనేదాన్ని. 1992 నుంచి 1998 మధ్య 100, 200 మీటర్ల కేటగిరీల్లో జరిగిన రాష్ట్ర, జాతీయ స్థాయి స్పోర్ట్స్ మీట్స్‌లో పోటీ పడ్డాను. సబ్ జూనియర్ కేటగిరీలో 32, జూనియర్ కేటగిరీలో 52 పతకాలు గెలిచాను. ఆ తరువాత... 1999లో ఇంఫాల్‌లో నిర్వహించిన 30వ నేషనల్ గేమ్స్‌లో.. 4-100 రిలే ఈవెంట్‌లో మాత్రం ఓటమి ఎదురయింది. ఎన్ని విజయాలు సాధించినా... ఒక్కోసారి ఒక ఘోర పరాజయం ఎంతో నిరాశ కలిగిస్తుంది. నా విషయంలోనూ అదే జరిగింది. నేను జాతీయ జట్టుకు ఎంపిక కావడం కష్టమైపోయింది. దాంతో చదువు మీద దృష్టి కేంద్రీకరించాను. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ అయిన ఓఎంఫెడ్‌లో ఉద్యోగం వచ్చింది. రెండేళ్ళకే పెళ్ళయింది, ఉద్యోగ, కుటుంబ బాధ్యతల్లో పూర్తిగా మునిగిపోయాను. సీనియర్ కేటగిరీలో ఒక్క పతకమైనా సాధించలేకపోయాననే ఆవేదన మాత్రం ఎప్పుడూ వెంటాడుతూనే ఉండేది. అలా రెండు దశాబ్దాలకు పైగా గడిచిపోయాయి. మళ్ళీ నేను స్ప్రింటర్‌గా బరిలోకి దిగుతానని ఎప్పుడూ ఊహించలేదు. కానీ దైవ నిర్ణయం మరోలా ఉంది.

తేలిగ్గా తీసిపారేశారు...

2000లో... కొవిడ్ మహమ్మారి కారణంగా అన్ని వ్యవస్థలు స్తంభించిపోయాయి. లాక్‌డౌన్ వల్ల అందరిలాగానే మా కుటుంబం కూడా ఇంటికే పరిమితమైపోయింది. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనే స్పృహ కూడా ప్రజల్లో బాగా పెరిగిన సందర్భం అది. చేతినిండా సమయం ఉండడంతో... వ్యాయామాలు మొదలెట్టాను. అప్పుడే స్పోర్ట్స్ ఈవెంట్స్‌లో పాల్గొనాలనే కోరిక కలిగింది. అయితే నలభయ్యేళ్ళు దాటిన తరువాత పోటీల్లో పాల్గొనడం అంత సులువేం కాదు. ప్రత్యేకించి మహిళకు శారీరకంగా సమస్యలు తలెత్తే వయసది. గాయాల బారిన పడే ప్రమాదం కూడా ఎక్కువే. ఇవన్నీ పరిగణనలోకి తీసుకొని ప్రాక్టీస్ చేశాను. మానసికంగా నన్ను నేను సిద్ధం చేసుకున్నాను. క్రీడాకారిణిగా రెండో ఇన్నింగ్స్ కోసం నేను చేస్తున్న ప్రయత్నాలను కొందరు మెచ్చుకుంటే... మరికొందరు తేలిగ్గా తీసిపారేశారు. "కోచ్‌గానో, కామెంటరేటర్‌గానో ఉండాల్సిన వయసు నీది. మళ్ళీ పోటీల్లో పాల్గొనడం అంత సులువనుకుంటున్నావా?" అన్నారు. అవేవీ నేను పట్టించుకోలేదు. నా భర్త, మా అబ్బాయి, అత్తమామల ప్రోత్సాహంతో అథ్లెట్‌గా నా కెరీర్‌ను పునఃప్రారంభించాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. 40 ప్లస్ అథ్లెట్లకు ఉండే ఆప్షన్ వెటరన్ కేటగిరీ మాత్రమే. దాని కోసం పోటీల కోసం రోజూ జిమ్‌కు వెళ్ళి వ్యాయామాలు చేశాను నిత్యం పరుగు ప్రాక్టీస్ చేశాను. శారీరకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా వాటన్నిటినీ దృఢసంకల్పంతో అధిగమించాను. ఎలాగైనా పతకం గెలవాలన్న పట్టుదలతో... ఇటీవల గోవాలో జరిగిన 'నేషనల్ మాస్టర్స్ గేమ్స్'లో పాల్గొన్నాను. నాలుగొందల మీటర్ల విభాగంలో వెండి, 4 ప్లస్ 100 రిలే రేస్‌లో బంగారు పతకాలు సాధించాను. అవి చాలా ఉద్వేగభరితమైన క్షణాలు. ఎందుకంటే... ఒడిశా రాష్ట్రం కోసం సీనియర్ నేషనల్ మెడల్‌ను, దేశం కోసం అంతర్జాతీయ పతకాన్ని సాధించాలనేది నా ఒకప్పటి కల. అది తీరలేదు.. నా రెండో ఇన్నింగ్స్‌లో ... వెటరన్ విభాగంలోనైనా ఇంటర్నేషనల్ మెడల్‌ను గెలవాలన్నది నా లక్ష్యం. దాన్ని నెరవేర్చుకోవడానికి... ఈసారి తగ్గేది లేదు."

న్యూస్ మేకర్

ఆస్కార్ తప్పినా, ఆదరణ దక్కింది

పేద రైతు రంజిత్, సామూహిక అత్యాచారానికి గురైన అతని కూతురు, 13 ఏళ్ల మైనర్, కలిసి సాగించిన సాహసోపేతమైన న్యాయ పోరాటం 'టు కిల్ ఎ టైగర్' డాక్యుమెంటరీ, ఆస్కార్‌కు నామినేట్ అయి, అవార్డును గెలుచుకోలేకపోయినప్పటికీ, ప్రపంచవ్యాప్త ప్రశంసలను కూడగట్టుకుంటోంది. జార్ఖండ్‌లోని మారుమూల గ్రామంలో చోటుచేసుకున్న ఆ సంఘటనతో పాటు, మహిళలపై ప్రతి 20 నిమిషాలకు బలాత్కారం జరుగుతున్న భారతదేశ దుస్థితినీ, బాధిత కుటుంబ దయనీయ పరిస్థితినీ, మారుమూల గ్రామాల్లోని సామాజిక వెనకబాటుతనాన్నీ డాక్యుమెంటరీగా రూపొందించిన టు కిల్ ఎ టైగర్ రచయిత, దర్శకురాలు నిషా పహూజా గురించిన విశేషాలు...



ఎవరూ పులిని ఒంటరిగా చంపలేరు. ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడడం కోసం పొంచి ఉండే పులులను అంతం చేయడం కష్టమే! అలాగని సామాజిక బహిష్కరణకు భయపడి, వెనక్కి తగ్గితే, బాధితురాలికి న్యాయం జరిగేదెలా? 13 ఏళ్ల కూతురి మీద అఘాయిత్యం చేసిన ముగ్గురు యువకులతో 14 నెలల పాటు న్యాయపోరాటం చేసి, పాతికేళ్ల జైలు శిక్ష పడేలా చేసి, ఒంటరిగా పులిని ఎదుర్కోవడమెలాగో నేర్పించిన ఒక తండ్రిగా రంజిత్ కనబరిచిన ధైర్యాన్ని, 13 ఏళ్ల బాధితురాలు కిరణ్ తెగువనూ ఎలాంటి కృత్రిమత్వానికీ తావు లేకుండా పారదర్శకంగా చిత్రీకరించింది దర్శకురాలు నిషా పహూజా. ఆడపిల్లల మీద అత్యాచారాలకు తెగబడే పులులను ఎదుర్కోవడం ఒకింత కష్టమే! కానీ 'పులిని ఒంటరిగా ఎలా చంపవచ్చో చూపిస్తాను' అనే మాటలను డాక్యుమెంటరీ చివర్లో రంజిత్ చేత చెప్పించడం ద్వారా మైనర్ బాధితుల తండ్రులు ప్రేరణ పొందే ప్రయత్నం చేసిందావిడ.

పులిని చంపారిలా....

జార్ఖండ్, బేరో జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో నివసించే రైతు రంజిత్ ప్రథమ సంతానం 13 ఏళ్ల కిరణ్ ఒక పెళ్లి వేడుకలో ఆ అమ్మాయిని ముగ్గురు యువకులు అడవిలోకి లాక్కుని వెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ సంఘటన 2017లో చోటు చేసుకుంది. బాధితురాలిని, అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి జరిపించడం ఆ గ్రామ ఆనవాయితీ. గ్రామం పరువు ప్రతిష్ఠలను కాపాడుకోవడం, గ్రామ పెద్దతో కలిసి ఉమ్మడి నిర్ణయాలు తీసుకోవడం ఆ గ్రామ సంప్రదాయం. కానీ వాళ్ల నిర్ణయానికి తలొగ్గకుండా, అత్యాచారానికి గురైన బాధితులకు సహాయసహకారాలు అందించే స్వచ్ఛంద సంస్థ సహకారంతో కూతురి కోసం న్యాయ పోరాటం చేశాడు రంజిత్. ఒక వైపు గ్రామీణులు, ఊరి పెద్దల ఒత్తిళ్లు, బెదిరింపులు, మరొక వైపు కన్న కూతురికి న్యాయం చేసి తీరాలనే పట్టుదలల మధ్య నలిగిపోతూనే, చివరి వరకూ కోర్టు వాయిదాలకు హాజరవుతూ వచ్చిన రంజిత్, చివర్లో కూతురికి ధైర్యాన్ని నూరి పోసి, కోర్టులో తడబడకుండా సాక్ష్యం చెప్పగలిగేలా శిక్షణ ఇచ్చి, నేరస్థులకు శిక్ష పడేలా చేశాడు.

> దర్శకురాలు నిషా పహూజా ఢిల్లీలో పుట్టింది. 1970లో తల్లితండ్రులతో పాటు కెనడాకు వలస వెళ్లింది. యూనివర్శిటీ ఆఫ్ టొరాంటోలో ఇంగ్లీషు లిటరేచర్ చదివిన నిషా, మొదట్లో సిబిసిలో రీసెర్చర్‌గా పని చేసింది. ఆ తర్వాత కెనడియన్ సినీ నిర్మాతలైన జాన్ వాకర్, అలీ ఖజీమిలతో చేతులు కలిపి, చిత్రనిర్మాణ రంగంలోకి ప్రవేశించింది.

అవార్డుల పరంపర

దుర్ఘటన చోటు చేసుకున్నప్పటి నుంచి కోర్టు తీర్పు వెలువడే వరకూ ఏళ్ల తరబడి ఆ కుటుంబం వెన్నంటి ఉండి, వాళ్ల భావోద్వేగాలనూ, భయాందోళనలనూ కెమెరాలో బంధించి వీక్షకుల మనసులను కదలించే డాక్యుమెంటరీని రూపొందించగలిగింది దర్శకురాలు నిషా పహూజా. ఢిల్లీలో పుట్టిన నిషా 1970లో తల్లితండ్రులతో పాటు కెనడాకు వలస వెళ్లింది. యూనివర్శిటీ ఆఫ్ టొరాంటోలో ఇంగ్లీషు లిటరేచర్ చదివిన నిషా, మొదట్లో సిబిసిలో రీసెర్చర్‌గా పని చేసింది. ఆ తర్వాత కెనడియన్ సినీ నిర్మాతలైన జాన్ వాకర్, అలీ ఖజీమిలతో చేతులు కలిపి, చిత్రనిర్మాణ రంగంలోకి ప్రవేశించింది. 2012లో ఆవిడ రూపొందించిన 'ది వరల్డ్ బిఫోర్ హర్' అనే డాక్యుమెంటరీ ట్రిబెకా ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ అండ్ జ్యూరీ అవార్డు విన్నర్‌గా ఎంపికవడంతో పాటు, బెస్ట్ కెనడియన్ డాక్యుమెంటరీగా కూడా గుర్తింపు పొందింది. వజ్రాల తయారీ వెనకున్న వాస్తవాలతో కూడిన డైమండ్ రోడ్ అనే సిరీస్ కూడా నిషాకు మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. తాజాగా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై సంచలనం సృష్టిస్తున్న టు కిల్ ఎ టైగర్ డాక్యుమెంటరీలో బాధితురాలి గుర్తింపును బయల్పరడం గురించి వెల్లువెత్తిన విమర్శలకు స్పందిస్తూ... '13 ఏళ్ల బాధితురాలి ఐడెంటిటీని బయల్పరచకూడదనే ఉద్దేశంతో, ముఖాన్ని మార్ఫ్ చేద్దామని నిర్ణయించుకున్నాను. కానీ డాక్యుమెంటరీ రిలీజ్‌కు ముందు కిరణ్‌కు చూపించినప్పుడు, తన ముఖాన్ని దాచుకోవలసిన తప్పు తాను చేయలేదనీ, ముఖాన్ని చూపించడానికి తనకెలాంటి అభ్యంతరం లేదనీ అనడంతో, ఆ అమ్మాయిని యధాతథంగా చూపించాను' అని వివరణ ఇచ్చింది. ఈ డాక్యుమెంటరీలో కనిపించిన బాధితురాలి వయసు ఇప్పుడు 18 ఏళ్లు. తన లాంటి బాధితులకు న్యాయం జరిగేలా పోరాడడం కోసం, పోలీసు అధికారిగా ఎదగాలనే లక్ష్యంతో, కిరణ్ ఇప్పుడు స్వగ్రామానికి దూరంగా ఉన్నత విద్యను అభ్యసిస్తోంది.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్టు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎ‌స్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

'రజాకార్'పై జోక్యానికి హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రజాకార్ సినిమా విడుదలను అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌లో జోక్యానికి హైకోర్టు నిరాకరించింది. సినిమాను అడ్డుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలుండగా.. హైకోర్టుకు రావడం చెల్లదని పేర్కొంది. ఏమైనా అభ్యంతరాలుంటే సెన్సార్ సర్టిఫికెట్‌పై అప్పీల్‌కు ప్రొవిజన్స్ ఉన్నాయని తెలిపింది. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రజలను రెచ్చగొట్టే విధంగా తీసిన రజాకార్ సినిమాను అడ్డుకోవాలంటూ అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ కార్యదర్శి మహమ్మద్ వసీఖన దీమ్ ఖాన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌కు హైకోర్టు రిజిస్ట్రీ రెగ్యులర్ నంబర్ ఇవ్వడానికి నిరాకరించడంతో కార్యాలయ అభ్యంతరాలతోనే చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం ఎదుట బుధవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాదితో పాటు సెన్సార్ బోర్డు వాదనలు విన్న కోర్టు.. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్‌పై అప్పీల్‌కు ప్రొవిజన్స్ ఉన్న నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది.

ఈనెల 28న బార్ అసోసియేషన్లకు ఎన్నికలు

రాష్ట్రంలోని అన్ని స్థాయిల కోర్టుల బార్ అసోసియేషన్లకు ఈనెల 28న ఎన్నికలు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బార్ కౌన్సిల్ తెలిపింది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను ఆయా బార్ అసోసియేషన్‌లకు పంపినట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. చట్ట ప్రకారం ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని.. ఈనెల 15న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని పేర్కొంది. షెడ్యూల్ ప్రకారం ఏదైనా బార్ అసోసియేషన్‌కు నోటిఫికేషన్ విడుదల చేయలేక పోతే.. సదరు అసోసియేషన్ వ్యవహారాలు, ఎన్నికల నిర్వహణకు అడహక్ కమిటీని నియమిస్తామని బార్ కౌన్సిల్ తెలిపింది.

ఆడపిల్లలకు అండగా..!

- వారి 'కలలకు రెక్కలు'.. ఏపీలో టీడీపీ కొత్త హామీ
- బ్యాంకు రుణాలకు ప్రభుత్వమే గ్యారెంటీ
- వడ్డీ కూడా పూర్తిగా మాఫీ
- విదేశీ చదువులతో పాటు ఏ కోర్సుకైనా సాయం

అమరావతి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లల ఉన్నత చదువుల కోసం ఏపీలో తెలుగుదేశం పార్టీ సరికొత్త పథకానికి రూపకల్పన చేసింది. టీడీపీ అధికారంలోకి వస్తే.. యువతులు విదేశాలకు వెళ్లి చదువుకోవడంతో పాటు ఏ కోర్సు చేసినా అందుకయ్యే ఖర్చుకు ప్రభుత్వమే గ్యారెంటీగా ఉండి బ్యాంకు నుంచి రుణంగా ఇప్పిస్తుందని, వడ్డీని కూడా పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని ఆ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఈ పథకానికి 'కలలకు రెక్కలు' అని పేరు పెట్టారు. దీని కింద లబ్ధి పొందేవారి సంఖ్యపై పరిమితి లేదని, ఎన్ని లక్షల మంది ఆడపిల్లలు ముందుకొచ్చినా అందరికీ దీనిని వర్తింపజేస్తామని మాజీ సీఎం తెలిపారు. ఈ పథకం కింద సాయం కావాలనుకునే విద్యార్థినుల రిజిస్ట్రేషన్‌ను బుధవారం ఇక్కడ ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన ప్రారంభించారు. 'కలలకు రెక్కలు. కామ్' పేరుతో ప్రత్యేక వెబ్‌సైట్‌ను దీని కోసం ఏర్పాటు చేశారు. ఇందులో ఇప్పటికి పన్నెండు వేల మంది విద్యార్థినులు నమోదు చేసుకున్నారని, దీనికి వస్తున్న ఆదరణకు ఇది నిదర్శనమని ఆయన చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ సహా ఇతర ప్రభుత్వ పథకాలకు ఇది అదనమని, ఆ పథకాలు వర్తించే అవకాశం లేనిచోట దీనిని ఉపయోగించుకోవచ్చని తెలిపారు. 'సాధారణంగా ప్రభుత్వ పథకాలకు కొన్ని పరిమితులు ఉంటాయి. అపరిమితంగా సాయం చేయలేం. అయితే తాజా స్కీంకు అటువంటి పరిమితులు లేవు. కొన్ని కోర్సులకు ఫీజుల పథకం వర్తించదు. ఒక కోర్సు చదివిన తర్వాత అందులో మరింత జ్ఞానం సంపాదించడానికి మరికొన్ని కోర్సులు చేయాల్సి వస్తుంది. వాటన్నిటికీ ఈ పథకం ఉపయోగపడుతుంది. దీనికింద ఎన్ని వేల కోట్లయినా ఖర్చు చేస్తాం' అని ఆయన వివరించారు. ఆడ పిల్లలను బాగా చదివించి ఉపాధి అవకాశాలు కల్పిస్తే కుటుంబాలతోపాటు సమాజం కూడా ముందుకు వెళ్తుందన్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లి?



నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు

ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్ రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

ఆరూరి కోసం ఆరాటం

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్ రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరఫున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తాం"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.



రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కమీష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు... వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)





అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరిపింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమిర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హావేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా విగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలింగే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.


గాంధీభవన్‌లో రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

కార్పొరేషన్ల ఏర్పాటుపై కాంగ్రెస్ నేతల హర్షం

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన సామాజిక వర్గాలకు సంబంధించి ప్రభుత్వం పలు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. మున్నూరు కాపు, పెరిక, మత్స్యకార సామాజిక వర్గాల నేతలు గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పద్మశాలీల ఉన్నతి కోసం చరిత్రలో తొలిసారి పద్మశాలి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని పార్టీ సీనియర్ నేత మచ్చ వరలక్ష్మి అన్నారు. మున్నూరు కాపు ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసినందుకు పార్టీ నేతలు అశోక్ తేజ, అల్లం భాస్కర్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం చరిత్రాత్మకమని ఈబీసీ జాతీయాధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల శ్రీ వాసవీమాత దర్శిని ఎడిటర్ వల్లంబొట్ల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

రేపు ఎల్బీ స్టేడియంలో సీఎం ఇఫ్తార్ విందు

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ముస్లింల పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రేపు (శుక్రవారం) ఇఫ్తార్ విందు ఇవ్వనుంది. రంజాన్ తొలి శుక్రవారం సందర్భంగా ఎల్బీ స్టేడియంలో సాయంత్రం జరగనున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ముస్లిం ప్రముఖులు పాల్గొననున్నారు. ఇఫ్తార్ విందుతోపాటు స్టేడియంలో ముస్లింలు నమాజ్ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్న రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. ముఖ్యమంత్రి సలహాదారుడు షబ్బీర్ అలీ తదితరులు బుధవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌లోని పలు సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ ప్రకటించే అవకాశాలున్నాయి.

66.9 లక్షల వార్షిక వేతనంతో కన్సల్టెంట్!

- టీఎస్‌టీఎస్ ద్వారా నియమించుకోనున్న ట్రాన్స్‌కో

తెలంగాణ విద్యుత్ సంస్థల్లో సంస్కరణలు అమలు చేయడానికి వీలుగా రూ.66.90 లక్షల వార్షిక వేతనంతో కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని ట్రాన్స్‌కో నిర్ణయించింది. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్(టీఎస్‌టీఎస్) ద్వారా ఆ కన్సల్టెంట్‌ను నియమించుకోనుంది. ఈ మేరకు ట్రాన్స్‌కో సీఎండీ ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ కన్సల్టెంట్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శికి సహాయంగా విధులు నిర్వర్తించనున్నారు.

స్థానిక సంస్థల్లో అకౌంటెంటుగా పని చేయడానికి 'కాగ్' 3నెలల సర్టిఫికెట్ కోర్సు

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని స్థానిక సంస్థల్లో జమా, ఖర్చుల పద్దులను తయారుచేయడానికి 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)' దేశవ్యాప్తంగా 'సర్టిఫైడ్ అకౌంటెంట్ల'ని తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు తెలంగాణ అకౌంటెంట్ జనరల్ అనింద్యదాస్ గుప్తా తెలిపారు. చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ)తో కలిసి ఉత్సాహవంతులకు మూడు నెలల పాటు ఈ సర్టిఫికెట్ కోర్సు శిక్షణ ఇస్తామని వివరించారు. శిక్షణ పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉంటుందని, మొదటి నెల పూర్తికాగానే స్క్రీనింగ్ టెస్టు ఉంటుందని, మూడు నెలలు పూర్తయ్యాక మెయిన్ టెస్టు ఉంటుందని తెలిపారు. ఈ రెండు టెస్టులు పూర్తిచేసినవారికి సర్టిఫికెట్లను ప్రదానం చేస్తారని, వారు గ్రామ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థల్లో అకౌంటెంట్లుగా పనిచేయడానికి అర్హులవుతారని వివరించారు. కోర్సు చేయాలనుకునేవారు https://iba.icaiarవెబ్‌సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని తెలి

రంజాన్ నెలలో24 గంటలూ షాపులు తెరవాలి

- పోలీసులకు మజ్లిస్ ప్రజాప్రతినిధుల బృందం వినతి

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో గ్రేటర్ పరిధిలోని వ్యాపార-వాణిజ్య కేంద్రాలు, హోటళ్లు 24 గంటలూ నిరాటంకంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మజ్లిస్ పార్టీ ప్రజాప్రతినిధుల బృందం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రధానంగా గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో రాత్రిపూట కొనసాగిస్తున్న దుకాణాలు, హోటళ్లను పోలీసులు అడ్డుకుని బలవంతంగా మూయించివేస్తున్నారని పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు బుధవారం నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి, రాచకొండ కమిషనర్ తరుణ్ జోషిలను కలిసి కొన్ని ప్రాంతాల్లో రాత్రిపూట హోటళ్లను బలవంతంగా మూసివేయిస్తున్న పోలీసులకు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. హోటళ్లు, వ్యాపార వాణిజ్య కేంద్రాలు నిరంతరం పని చేయడానికి వీలుగా పోలీసు శాఖ నుంచి తగిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు హామీ ఇచ్చినట్లు మజ్లిస్ ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెరాజ్ తెలిపారు.

పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఈఎన్సీగా కనకరత్నం

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ విభాగానికి ఇన్‌చార్జీ ఈఎన్సీగా వి.కనకరత్నం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుత ఈఎన్సీ బి.సంజీవరావు పొడిగింపును రద్దుచేయడంతో కొత్త ఈఎన్సీ నియామకం అనివార్యమైంది దీంతో కనకరత్నాన్ని ఇన్‌చార్జీ ఈఎన్సీగా నియమించారు. మరో ఏడాదిపాటు సర్వీసులో కొనసాగనున్న ఆయన... ఇప్పటివరకు ఇంజనీరింగ్ చీఫ్ ఇంజనీర్(టెక్నికల్) హోదాలో పనిచేశారు.

ఏపీలో 2018 గ్రూప్-1 మెయిన్స్ రద్దు

- జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలు
- మెయిన్స్ పరీక్ష తాజాగా నిర్వహించండి
- అభ్యర్థులకు 2 నెలల సమయం ఇవ్వాలి: ఏపీ హైకోర్టు

అమరావతి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో 2018లో ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మూల్యాంకనం చేసేందుకు అనుసరించిన విధానం చట్ట నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. జవాబుపత్రాలను పలుమార్లు మూల్యాంకనం చేయడం ఏపీపీఎస్సీ నిబంధనల్లోని రూల్ 3(9)కి విరుద్ధమని పేర్కొంది. మెయిన్స్‌లో అర్హులుగా పేర్కొంటూ 2022 మే 26న ఏపీపీఎస్సీ విడుదల చేసిన జాబితాను రద్దు చేసింది. తాజాగా మెయిన్స్ పరీక్ష నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా జవాబుపత్రాలు మూల్యాంకనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఏపీపీఎస్సీని ఆదేశించింది. అభ్యర్థులు పరీక్షకు సిద్ధమయ్యేందుకు కనీసం రెండునెలల సమయం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఎంపిక ప్రక్రియను ఆరునెలల్లో పూర్తి చేయాలని తేల్చిచెప్పింది. ఇప్పటికే పోస్టింగ్ తీసుకున్న అభ్యర్థులు కోర్టు ఇచ్చే తుది తీర్పుకి కట్టుబడి ఉంటామని, భవిష్యత్తులో చట్టబద్ధమైన హక్కు కోరబోమని అఫిడవిట్ సమర్పించారని గుర్తుచేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు బుధవారం తీర్పు ఇచ్చారు. ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జవాబుపత్రాల మూల్యాంకనంలో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఆ ప్రక్రియను రద్దు చేయాలని కోరుతూ పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై బుధవారం తీర్పు వెలువడింది. కాగా, దీనిపై అప్పీలుకు వెళ్తామని ఏపీపీఎస్సీ పేర్కొంది.

పాడైంది పన్ను కాదు.. వెన్నెముక!

- మేడిగడ్డ సమస్యను చిన్నదిగా చూపేందుకు కేసీఆర్ యత్నం
- ఆయన అవినీతి జబ్బు అన్నారం, సుందిళ్లకూ పాకింది
- నీచమైన భాషకు ఆద్యుడు కేసీఆర్ కాదా?: పొంగులేటి



హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టులో పాడైంది పన్ను కాదని.. వెన్నెముక లాంటి బ్యారేజీ పిల్లర్లని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 'ఒక్క పన్ను పాడైతే అన్నిటినీ పీకేసుకుంటామా?' అంటూ మంగళవారం కరీంనగర్ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. "మాజీ సీఎం కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేది. కానీ, ఆయన అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ బ్యారేజీ. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే. మనిషి శరీరంలో కాళ్లు, చేతులు, ముక్కు, ముఖం అన్నీ బాగానే ఉన్నా, వెన్నెముక విరిగిపోతే ఎలా ఉంటుందో..కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉంది. మేడిగడ్డ తర్వాత అన్నారం, సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు అన్నారం, సుందిళ్లకు కూడా పాకింది. నేనే ఇంజనీర్, డిజైనర్, తాపీ మేస్త్రీ అన్నట్లుగా కేసీఆర్ వ్యవహరించారు" అని పొంగులేటి ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజీలో 7పిల్లర్లు 3అడుగుల మేర కుంగాయని జాతీయ డ్యామ్‌సేఫ్టీ అథారిటీ, కేంద్ర జల వనరుల నిపుణులు.. ఏకరువు పెడుతుంటే అపర మేధావి కేసీఆర్ మాత్రం.. చిన్న సమస్యగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చలో పాల్గొనకుండా పారిపోయిన వ్యక్తి, 80వేల పుస్తకాలు చదివిన మేధావి, కాళేశ్వరం రూపశిల్పి, ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడతాడట.. అని ఎద్దేవా చేశారు. భూమి, ఆకాశం ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. టీఆర్ఎస్ స్థానంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని చెప్పారు. దేశంలో గత్తెర లేపుతా, భూకంపం సృష్టిస్తానని చెప్పిన కేసీఆర్ ఎక్కడా పోటీ చేయలేక చేతులెత్తేయగా.. తెలంగాణ ప్రజలు కూడా ఆయన కుర్చీ మడత పెట్టారన్నారు. మున్ముందు ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజలు అత్యాశకు పోయారంటూ ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టి, రూ.400కే సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. రేవంత్ భాష గురించి కేసీఆర్ మాట్లాడడం దయ్యాలు వేదాలను వల్లించినట్లే ఉందన్నారు. తోకమట్ట, బొందలగడ్డ, సన్నాసి, రండ వంటి పదాలను అలవోకగా వాడింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాజకీయాల్లో నీచమైన భాష, తిట్ల ప్రయోగాలకు కేసీఆరే ఆద్యుడని పొంగులేటి విమర్శించారు.

సచివాలయ నిర్మాణంలో.. ఐటీ పేరిట లూటీ!

(మొదటిపేజీ తరువాయి)

అంశంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. మూడేళ్ల క్రితం శంకుస్థాపన జరిగిన నూతన సచివాలయ భవనం.. నిర్మాణం పూర్తయి గతేడాది మే నెల నుంచి అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. నూతన సచివాలయం కోసం 27.9 ఎకరాలు కేటాయించగా, ఇందులో 8.58 లక్షల చదరపు అడుగుల్లో భవన నిర్మాణం జరిగింది. కాగా, నిర్మాణం పూర్తయ్యాక ఇందులో సెక్రటేరియట్ క్యాంపస్ ఏరియా నెట్‌వర్క్ (స్కాన్) ఏర్పాటుతోపాటు ఇంటర్నెట్, ఇక్కడి అన్ని శాఖలు, శాఖాధిపతులు, ఐఏఎస్ అధికారులకు కావాల్సిన కంప్యూటర్లు, ఇతర ఐటీ పరికరాలను సమకూర్చాల్సిన బాధ్యతను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) శాఖకు అప్పగించారు. మొత్తం భవనంలో ఐటీ పనులు చేపట్టేందుకు రూ.180 కోట్లు ఖర్చవుతుందని రెండేళ్ల క్రితం అంచనా వేశారు. ఈ మేరకు ఐటీ శాఖ అప్పట్లో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది. అయితే ఆరు నెలల తర్వాత మొత్తం పరికరాలకు రూ.361 కోట్లు అవుతుందంటూ ఐటీ శాఖ మరో ప్రతిపాదన పంపింది. దీనిపై ఎలాంటి విచారణ చేయకుండానే గత ప్రభుత్వం సవరణ ప్రతిపాదనలకు అంగీకారం తెలిపింది.

టెండర్ల ద్వారా పనులు అనుమతించాల్సి ఉన్నా

ప్రభుత్వ నిబంధనల ప్రకారం భారీ పనులను గ్లోబల్ టెండర్ల ద్వారా మాత్రమే అనుమతించాల్సి ఉంటుంది. గతంలో ఐటీ శాఖలోని ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (మీసేవ) శాఖ సర్వీస్ ప్రొవైడర్ల కోసం గ్లోబల్ టెండర్లను ఆహ్వానించారు. ఆ ప్రాజెక్టు విలువ రూ.22 కోట్లు మాత్రమే. అలాగే రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖలో సిస్టమ్స్, సర్వర్ నిర్వహణ, నెట్‌వర్కింగ్ కోసం కూడా గ్లోబల్ టెండర్లను పిలిచారు. ఐటీ శాఖ అధీనంలోని ఈ ప్రాజెక్టు విలువ రూ.70 కోట్లు. కానీ, రూ.180 కోట్లకు సంబంధించిన పనులకు మాత్రం గ్లోబల్ టెండర్లు పిలవకుండా అధికారులు ఇష్టారీతిన వ్యవహరించారు. నిబంధనల ప్రకారం ఐటీ పరికరాల కొనుగోళ్లను తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీఎస్‌టీఎస్) చేపట్టాల్సి ఉంటుంది. దీంతో తమకు కావాల్సిన పరికరాలను టీఎస్‌టీఎస్ ద్వారా కొనుగోలు చేయాలని ఐటీ శాఖ ఉన్నతాధికారులు భావించారు. అయితే గ్లోబల్ టెండర్లు లేకుండా, పత్రికల్లో ఎలాంటి ప్రకటన ఇవ్వకుండా ఈ ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో తాము జోక్యం చేసుకోలేమని టీఎస్‌టీఎస్ స్పష్టం చేసింది. న్యాయసలహా తీసుకున్న తర్వాతే ఓ నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో.. టీఎస్‌టీఎస్‌ను పక్కనబెట్టారు. ఎలాంటి టెండర్లు పిలవకుండానే అత్యవసర పనులంటూ నామినేషన్ విధానంలో కేటాయించారు. పైగా, కొనుగోలు చేసిన పరికరాల ధరలనూ మార్కెట్ ధర కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా వేసినట్లు తెలిసింది. ఉదాహరణకు.. అన్ని ప్రభుత్వ విభాగాల్లోని కార్యదర్శి స్థాయి అధికారుల చాంబర్లలో అమర్చేందుకు నెట్‌వర్క్ స్విచ్‌లను కొనుగోలు చేశారు. అయితే ఒక్క స్విచ్ ధర గరిష్ఠంగా రూ.1.10 లక్షలు ఉండగా.. రూ.3.5 లక్షలుగా పేర్కొన్నట్లు తెలిసింది. ఇలా ప్రతి కొనుగోళ్లలోనూ అధిక ధరలు చూపి భారీ కుంభకోణానికి పాల్పడ్డారని సమాచారం.



భవన నిర్మాణం ఖర్చులో 30 శాతమా..?

గత ప్రభుత్వం పేర్కొన్నట్లు సచివాలయ భవనం మొత్తం నిర్మాణ ఖర్చు రూ.617 కోట్లు. అయితే ఐటీ పరికరాల కొనుగోళ్లకు రూ.180 కోట్లు (30 శాతం) ఖర్చు చేయడంపై అప్పట్లో నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నగరంలో కొనసాగుతున్న ప్రముఖ అంతర్జాతీయ ఐటీ సంస్థల్లోని భారీ భవంతుల్లోనూ పరికరాలకు ఇంత ఖర్చు కాదని వారు పేర్కొన్నారు. రూ.180 కోట్లకే నిపుణులు ఆశ్చర్యపోయిన నేపథ్యంలో రూ.361 కోట్లకు పెంపుతో నిధుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముందుగా పేర్కొన్న రూ.180 కోట్లను గత ప్రభుత్వం విడుదల చేయగా, సవరించిన అంచనా ప్రకారం మరో రూ.181 కోట్ల నిధుల విడుదలకు ఐటీ శాఖ ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం దీని బిల్లుల వ్యవహారం ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. కాగా, పరికరాల కొనుగోళ్లలో ఐటీ శాఖ ఉన్నతాధికారి పాత్ర ప్రముఖంగా ఉందని తెలిసింది. ఇదిలా ఉండగా.. సెక్రటేరియట్ భవన నిర్మాణం ఖర్చు రూ.617 కోట్లు అని గత ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ.. తర్వాత అంచనాలను సవరించారు. కొత్త అంచనా ప్రకారం ఖర్చు రూ.1000 కోట్లు దాటడంతో.. ఈ లెక్కలపై ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించింది. దీంతో నిర్మాణ ఖర్చుతోపాటు ఐటీ కొనుగోళ్ల విషయంపైనా విచారణ జరపాలని నిర్ణయించినట్లు తెలిసింది. సీఎంవో ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి విజిలెన్స్ విచారణకు ఆదేశించినట్లు సమాచారం. విచారణకు పూర్తిగా సహకరించాలని, విచారణ కమిటీ కోరే అన్ని వివరాలు అందించాలని ఐటీ శాఖకు లేఖ రాసినట్లు, ఈ విచారణ త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలిసింది.

మైహోం సిమెంట్స్‌కు నోటీసులు!

- కీర్తి ఇండస్ట్రీ, మరో ముగ్గురు వ్యక్తులకు..
- 16న సీసీఎల్ఏలో హాజరవ్వాలని ఆదేశం
- భూదాన్ భూముల్లోని కట్టడాలను ఎందుకు కూల్చివేయరాదో తెలపాలని సూచన

మేళ్లచెర్వు, మార్చి 13: సూర్యాపేట జిల్లా మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలో మైహోం సిమెంట్స్ చేపడుతున్న వివాదాస్పద కట్టడాలకు సంబంధించి ఆ సంస్థకు సీసీఎల్ఏ నోటీసులు జారీ చేసింది. సీసీ ఇండస్ట్రీ, మరో ముగ్గురు వ్యక్తులకు కూడా నోటీసులు జారీ చేసింది. మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 1057లో 150 ఎకరాల భూదాన్ భూమిలోని 113 ఎకరాల్లో మైహోం సంస్థ పదేళ్లుగా నిర్మాణాలు చేపట్టింది. రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, భూదాన్ బోర్డు ఇన్‌చార్జి నవీన్ మిత్తల్ ఈ నెల 2న 113 ఎకరాలు ఉన్న మైహోం సంస్థకు, 18.20 ఎకరాలు ఉన్న కీర్తి ఇండస్ట్రీకి, 21.20 ఎకరాలు ఉన్న జాస్తి త్రివేణికి, 3.01 ఎకరాలు కలిగిన పెండ్లి శ్రీనివాస్‌కు, 0.18 ఎకరాలు ఉన్న వారం రంగయ్యకు నోటీసులు జారీ చేశారు. ఈ భూదాన్ భూముల్లో అక్రమ కట్టడాలను ఎందుకు తొలగించకూడదో సదరు సంస్థలు, వ్యక్తులు చెప్పాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. ఈ నెల 16న సీసీఎల్ఏ కార్యాలయంలో హాజరు కావాలని స్థానిక తహసీల్దార్ జ్యోతి ద్వారా ప్రభుత్వం నోటీసులు పంపింది. నోటీసులు జారీ చేసిన విషయాన్ని తహసీల్దార్ జ్యోతి ధ్రువీకరించారు. భూదాన్ చట్ట ప్రకారం పట్టా కలిగిన వ్యక్తులు సేద్యం మాత్రమే చేసుకోవాలని, విక్రయించడానికి అనర్హులని చట్టంలో ఉంది. దీన్ని ఉల్లంఘించి రైతుల నుంచి ఆ భూమిని సంస్థలు కొనుగోలు చేసి, నిర్మాణాలు చేపట్టారనే ఆరోపణలొచ్చాయి. దీనిపై 2010లో పత్రికల్లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అప్పటి అదనపు కలెక్టర్ స్వర్ణ వెంకటేశ్వరరావు..ఆ భూములను భూదాన్ బోర్డుకు స్వాధీన పరిచారు. సదరు సంస్థలు కోర్టులో కేసు వేసి, కోర్టు ద్వారా స్టే తెచ్చుకొని అప్పటి నుంచి నిర్మాణాలు చేపడుతున్నాయి. ఆ భూములకు పట్టాలు ఇప్పించాలని తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా.. కోర్టు ఉత్తర్వుల మేరకు ప్రభుత్వం తిరస్కరించింది. ఈ వివాదంపై సీరియస్‌గా ఉన్న ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించింది.

మహిళా కమిటీలకే పాఠశాలల బాధ్యతలు

- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా కమిటీలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. స్కూళ్ల శానిటేషన్ నుంచి విద్యార్థులకు అందించే ఉచిత దస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజనం, నిర్మాణాలు, మరమ్మతు పనులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్త పనులు ఇకపై ఈ మహిళా కమిటీల పర్యవేక్షణలోనే జరుగనున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. పాఠశాల స్థాయిలో గతంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఉండేవి. అయితే ఈ కమిటీల కాలపరిమితి రెండు రోజుల క్రితమే ముగిసింది. ఇప్పుడు వాటి స్థానంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లో ఉండే స్వయం సహాయక బృందాల సభ్యుల నుంచి రెండు స్థాయిల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. మొదట స్కూల్ పరిధిలో. తర్వాత గ్రామ, ప్రాంతీయ స్థాయిల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీలకు ప్రధానోపాధ్యాయుడు మెంబర్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఈ కమిటీల ఏర్పాటుకు అనుసరించాల్సిన విధానం, కమిటీల అధికారాలు, బాధ్యతలకు సంబంధించిన విధి విధానాలను ప్రభుత్వం త్వరలో ప్రకటించనుంది.

బీఆర్ఎస్ పాలనలోనే పాలమూరు వెనుకబాటు

రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.. తెల్ల రేషన్‌కార్డున్న వారు కరెంట్ బిల్లు చెల్లించొద్దు : డిప్యూటీ సీఎం భట్టి

- ఐదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులు పూర్తి
- క్యాబినెట్‌లో భట్టినే నంబర్ 2: ఉత్తమ్

మక్తల్, కోదాడరూరల్, మధిరటౌన్, వైరా, మార్చి 13: బీఆర్ఎస్ పాలనలోనే పాలమూరు జిల్లా వెనుకబాటుకు గురైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చి అథోగతి పాలు చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి గట్టెక్కించేందుకు ఆదాయ మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తోందన్నారు. కేసీఆర్ సీఎం కాకముందు రూ.69వేల కోట్లున్న రాష్ట్ర అప్పులు ఇప్పుడు రూ.6.71 లక్షల కోట్లకు పెరిగాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ లో లెవల్ కెనాల్‌లో 400 మీటర్ల బండరాయిని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి భట్టి పరిశీలించి పూజలు చేశారు. అలాగే సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రెడ్లకుంట గ్రామం, ఖమ్మం జిల్లా మధిర, వైరాలో పలు అభివృద్ధి పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమాల్లో భట్టి, మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఆయా సభల్లో భట్టి మాట్లాడుతూ...రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా అమలు చేస్తామని, కొండలు, గుట్టలు, భూస్వాములకుకాకుండా నిరుపేద రైతులందరికీ రైతు భరోసా అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుంది, చేసేదే చెబుతుందని తెలిపారు. తెల్ల రేషన్‌కార్డున్న వారు కరెంట్ బిల్లు కట్టాల్సిన అవసరంలేదని తెలిపారు. లబ్ధిదారుల పేరు పొరపాటున జాబితాలో లేకుంటే మళ్లీ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకుంటే ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో రాబోయే ఐదేళ్లలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఆధ్వర్యంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాల కోసం రూ.3వేల కోట్లు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర క్యాబినెట్‌లో భట్టి విక్రమార్కనే నంబర్ 2 అని ఉత్తమ్ తెలిపారు.


ప్రజా దీవెన సభలో మాట్లాడుతున్న భట్టి

ఆగస్టు నాటికి వైరాకు గోదావరి జలాలు

భద్రాద్రి జిల్లాలో గోదావరిపై చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా రూ.99.16 కోట్లతో 18ఎల్ డిస్ట్రిబ్యూటరీ, మెయిన్ కెనాల్ 100.225 కిలోమీటర్ సర్ప్‌లెస్ రెగ్యులేటర్ నిర్మాణానికి బుధవారం ఖమ్మం జిల్లా వైరాలో రిజర్వాయర్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే శంకుస్థాపన అనంతరం భట్టి, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్‌లు వెంటనే హైదరాబాద్ వెళ్లిపోయారు. తర్వాత జరిగిన బహిరంగ సభలో మంత్రి తుమ్మల మాత్రమే పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ..ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను అందించడమే తన జీవితాశయమన్నారు. ఆగస్టునాటికి గోదావరి జలాలు వైరా రిజర్వాయర్‌కు తీసుకువస్తామన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లో 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని తెలిపారు.

అడుగడుగునా మొరాయించిన హెలికాప్టర్

డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ ప్రయాణించిన హెలికాప్టర్ పలుమార్లు మొరాయించింది. ఇంధనం నిల్వ తగ్గడంతో మధ్యాహ్నం 2:10 గంటల ప్రాంతంలో సూర్యాపేటలోనే కొద్దిసేపు నిలిపారు. భట్టి, ఉత్తమ్ రోడ్డు మార్గం గుండా కోదాడ వెళ్లాల్సి రావడంతో 1.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సభ 3 గంటలకు ప్రారంభమైంది. కోదాడ నుంచి మధిరకు వచ్చిన హెలికాప్టర్.. మరో సారి సాంకేతిక సమస్యతో నిలిచిపోయింది. దీంతో వారిద్దరూ రోడ్డుమార్గంలో వైరా పర్యటనకు వెళ్లారు.

ఎస్ఐబీలో స్పెషల్‌రూం.. జిల్లాలో వార్‌రూమ్స్!

(మొదటిపేజీ తరువాయి)

ప్రణీత్‌రావు నేరాలన్నింటినీ అంగీకరించాడని పేర్కొంటూ వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ కార్యాలయం బుధవారం రాత్రి మీడియాకు ప్రెస్‌నోట్ విడుదల చేసింది. దీన్ని బట్టి.. ప్రణీత్‌రావు ఎవరి ఆదేశాల మేరకు ట్యాపింగ్‌లు చేశాడో వెల్లడించినట్లు స్పష్టమవుతోంది. దీంతో.. గత ప్రభుత్వ పెద్దల చుట్టూ ఉచ్చు బిగుస్తోందని తెలుస్తోంది. అంతేకాదు..! ఎస్ఐబీలో మరో నలుగురు అధికారుల పేర్లను కూడా బయటపెట్టడంతో.. వారిని కూడా అరెస్టు చేయనున్నట్లు సూత్రప్రాయంగా తెలిసింది.

వార్‌రూమ్‌ల జోరు

ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు వార్‌రూమ్‌లను ఏర్పాటు చేసుకోవడం సాధారణమే..! ప్రణీత్‌రావు ఏకంగా ఎస్ఐబీ కేంద్రంగా పలు జిల్లాల్లో వార్‌రూమ్‌లను ఏర్పాటు చేశారని పంజాగుట్ట పోలీసులు గుర్తించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఓ కీలక నేత ఆదేశాలతో పర్వతగిరిలో ఓ వార్‌రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తేల్చారు. సదరు నాయకుడి ఆదేశాలతో విపక్ష నేతలతోపాటు.. కొంత మంది ప్రభుత్వ అధికారులు, విపక్ష నేతలకు నిధులను సమకూర్చే వ్యాపారవేత్తల ఫోన్లను ఎస్ఐబీలో ట్యాప్‌చేసి.. వెనువెంటనే పర్వతగిరి వార్‌రూమ్‌కు చేరవేసేవాడని నిర్ధారించినట్లు తెలిసింది. ఆ సమాచారం ఆధారంగా సదరు నేత తన రాజకీయ ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బతీసే ప్రయత్నాలు చేసినట్లు.. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నుంచే ఈ కుట్ర జరిగినట్లు సమాచారం. ఈ విషయంలో ఎస్ఐబీ ఉన్నతాధికారులు ప్రణీత్‌రావుకు పూర్తిస్వేచ్ఛ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఇదే క్రమంలో.. కరీంనగర్, సిద్దిపేట, గజ్వేల్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో వార్‌రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు పంజాగుట్ట పోలీసులకు ప్రణీత్‌రావు వాంగ్మూలమిచ్చినట్లు సమాచారం.

రహస్య ప్రదేశంలో విచారణ

మంగళవారం రాత్రి ప్రణీత్‌రావును అరెస్టు చేశాక.. యూసుఫ్‌గూడ సమీపంలోని ఓ రహస్య ప్రదేశంలో విచారించినట్లు తెలిసింది. ప్రాథమిక విచారణను సాంతం వీడియో రికార్డింగ్ చేసినట్లు సమాచారం. డీసీపీ విజయ్‌కుమార్ ఈ విచారణను స్వయంగా పర్యవేక్షించగా.. సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఎప్పటికప్పుడు వివరాలను తెలుసుకున్నట్లు తెలిసింది. జూబ్లీహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి దర్యాప్తు బాధ్యతలను అప్పగించారు. బుధవారం మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా.. ప్రణీత్‌రావుకు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. అదే సమయంలో వారం రోజుల పాటు ప్రణీత్‌రావును కస్టడీకి ఇవ్వాలంటూ పంజాగుట్ట పోలీసులు పిటిషన్ వేశారు. ఒకట్రెండు రోజుల్లో ఈ పిటిషన్‌పై కోర్టు నిర్ణయం తీసుకోనుంది.

వజ్రాల వ్యాపారి కోసం..

గత ప్రభుత్వ పెద్దల కోసం ఫోన్ ట్యాపింగ్‌లు చేసిన ప్రణీత్ రావు.. స్వామికార్యంతోపాటు.. స్వకార్యాన్ని నెరవేర్చుకున్నట్లు దర్యాప్తు అధికారులు ఆధారాలను సేకరించినట్లు తెలిసింది. ఓ ప్రముఖ వజ్రాల వ్యాపారి తన ప్రత్యర్థుల వ్యూహాలను తెలుసుకునేందుకు ప్రణీత్‌రావు వారి ఫోన్లను ట్యాప్ చేసినట్లు సమాచారం. అందుకు ప్రతిగా ప్రణీత్‌రావుకు సదరు వజ్రాల వ్యాపారి నుంచి భారీగా నజరానాలు దక్కినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

ప్రణీత్‌రావుపై మరో ఫిర్యాదు

పంజాగుట్ట, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రణీత్‌రావు తమ కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాప్ చేశారంటూ సంధ్య కన్వెన్షన్ ఎండీ, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీధర్‌రావు తన అడ్వొకేట్ అరుణ్ ద్వారా బుధవారం పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. "గత ప్రభుత్వ హయాంలో నా ఫోన్‌తోపాటు.. నా కుటుంబ సభ్యుల ఫోన్లను ట్యాప్ చేశారు. నన్ను తీవ్ర ఇబ్బందులపాలు చేశారు. ఓ సంస్థలో ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న ఇ.సాంబశివరావు అనే వ్యక్తి తనకు మంత్రులు, పోలీసులతో మంచి పరిచయాలున్నాయని, నాతో వ్యాపారాలు చేస్తానని చెప్పి నమ్మించారు. ఆ తర్వాత మా మధ్య గొడవలు రావడంతో అతణ్ని దూరం పెట్టాను. ఆ తర్వాత నా ఫోన్లను ట్యాప్ చేయించి, 40కి పైగా అక్రమ కేసులు పెట్టారు. ప్రణీత్‌రావుతో పాటు.. ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావు, వారి సామాజిక వర్గానికి చెందిన మరికొందరు పోలీసు అధికారులు ఈ కుట్ర వెనక ఉన్నారు. ఆ అధికారులు నాతో నేను ఏం చేస్తున్నానో.. ఎవరితో ఏం మాట్లాడుతున్నానో అన్నీ తెలుసంటూ పలుమార్లు బెదిరించారు. రాజ్యాంగం కల్పించిన నా వ్యక్తిగత స్వేచ్ఛ, గోప్యతకు భంగం కలిగించే విధంగా నాపై కుట్రలు చేశారు" అని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

జమ్మికుంట తహసీల్దార్ అక్రమాస్తులు 12 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

తహసీల్దార్‌గా పనిచేశారు. ఎన్నికల సమయంలో జమ్మికుంటకు బదిలీ అయ్యారు. ఆమె అక్రమార్జనకు పాల్పడుతోందంటూ ఏసీబీకి ఫిర్యాదులు వెళ్లడంతో.. బుధవారం రజని ఇంటిపై, ఆమె సన్నిహితులైన ఐదుగురి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో.. రెండంతస్తుల భవనం, 21 ఇంటి స్థలాలు, ఏడు ఎకరాల వ్యవసాయ భూమి, రెండు కార్లు, మూడు ద్విచక్ర వాహనాలు, రూ.లక్షన్నర నగదు, బ్యాంకులో మరో రూ.25లక్షల నగదు, కిలోన్నర బంగారు ఆభరణాలను గుర్తించారు. వీటి డాక్యుమెంట్ విలువ రూ.3.20కోట్లుగా ఉంటుందని లెక్కగట్టారు. బహిరంగ మార్కెట్లో రూ.12 కోట్లకు పైనే విలువ ఉంటుందని అంచనా వేశారు. దీంతో ఆమెను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. కాగా.. రజని ధర్మసాగర్ తహసీల్దార్‌గా ఉన్న సమయంలో ఓ మండల ప్రజాప్రతినిధితో వైరం ఉన్నట్లు తెలిసింది. ఆమె కేసు పెట్టడం వల్ల సదరు ప్రజాప్రతినిధి ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా.. జమ్మికుంటకు వచ్చీరాగానే.. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల(ఆర్‌ఐలు)పై ఫిర్యాదుల దుమ్ము దులిపారు. కలెక్టర్‌కు ఆమె ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇద్దరు ఆర్‌ఐలను బదిలీ చేశారు. ఈ ముగ్గురూ ఏసీబీకి ఫిర్యాదులు చేసి ఉంటారని తెలుస్తోంది. ఇటీవల రజనిపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయనే వదంతులు వ్యాప్తిచెందాయి. బుధవారం ఆమె ఇంట్లో, సన్నిహితుల ఇళ్లలో ఏసీబీ సోదాలు జరగడం గమనార్హం.!

హెచ్‌ఎం, సీనియర్ ఉపాధ్యాయుడికి చెక్ పవర్

మెదక్ అర్బన్, మార్చి 13: ప్రభుత్వ పాఠశాలల్లో నిధుల వినియోగానికి సంబంధించి మూడు నెలలుగా ఉన్న గందరగోళానికి తెరపడింది. ప్రధానోపాధ్యాయులకు, సీనియర్ ఉపాధ్యాయుడికి ఉమ్మడి చెక్ పవర్ కల్పిస్తూ విద్యాశాఖ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలలో పాత విద్యా కమిటీలు రద్దు చేయడం, కొత్త కమిటీల ఎన్నికలను సర్కారు నిలిపివేయడంతో నిధుల వినియోగంపై మూడు నెలలుగా గందరగోళం ఉంది. గ్రాంట్లు వినియోగంలో సమస్యలు ఏర్పడి ఇప్పటికే చేపట్టిన పలు పనులతో పాటు కాంట్రాక్టర్లకు చెల్లింపులు కూడా ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో విద్యా శాఖ ఇచ్చిన ఉత్తర్వులతో నిధులు వినియోగానికి లైన్‌క్లియర్ అయింది. పాఠశాలల నిర్వహణ యాజమాన్య కమిటీ నూతన కమిటీలు కొలువుదీరే వరకు హెచ్‌ఎం, సీనియర్ ఉపాధ్యాయుడికి జాయింట్‌గా చెక్ పవర్ ఇచ్చింది. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలను జత చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బడిలోని ఉపాధ్యాయులంతా నిధుల వినియోగానికి సంబంధించిన తీర్మానంపై సంతకం చేయాలని పేర్కొంది.

వీణవంక రెవెన్యూ కార్యాలయం ప్రక్షాళన

- 11 మంది ఉద్యోగులపై బదిలీ వేటు
- కరీంనగర్ కలెక్టర్ సంచలన నిర్ణయం

వీణవంక, మార్చి 13: కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంచలన నిర్ణయం తీసుకున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వీణవంక మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం 11 మంది అధికారులు, సిబ్బందిని బదిలీ చేశారు. వీణవంకకు చెందిన ఓ మహిళ భూమిని ఇతరుల పేరుమీదకు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణలు, ఇతర ఫిర్యాదులు రావడంతో వారిపై వేటు పడినట్లు సమాచారం. వీణవంకకు చెందిన రామిడి శివప్రియ ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు. ఆమె పేరు మీద ఉన్న 16 గుంటల భూమిని ధరణి ఆపరేటర్ అరుణ్ తహసీల్దార్ డిజిటల్ కీని ఉపయోగించి ముగ్గురు వ్యక్తుల పేరు మీద అక్రమంగా పట్టా చేశాడు. ఆ సమయంలో తహసీల్దార్ తిరుమల్‌రావు ఎన్నికల విధుల్లో ఉన్నారు. తర్వాత తెలుసుకున్న తిరుమల్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ అంశం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో విచారణకు ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు తహసీల్దార్ తిరుమల్‌రావు, ధరణి ఆపరేటర్ అరుణ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. మిగిలిన సిబ్బందిపై పలు ఫిర్యాదులు రావడంతో కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆర్‌ఐలు, అటెండర్లు మొత్తం 11 మందిని బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

చదివిన చోటే 'బాస్'!

- నాడు విద్యార్థి.. నేడు ఉన్నతాధికారి
- బీసీ గురుకుల సెక్రటరీగా సైదులు
- 27 ఏళ్ల క్రితం 8 నుంచి టెన్త్ వరకు
- 'నాగార్జున విద్యాశ్రమం'లో చదువు
- గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: 'ఆంధ్రజ్యోతి'తో సైదులు

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): విద్యనభ్యసించిన విద్యా సంస్థలకే ఉన్నతాధికారి అవ్వడం అందరికీ సాధ్యం కాదు. అలాంటి అవకాశం కొంత మందికే వస్తుంటుంది. బీసీ గురుకులాల సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన బడుగుల సైదులు ఈ కోవలోకే వస్తారు. సరిగ్గా 27 ఏళ్ల క్రితం బీసీ గురుకులంలో చేరి.. ఇపుడు అదే విద్యాసంస్థలకు సెక్రటరీ అవ్వడం అరుదైన విషయం. అటవీశాఖ అధికారిగా ఉన్న ఆయనను ప్రభుత్వం బీసీ గురుకులాల సెక్రటరీగా బదిలీ చేసింది. బుధవారం తెలుగు సంక్షేమ భవన్‌లోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి, గురుకులాల ప్రస్తుత పరిస్థితిపై వివరాలు అడిగారు. గత సెక్రటరీ మల్లయ్యబట్టు అన్ని అంశాలను వివరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు చెందిన సైదులు 1987 నుంచి 1990వరకు 8 నుంచి 10వ తరగతి వరకు నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ వద్ద అప్పటి ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన 'నాగార్జున విద్యాశ్రమం' (బీసీ గురుకులాన్ని అపుడు ఈ పేరుతో పిలిచేవారు)లో చదువుకున్నారు. అనంతరం ఉస్మానియాలో బీటెక్ పూర్తిచేసి, తరువాత రాష్ట్ర అటవీశాఖలో ఉద్యోగంలో చేరారు. అనంతరం 2005 బ్యాచ్‌లో కన్‌ఫర్డ్ ఐఎఫ్‌ఎస్ (ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్) అయ్యారు. తాను బీసీ గురుకులంలోనే చదువుకోవడంతో అక్కడున్న సమస్యలేంటో తనకు తెలుసని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. మొదటగా విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేలా శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు కూడా గతంలో బీసీ గురుకులాల్లో చదువుకున్నవారే కావడం గమనార్హం.



బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు

చెరువు మింగిన ఇళ్ల స్థలాలు

అమీన్‌పూర్ పెద్ద చెరువులో నీట మునిగిన ప్లాట్లు.. స్థలాలు కోల్పోయిన దాదాపు ఐదు వేల మంది బాధితులు

- పదేళ్లుగా దిగువకు నీటిని వదలకపోవడంతో పెరిగిన నీటి మట్టం
- చెరువు విస్తీర్ణం పెరిగి ప్లాట్లు కనుమరుగు
- కాగితాలకే పరిమితమైన జీవవైవిధ్యం
- మురికికూపంలా మారిన పెద్ద చెరువు
- జేఏసీగా ఏర్పడి న్యాయం కోసం పోరాడుతున్న బాధితులు

పటాన్‌చెరు, మార్చి 13: అమీన్‌పూర్ పెద్ద చెరువు ముంపుతో ఇండ్ల స్థలాలను కోల్పోయిన దాదాపు ఐదు వేల మంది బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇటీవల నిర్వహించిన సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్లాట్ల యజమానులు హాజరయ్యారు. చెరువు చుట్టుపక్కల ముంపునకు గురైన సుమారు 30 కాలనీల నుంచి తరలివచ్చారు. చిరునామా సత్యనారాయణను సారథ్యంలో జాయింట్ యాక్షన్ కమిటీని ఎన్నుకున్నారు. త్వరలోనే సీఎం రేవంత్‌ని కలిసి న్యాయం చేయమని కోరతామన్నారు.

నేపథ్యం ఇదీ..

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దచెరువు చుట్టు పక్కల ప్రాంతంలో దాదాపు 25 ఏళ్ల క్రితం 30కి పైగా లేఅవుట్లు వేశారు. వీటిలో వేలాది మంది ప్లాట్లను కొన్నారు. అయితే, గత పదేళ్లుగా అమీన్‌పూర్ పెద్ద చెరువు నీటిని కాలువలు, తూముల ద్వారా కిందికి వదలకపోవడంతో చెరువులో నీటి మట్టం పెరిగింది. ఫలితంగా వేలాది ప్లాట్లు చెరువులో మునిగిపోయాయి. కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసి కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలు ఇప్పుడు చేతికి రాకుండా పోవటంతో వాటిని కొన్న వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొన్నేళ్లుగా తమ సమస్యపై ప్రభుత్వానికి విన్నవించే ప్రయత్నాలు చేసినా ఫలితం లభించలేదని చెబుతున్నారు. సదరు చెరువును జీవవైవిధ్య ప్రాంతంగా గుర్తించినందున నీటిని కిందికి వదిలేది లేదని అధికారులు అంటున్నారని పేర్కొంటున్నారు. వాస్తవానికి రెవెన్యూ రికార్డుల ప్రకారం చెరువు విస్తీర్ణం 97 ఎకరాలే అయినప్పటికీ.. నీటి మట్టం పెరిగిపోవటంతో మినీ రిజర్వాయర్‌గా తయారైంది. నిరంతరం మియాపూర్, బాచుపల్లి తదితర ఎగువన ఉన్న కాలనీల నుంచి పెద్ద ఎత్తున మురుగునీరు వచ్చిచేరడంతో నిండువేసవిలో సైతం చెరువు నిండుకుండను తలపిస్తోంది. పెద్ద చెరువు కింద మొత్తం 14 గొలుసుకట్టు చెరువులు, కుంటలు ఉన్నాయి. పెద్ద చెరువు నీటిని ఏటా దిగువకు వదలకపోవడంతో ఈ చెరువులు, కుంటలు క్రమంగా కబ్జాలకు గురై కనుమరుగవుతున్నాయి. అయినప్పటికీ, నీటి విడుదల జరగటం లేదు. పెద్ద చెరువులో చేపలు పెంచేవారు సైతం దిగువకు నీరు వదలకుండా అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. కాగా, పెద్ద చెరువు నీటి ముంపు కారణంగా ఇళ్ల స్థలాలతోపాటు వ్యవసాయ భూములు కూడా ఏళ్ల తరబడి నీట మునిగిపోతున్నాయి. దీంతో ఆయా భూముల రైతులు సాగును పక్కనపెట్టారు. విచిత్రమేమిటంటే గతంలో హుడా, హెచ్‌ఎండీఏ, పంచాయతీ అనుమతులతో వేసిన లేఅవుట్లు సైతం నీట మునిగాయి. సర్వేనెంబర్లు 196, 197, 198, 146, 149, 176, 177, 323, 324, 209, 211, 174, 199, 200, 202, 203, 205 లలోని దర్శన్‌నగర్, పాంచజన్య, వెదిరి, పద్మావతినగర్, వాణినగర్, ఆర్‌కే 1, ఆర్‌కే 2, ఆర్‌కే 3 తదితర 30 కాలనీలలోని ప్లాట్లు పెద్ద చెరువునీటిలో మునిగిపోయాయి. సుమారు ఐదువేల మంది ప్లాట్లు కోల్పోయారు. పదుల సంఖ్యలో రైతుల భూములు జలమయం అయ్యాయి. పాంచజన్య కాలనీలో ఓ ఇన్‌కంటాక్స్ అధికారి పదేళ్ల క్రితం రెండస్తుల భవనం నిర్మించిన తరువాత చెరువు నీరు పెరగడంతో దానిని అసంపూర్తిగా వదిలేశారు. పదేళ్లుగా చెరువు నీటిలోనే ఉన్న ఆ అసంపూర్తి భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది.



పాంచజన్య లేఅవుట్ జలమయం అవడంతో అసంపూర్తిగా వదిలేసిన రెండంతస్తుల భవనం

అభివృద్ధి శూన్యం

అమీన్‌పూర్ పెద్ద చెరువును జీవవైవిధ్య చెరువుగా ప్రభుత్వం గుర్తించినా ఎలాంటి అభివృద్ధి చర్యలు చేపట్టలేదు. చెరువులోకి నిరంతరం డ్రైనేజీ, పారిశ్రామిక వ్యర్థాలు వచ్చి చేరుతున్నాయి. ఈ మురుగునీరు వల్ల.. జీవవైవిధ్యం మాట అటుంచి.. చెరువు పరిసరాలు కంపుకొడుతూ సమీపప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో చెరువునీటిని శుద్ధి చేసేందుకు ఎస్‌టీపీ ప్లాంటు ఏర్పాటు చేస్తామని హెచ్‌ఎండీఏ అధికారులు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. ఇకనైనా చెరువు నీటిని దిగువకు వదిలి వాస్తవ చెరువు విస్తీర్ణాన్ని పరిరక్షిస్తూ, కలుషితం కాకుండా చూడాలని చెరువు చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారు డిమాండ్ చేస్తున్నారు.

నల్లవల్లి హత్య కేసులో వీడిన మిస్టరీ

- సీరియల్ కిల్లర్ డప్పు గోపాల్ అరెస్టు

గుమ్మడిదల, మార్చి 13: అతడో సీరియల్ కిల్లర్. అడ్డా మీద కూలి పనుల కోసం వచ్చే ఒంటరి మహిళలను టార్గెట్ చేస్తాడు. నమ్మించి తీసుకెళ్లి చంపేస్తాడు. వారి ఒంటిపై ఉన్న ఆభరణాలు కాజేస్తాడు. ఇప్పటికే ఐదు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న అతడు.. ఓ కేసులో యావజ్జీవ శిక్ష కూడా అనుభవించాడు. అయినా, అతడి తీరు మారలేదు. సంగారెడ్డి జిల్లా నల్లవల్లిలో ఓ మహిళను హత్య చేసి, పోలీసులకు దొరికిపోయాడు. ఈ మేరకు జిన్నారం సీఐ సుధీర్‌కుమార్ వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన మూడావత్ మంగమ్మ(40) హైదారాబాద్‌లోని బాలానగర్‌లో ఉంటూ కూలి చేసుకుంటూ జీవనం సాగించేది. అదేజిల్లా అయ్యగారిపల్లికి చెందిన నిందితుడు డప్పు గోపాల్ గత ఏడాది అక్టోబర్ 28న ఆమెకు పరిచయమయ్యాడు. తాను గుమ్మడిదల ప్రాంతంలోని తోటలో పని చేస్తుండగా బంగారం దొరికిందని, దానిని అమ్మేందుకు సహకరిస్తే ఆ డబ్బులో వాటా ఇస్తానని చెప్పి నమ్మించాడు. ఆటోలో ఆమెను గుమ్మడిదలకు తీసుకువచ్చాడు. ముందస్తు పథకం ప్రకారం నల్లవల్లి అటవీ ప్రాంతంలో ఆమె ధరించిన చీరతోనే.. ఆమె మెడకు ఉరి బిగించి చంపేశాడు. ఆమె ఒంటిపై ఉన్న బంగారు పుస్తెల తాడు, కాళ్ల కడియాలు తీసుకుని పరారయ్యాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. డప్పు గోపాల్‌ను అరెస్ట్ చేశారు. గోపాల్‌పై మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాల్లో ఐదు హత్య కేసులు, రెండు రాబరీ కేసులు నమోదై ఉన్నాయి. కొడంగల్‌లో జరిగిన హత్య కేసులో యావజ్జీవ శిక్ష పడగా.. అనుభవించి బయటకు వచ్చాడు. ఆరు నెలల క్రితం కూడా నర్సాపూర్‌లో అడ్డా మీద పని కోసం చూస్తున్న ఓ మహిళను కూడా ఇలాగే తీసుకెళ్లి చంపేసి.. కాళ్ల కడియాలు, చేతి కడియాలు తీసుకుని పారిపోయాడు. ఇలా దోచుకెళ్లిన వస్తువులను గొట్టిముక్కలకు చెందిన సోని అనే మహిళ సాయంతో అమ్మించే వాడు. గుమ్మడిదల పోలీసులు నిందితుడు డప్పు గోపాల్‌తోపాటు, అతడికి సహకరించిన సోనిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలిచారు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Kukatpally (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: **K. Srinivas**. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. **Managing Director: Vemuri Radha Krishna,** Founder: K.L.N.Prasad.*

ఆంధ్రజ్యోతి
దిక్సూచి
హైదరాబాద్ ● గురువారం 14 మార్చి 2024
diksuchi@andhrajyothy.com



ఎన్‌సీహెచ్‌ఎంసీటీలో ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్

నోయిడాలోని నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ(ఎన్‌సీహెచ్‌ఎంసీటీ)- ఎమ్మెస్సీ హాస్పిటాలిటీ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా 17 ఐహెచ్‌ఎంలు ఉన్నాయి. డైరెక్ట్ అడ్మిషన్స్, ఎమ్మెస్సీ జేఈఈ 2024 కేటగిరీల్లో ప్రవేశాలు కల్పిస్తారు. డైరెక్ట్ అడ్మిషన్స్‌కు అకడమిక్ మెరిట్ ద్వారా ఎమ్మెస్సీ జేఈఈ అభ్యర్థులకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా సీట్లు అలాట్ చేస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు రెండు కేటగిరీలకు అప్లయ్ చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి 'జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ(జేఎన్‌యూ)' పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీని ప్రదానం చేస్తుంది.

అర్హత వివరాలు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ లేదా ఎన్‌సీహెచ్‌ఎంసీటీ నుంచి బీఎస్సీ(హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్) ప్రోగ్రామ్‌ను కనీసం 55 శాతం మార్కులతో పూర్తిచేయడానికి తోడు త్రీ స్టార్ హోటళ్లలో రెండేళ్లు పనిచేసిన అనుభవం ఉన్నవారికి డైరెక్ట్ అడ్మిషన్ ఇస్తారు. కేవలం హాస్పిటాలిటీ సహా ఏదేని విభాగంలో డిగ్రీ పూర్తిచేసినవారికి ఎమ్మెస్సీ జేఈఈ 2024 ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సర పరీక్షలు రాసేవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. వీరు 2024 అక్టోబరు 31 నాటికి మార్కుల పత్రాలు సబ్మిట్ చేయాలి. వయోపరిమితి నిబంధనలు లేవు.

ఎమ్మెస్సీ జేఈఈ వివరాలు: దీనిని సీబీటీ/ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఈ పరీక్షలో 100 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంగ్లీష్, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ అంశాల నుంచి డిగ్రీ స్థాయిలో ప్రశ్నలు అడుగుతారు. అప్లికేషన్ ఆఫ్ కంప్యూటర్స్, హాస్పిటాలిటీ ఆప్టిట్యూడ్ జనరిక్, జనరల్ హోటల్ ఆపరేషన్స్, కరెంట్ అఫైర్స్/జనరల్ నాలెడ్జ్, సస్టయినబుల్ టూరిజం అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అంశాల నుంచి ఒక్కోదానిలో 10 ప్రశ్నలు; హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్, రీసెర్చ్ మెథడాలజీ, అప్రిసియేషన్ ఆఫ్ కల్చరల్ డైవర్సిటీ అంశాల నుంచి ఒక్కోదానిలో 5 ప్రశ్నలు; కమ్యూనికేషన్ స్కిల్స్ ఇన్ ఇంగ్లీష్ అండ్ న్యూమరిక్ ఆప్టిట్యూడ్ నుంచి 20 ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. సమాధానాన్ని తప్పుగా గుర్తిస్తే పావు మార్కు కోత విధిస్తారు. మొత్తం మార్కులు 100. పరీక్ష సమయం రెండు గంటలు.

ముఖ్య సమాచారం
- **డైరెక్ట్ అడ్మిషన్ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు:** రూ.500
- **ఎమ్మెస్సీ జేఈఈ 2024 అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1000; జనరల్ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.700; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** డైరెక్ట్ అడ్మిషన్స్‌కు ఏప్రిల్ 15; ఎమ్మెస్సీ జేఈఈ అభ్యర్థులకు ఏప్రిల్ 30
- **అడ్మిట్ కార్డ్‌ల డౌన్‌లోడింగ్:** మే 10 నుంచి
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రం:** హైదరాబాద్
- **ఎన్‌సీహెచ్‌ఎంసీటీ ఎమ్మెస్సీ జేఈఈ 2024 తేదీ:** మే 18
- **ఫలితాలు విడుదల:** మే 31
- **కౌన్సెలింగ్ ఫీజు:** రూ.2,000
- **వెబ్‌సైట్:** www.nchm.gov.in

NCHMCT

ఐఐటీ తిరుపతిలో సమ్మర్ ఇంటర్న్‌షిప్



తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండు నెలలు. ఇది మే 15 నుంచి ప్రారంభమౌతుంది. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు.

విభాగాలు: కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్

అర్హత: గుర్తింపు పొందిన కళాశాల నుంచి బీఈ/బీటెక్/బీఎస్సీ/ఎమ్మెస్సీ/బీఏ/ఎంఏ ప్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

స్టయిపెండ్: ప్రతి విభాగంలో మొదటి అయిదు స్థానాల్లో ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.5,000ల స్టయిపెండ్ ఇస్తారు.

ముఖ్య సమాచారం
- దరఖాస్తు ఫీజు లేదు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31
- సమ్మర్ ఇంటర్న్‌షిప్ 2024: మే 15 నుంచి జూలై 14 వరకు
- ఈ-మెయిల్: research@iittp.ac.in
- వెబ్‌సైట్: www.iittp.ac.in

నేషనల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో ఎంసీఎల్ఐఎస్ ప్రోగ్రామ్



భోపాల్‌లోని నేషనల్ లా ఇన్‌స్టిట్యూట్ యూనివర్సిటీ(ఎన్ఎల్ఐయూ)- మాస్టర్ ఆఫ్ సైబర్ లా అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ(ఎంసీఎల్ఐఎస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రోగ్రామ్‌ని సంస్థ ఆధ్వర్యంలోని రాజీవ్‌గాంధీ నేషనల్ సైబర్ లా సెంటర్ నిర్వహిస్తోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. గరిష్ఠంగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ఏడాదికి రెండు చొప్పున నాలుగు సెమిస్టర్లు ఉంటాయి. దేశవ్యాప్తంగా నిర్వహించే రిటెన్ ఎంట్రెన్స్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఉన్నాయి.

ప్రోగ్రామ్ వివరాలు: మొదటి సెమిస్టర్‌లో రీసెర్చ్ మెథడాలజీ, సైబర్ ఎన్విరాన్‌మెంట్, సైబర్ లా, క్రిప్టోగ్రఫీ-నెట్‌వర్క్ సెక్యూరిటీ, ప్రైవసీ అండ్ యాక్సెస్ మేనేజ్‌మెంట్; రెండో సెమిస్టర్‌లో సైబర్ క్రైమ్స్, ఈ కామర్స్ సెక్యూరిటీ అండ్ లా, సైబర్ ఆపరేషన్స్ సెక్యూరిటీ, 4ఐఆర్-లా, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ-రిస్క్ మేనేజ్‌మెంట్; మూడో సెమిస్టర్‌లో ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఇన్ సైబర్ స్పేస్, మొబైల్ వైర్‌లెస్-సెక్యూరిటీ, బిజినెస్ ప్లానింగ్-ఆడిట్, సైబర్ ఫోరెన్సిక్స్ అండ్ లా, క్లౌడ్ కంప్యూటింగ్ సెక్యూరిటీ అండ్ లా కోర్సులు ఉంటాయి. చివరి సెమిస్టర్‌లో డిజర్టేషన్, ఇంటర్న్‌షిప్ ఉంటాయి.

సీట్లు: మొత్తం 66 సీట్లు ఉన్నాయి. వీటిలో జనరల్ అభ్యర్థులకు 30, ఎస్టీలకు 12, ఎస్సీలకు 10, ఓబీసీలకు 8, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 6 సీట్లు కేటాయించారు. అన్ని కేటగిరీల్లో 50 శాతం సీట్లను స్థానికులకు(మధ్యప్రదేశ్ వాసులు) ప్రత్యేకించారు. మహిళలకు 18 సీట్లు, దివ్యాంగులకు 3 సీట్లు నిర్దేశించారు. విదేశీ విద్యార్థుల కోసం అదనంగా అయిదు సీట్లు ఉన్నాయి.


అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలకు సన్నద్ధమౌతున్నవారు కూడా అప్లయ్ చేసుకోవచ్చు.

ఆలిండియా రిటెన్ ఎంట్రెన్స్ టెస్ట్: దీనిని ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో మొత్తం 150 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్, కంప్యూటర్ నాలెడ్జ్, సైబర్ సెక్యూరిటీ అంశాల నుంచి ఒక్కోదానిలో 30 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 150. నెగెటివ్ మార్కులు ఉన్నాయి. తప్పుగా గుర్తించిన సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు. పరీక్ష సమయం రెండు గంటలు. ఈ పరీక్షలో అర్హత పొందినవారిని మాత్రమే పర్సనల్ ఇంటర్వ్యూకి పిలుస్తారు. ఇంటర్వ్యూకి 50 మార్కులు ఉంటాయి.

ముఖ్య సమాచారం
- **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.1000; ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.500
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఏప్రిల్ 15
- **ఆలిండియా రిటెన్ ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ:** మే 12
- **పర్సనల్ ఇంటర్వ్యూలు:** మే 12, 13, 14
- **వెబ్‌సైట్:** www.nliu.ac.in

రైల్వేలో టెక్నీషియన్లు

దేశ వ్యాప్తంగా వివిధ విభాగాల్లో టెక్నీషియన్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాత, వైద్య పరీక్షల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.



ఆర్ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, అజ్మీర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, జమ్మూ అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్డా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

1. **టెక్నీషియన్ గ్రేడ్-1 సిగ్నల్: 1,092 పోస్టులు**
2. **టెక్నీషియన్ గ్రేడ్-3: 8,052 పోస్టులు**

- మొత్తం ఖాళీల్లో ఆర్ఆర్‌బీ సికింద్రాబాద్ పరిధిలో 744 పోస్టులున్నాయి.

అర్హతలు

టెక్నీషియన్ గ్రేడ్-1 సిగ్నల్: బీఎస్సీ, బీఈ/బీటెక్, డిప్లొమా(ఫిజిక్స్/ఎలక్ట్రానిక్స్/కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఇన్‌స్ట్రుమెంటేషన్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్ గ్రేడ్-3: మెట్రిక్యులేషన్/ఎస్ఎస్ఎల్‌సీ, ఐటీఐ(ఎలక్ట్రీషియన్/వైర్‌మ్యాన్/ఎలక్ట్రానిక్స్ మెకానిక్/మెకానిక్ పవర్ ఎలక్ట్రానిక్స్/మెకానిక్/ఫిట్టర్/వెల్డర్/పెయింటర్ జనరల్/మెషినిస్ట్/కార్పెంటర్/ఆపరేటర్ అడ్వాన్స్‌డ్ మెషిన్ టూల్/మెషినిస్ట్/మెకానిక్/మెకానిక్ మెకట్రానిక్స్/మెకానిక్ డీజిల్/మెకానిక్(మోటార్ వెహికిల్)/టర్నర్/ఆపరేటర్ అడ్వాన్స్‌డ్ మెషిన్ టూల్/గ్యాస్ కట్టర్/హీట్ ట్రీటర్/ఫౌండ్రీమన్/ప్యాటర్న్ మేకర్/మౌల్డర్ తదితరాలు). లేదా 10+2(ఫిజిక్స్, మేథ్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి టెక్నీషియన్ గ్రేడ్-1 సిగ్నల్ పోస్టులకు 18-36 ఏళ్లు; టెక్నీషియన్ గ్రేడ్-3 పోస్టులకు 18-33 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఎస్సీ/ఎస్టీలకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు; దివ్యాంగులకు 10-15 ఏళ్ల సడలింపు ఉంది.

ప్రారంభ వేతనం: నెలకు టెక్నీషియన్ గ్రేడ్-1 సిగ్నల్ పోస్టులకు రూ.29,200. టెక్నీషియన్ గ్రేడ్-3 పోస్టులకు రూ.19,900.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250. ఇతరులకు రూ.500.

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష(కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 8

వెబ్‌సైట్: https://indianrailways.gov.in/

జాబ్ కార్నర్

ఈపీఎఫ్‌వోలో పర్సనల్ అసిస్టెంట్స్

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో పర్సనల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ)... దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 323(యూఆర్-132, ఈడబ్ల్యూఎస్-32, ఓబీసీ-87, ఎస్సీ-48, ఎస్టీలకు 24 కేటాయించారు)

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు స్టెనోగ్రఫీ(ఇంగ్లీష్ లేదా హిందీ) నైపుణ్యం కలిగి ఉండాలి.

వయోపరిమితి: కనిష్ఠంగా 18 ఏళ్లు; గరిష్ఠంగా యూఆర్/ ఈడబ్ల్యూఎస్‌లకు 30 ఏళ్లు, ఓబీసీలకు 33 ఏళ్లు, పీడబ్ల్యూడీలకు 40 ఏళ్లు మించకూడదు.

ఎంపిక ప్రక్రియ: రిక్రూట్‌మెంట్ టెస్ట్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.25. మహిళలు/ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు ఫీజు చెల్లింపు నుంచి మినహాయింపు ఉంటుంది.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, అనంతపురం, హైదరాబాద్.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 27

వెబ్‌సైట్: https://upsc.gov.in/

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌లో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వరంగ సంస్థకు చెందిన నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్... కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: ట్రాన్స్‌లేటర్ (అఫీషియల్ లాంగ్వేజ్) **ఖాళీలు: 6**

అర్హత: కనీసం 55 శాతం మార్కులతో డిగ్రీ(హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులతో). డిగ్రీ/డిప్లొమా(హిందీ/ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్). కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు మూడేళ్ల పాటు పని అనుభవం ఉండాలి.

జీతం: రూ.22,000 నుంచి రూ.77,000

వయోపరిమితి: 30 ఏళ్లు మించకూడదు

ఎంపిక విధానం: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్ తదితరాల ఆధారంగా

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం: మార్చి 18

దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 8

వెబ్‌సైట్: www.indiaseeds.com/

బెల్‌లో వైద్యాధికారులు



బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్... తాత్కాలిక ప్రాతిపదికన కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

పోస్టు: మెడికల్ ఆఫీసర్

ఖాళీలు: 2

అర్హత: పోస్టులను అనుసరించి ఎంబీబీఎస్‌లో ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.

వయోపరిమితి: 30 సంవత్సరాలు మించరాదు.

వేతనం: నెలకు రూ.40,000 - రూ.1,40,000

దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 27

వెబ్‌సైట్: https://bel-india.in/

ఏపీలో

ఫారెస్ట్ రేంజ్ అధికారులు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 37

అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. లేదా అగ్రికల్చరల్, బోటనీ, కెమిస్ట్రీ, కంప్యూటర్ అప్లికేషన్స్/కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ (అగ్రికల్చరల్/కెమికల్/సివిల్/కంప్యూటర్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రానిక్స్/మెకానికల్), పర్యావరణ శాస్త్రం, ఫారెస్ట్రీ, జాగ్రఫీ, హార్టికల్చర్, మేథమెటిక్స్, ఫిజిక్స్, స్టాటిస్టిక్స్, వెటర్నరీ సైన్స్, జువాలజీ విభాగాల్లో తత్సమాన విద్యార్హతతో పాటు నోటిఫికేషన్‌లో చూపిన విధంగా శారీరక/వైద్య ప్రమాణాలు కలిగి ఉండాలి.

వయోపరిమితి: 18 నుంచి 30 ఏళ్లు

దరఖాస్తు ఫీజు: రూ.250 అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజుతో పాటు, పరీక్ష ఫీజు రూ.120 చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ/ఎస్టీ, బీసీ/ఎక్స్ సర్వీస్‌మన్ తదితరులకు పరీక్ష ఫీజు రూ.120 నుంచి మినహాయింపు ఉంటుంది.

జీతం: రూ.48,000 నుంచి రూ.1,37,220

పరీక్ష కేంద్రాలు: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, ఎస్‌పీఎస్ఆర్‌నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అనంతపురం, కర్నూలు.

ఎంపిక విధానం: స్క్రీనింగ్ అండ్ మెయిన్స్ పరీక్షల ఆధారంగా

ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఏప్రిల్ 15

దరఖాస్తుకు చివరి తేదీ: మే 5

వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్... ఏపీ ఫిషరీస్ సర్వీసులో కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 4

పోస్టు: ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్

అర్హత: బీఎఫ్ఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.

వయోపరిమితి: 2024 జూలై 1 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.

పే స్కేల్: నెలకు రూ.45,830 నుంచి రూ.1,30,580

ఎంపిక ప్రక్రియ: కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన తదితరాల ఆధారంగా ఎంపిక చేస్తారు.

దరఖాస్తు రుసుము: రూ.370. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.250.

ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు: ఏప్రిల్ 23 నుంచి మే 13 వరకు

వెబ్‌సైట్: https://psc.ap.gov.in/

లిటిల్



మీకు తెలుసా?

- ఈ పక్షిని 'ఒకినావా రైల్' అని పిలుస్తారు. తోక లేకుండా ఎర్రటి కాళ్లు, ముక్కు, పై భాగంలో బ్రౌన్ కలర్, కింద భాగంలో నలుపు ఉండే ఈ పక్షి జపాన్‌లో కనపడుతుంది. మన దగ్గర కంజు పిట్టలాంటి పక్షి ఇది అనమాట.
- ఒకినావా ఐలండ్‌లో కనిపించే పక్షి కాబట్టి దీన్ని ఇలా పిలుస్తారు. అక్కడి ప్రజలు అగతి, ఎన్‌బారు పేర్లతో పిలుస్తారు.
- 5 సెం.మీ పొడవు, 3.5 సెం.మీ వెడల్పు ఉంటుంది. ఈ పక్షి రెక్కల పొడవు 16 సెం.మీ.
- పచ్చని చెట్ల మధ్య అది కూడా నీళ్లు ఉండే ప్రాంతాల్లోనే తిరుగుతుంది. సముద్రమట్టానికి 500 మీటర్ల ఎత్తులో కూడా ఇవి జీవిస్తాయి.
- ఇవి రెండు లేదా పది పక్షులు వరకూ గుంపులుగా ఉంటాయి.
- ఇది గాల్లో ఎగరలేదు.
- ఈ పక్షులు జనావాసాలుండే చోటున కూడా ఉంటుంది. దీని వల్ల కుక్కలు, ముంగీసలతో ప్రాణాలు పోగొట్టుకుంటాయి. ఇది ఒకినోవా కల్చర్‌గా భావిస్తారు. అందుకే పక్షి ప్రేమికులు వీటి కోసం విశేషమైన కృషి చేస్తుంటారు.
- బల్లులు, నత్తలు, పురుగులు తిని బతుకుతాయివి.
- చెట్ల కొమ్మల మీద నిద్రపోతాయి. గాల్లోకి ఎగరలేవు కాబట్టి నేలమీదనే నడుస్తూ వెళ్తాయి.
- రెండు లేదా నాలుగు గుడ్లు మాత్రమే పెడతాయి. అవి ఎరుపు, పింక్ కలర్‌లో ఉంటాయి.


సరైన నీడ ఏది?



ఏవి ఎన్ని?



10 తేడాలు గుర్తించండి



దారి కనుక్కోండి



డైలీ సుడోకు - 254

9		6	2				5	
						3		
1			8	5				
3	6	9			1	4	8	
	8	4	6			9	7	1
				9	8			4
		3						
	5				2	6		3

సుడోకు - 253 సమాధానం

9	2	6	7	3	1	4	8	5
3	4	7	5	8	2	9	6	1
5	8	1	6	4	9	3	2	7
4	1	8	9	5	7	2	3	6
7	3	9	2	6	8	1	5	4
2	6	5	3	1	4	7	9	8
1	9	2	8	7	5	6	4	3
8	7	3	4	2	6	5	1	9
6	5	4	1	9	3	8	7	2

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. ఒక్కో బాక్స్‌ను 1 నుంచి 9 వరకు అంకెలతో పూరించాలి. అన్ని బాక్స్‌లనూ కలిపి చూస్తే నిలువుగా, అడ్డంగానూ ఏ లైనులోనూ ఒకసారి వాడిన అంకెను తిరిగి వాడకూడదు.